విజేత కాంపిటీషన్స్ రూ.15 ఫిబ్రవరి 2009

# కంప్యూటర్ ఎరా

http://computerera.co.in
http://computerera.co.in/chat
http://computerera.co.in/forum



# బ్లాగింగ్

- ★ విండోస్‌లో మరో విండోస్
- ★ ఫొటోషాప్ ఏక్షన్లు, స్క్రిప్ట్‌లు
- ★ డాట్ నెట్ ఫ్రేమ్‌వర్క్
- ★ డిస్క్ బ్యాకప్ టూల్స్

# ప్రతి పిసి యూజర్‌కీ ఉపయోగపడే

## కంప్యూటర్ ERA స్పెషల్ బుక్స్



Rs.69/-

### కంప్యూటర్ హార్డ్‌వేర్

హార్డ్‌వేర్ పరికరాలు, వేర్వేరు హార్డ్ వేర్ టెక్నాలజీలు, స్పెసిఫికేషన్ల గురించి సమగ్రంగా ప్రచురించిన పుస్తకం ఇది. కంప్యూటర్ హార్డ్ వేర్‌పై ఆసక్తి ఉన్న హార్డ్‌వేర్ టెక్నీషి యన్లకీ ప్రతీ ఒక్కరికీ ఉప యోగపడే పుస్తకం ఇది.



Rs.79/-

### పిసి ట్రబుల్ షూటింగ్

వివిధ కంప్యూటర్ సమస్యలకు అద్భుతమైన పరిష్కారాలు ఈ పుస్త కంలో ప్రచురించడం జరిగింది. ప్రతీ పిసి యూజర్‌కీ ఉపయోగ పడే పుస్తకం ఇది.



Rs.119/-

### కంప్యూటర్ టిప్స్ అండ్ ట్రిక్స్

మీ కంప్యూటర్ పనితీరుని అద్భు తంగా మెరుగుపరిచే ఎన్నో ఆసక్తి కరమైన చిట్కాల సమాహారం ఈ పుస్తకం. ప్రొఫెషనల్స్‌కి సైతం తెలియని విస్తృతమైన చిట్కాలు ఇందులో లభిస్తాయి.



Rs.69/-

### కంప్యూటర్ సందేహాలు

పిసిపై పనిచేసేటప్పుడు యూజ ర్లని ఆందోళనకు గురిచేసే అనేక సందేహాలకు చక్కని సమా ధానాలు ఈ పుస్తకంలో ప్రచు రించాం. తరచుగా తలెత్తే అన్ని సందేహాలకూ సమాధానాలు ఇక్కడ దొరుకుతాయి.



Rs.109/-

### కంప్యూటర్స్ ఎ-టు-జెడ్-పార్ట్ -1

వేర్వేరు కంప్యూటర్ సంబంధిత అంశాల గురించి సమగ్రంగా అందించే స్పెషల్ బుక్ సిరీస్ ఇది. దీనిని రెండు భాగాలుగా విభజిం చడం జరిగింది. ప్రతీ టాపిక్‌నీ లోతుగా విశ్లేషించడం జరిగింది.

విద్యార్థులు, హెూమ్ పిసి యూజర్లు, గృహిణులు, సాఫ్ట్ వేర్/హార్డ్‌వేర్ ఇంజనీర్లు వంటి ప్రతి పిసి యూజర్‌కీ ఉపకరించేలా కంప్యూటర్ ఎరా విభిన్నమైన టాపిక్స్ మీద స్పెషల్ బుక్స్‌ని విడుదల చేసింది. ప్రతి పిసి యూజర్ వద్ద తప్పకుండా ఉండవలసిన పుస్తకాలు ఇవి.



Rs.109/-

### కంప్యూటర్స్ ఎ-టు-జెడ్-పార్ట్ -2

వేర్వేరు కంప్యూటర్ సంబంధిత అంశాల గురించి సమగ్రంగా అందించే స్పెషల్ బుక్ సిరీస్ ఇది. దీనిని రెండు భాగాలుగా విభజిం చడం జరిగింది. ప్రతీ టాపిక్‌నీ లోతుగా విశ్లేషించడం జరిగింది.



Rs.99/-

### విండోస్ రిజిస్ట్రీ, స్మాల్ థింగ్స్

విండోస్ రిజిస్ట్రీ అంటే ఏమిటి, దానిని ఎలా ఎడిట్ చేయాలి వంటి అంశాలతో పాటు ఎన్నో ఆసక్తికరమైన రిజిస్ట్రీ చిట్కాలను ఈ పుస్తకంలో వివరంగా పొందు పరచడం జరిగింది. మిస్ అవ కుండా చదవవలసిన పుస్తకం ఇది.



Rs.39/-

### సెల్‌ఫోన్ చిట్కాలు

ఆధునాతన సెల్‌ఫోన్లలో లభించే అనేక అద్భుతమైన అప్షన్ల గురించి, సాఫ్ట్‌వేర్లు, సెట్టింగుల గురించి, నెట్ కనెక్టివిటీ గురించి సమాచారం వివరంగా పొందు పరిచిన పుస్తకం ఇది.



Rs.39/-

### ఏ సాఫ్ట్‌వేర్ ఎలా పనిచేస్తుంది?

పిసిలో మనం సహజంగా ఉప యోగించే సాఫ్ట్‌వేర్ల పని తీరుని, ఆయా సాఫ్ట్‌వేర్లలో లభించే అప్షన్ల గురించి వివరించిన పుస్తకం ఇది.

కాపీలు అన్ని ప్రధాన బుక్‌స్టాల్స్‌లో లభ్యం లేదా పోస్టులో పొందగోరువారు పుస్తకం ఖరీదుతోపాటు రూ. 10 అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి. ఎం.ఓ. ఫారంలో ఏ పుస్తకం కావాలో తెలపండి.

Bandla Publications, 2-2-1130/24/1/D/1,
Behind Indian Bank, Shivam Road, New
Nallakunta, Hyderabad-27673494,
Cell : 9963293399

M.Y.Swamy


ఎడిటింగ్ రంగంలో 'సంచలనం'
THOMSON
ACEDVio
అద్భుతమయిన టెక్నాలజీతో, అత్యంత ఆధునికమయిన 3D Effectsతో డిజిటల్ క్వాలిటీతో, రెడీమేడ్ సాంగ్స్, టైటిల్ ప్రాజెక్ట్‌తో 360GB Animation Backup తో ఒక సంచలనంగా మీ ముందుకు తీసుకువచ్చింది.
లక్షలు
పెట్టి లాస్ అవకండి
కేవలం వేల
రూపాయల
పెట్టుబడితో
సంపాదించండి
ULTRA FX 3
Edit Point
HELP LINE
9246598649
040-66498649
HFx 16 To 22, Title Projects, Animations Available
Edit Point లో ఉచితంగా రిజిస్టర్ అవండి. ఇలా పలు రకాల ఉత్పత్తులలో DISCOUNT లభిస్తుంది.
Edit Point
COMPLETE EDITING SOLUTION
Edit Point
Shop No.9, Ist Floor, beside Murali Electronics, Srinath Commercial Complex, Near Chandana Bros., Patny Centre, Secunderabad. Pin:500 003
VIZAG: 9849806649, RAJAHMUNDRI: 9989388649, KARIMNAGAR: 9849558649, NELLORE: 9246468649,
KOTI: 9989488649, KAKINADA: 9849664486, SRIKAKULAM: 9347552667, NIZAMABAD: 9985707177
VISIT OUR WEBSITE FOR UPDATES
www.editpoint.in

# కంప్యూటర్ ఎరా

సంపుటి: 9, సంచిక: 5, ఫిబ్రవరి 2009, రూ.15/- ఎడిటర్: బండ్ల లావణ్య
బండ్ల పబ్లికేషన్స్: 2-2-1133/7/1, న్యూనల్లకుంట, హైదరాబాద్-44, ఫోన్: 27673494, 27626336
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 2-2-1130/24/1/D/1, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-44.

## మాతృహృదయం

ఓ తల్లి తన బిడ్డల పట్ల చూపించే మమకారం చవిచూసినప్పుడు ఈ ప్రపంచంలో నిర్వచనాలకు దొరకని అత్యుత్తమమైన బంధం తల్లీబిడ్డలదేననిపిస్తుంది. బిడ్డలను లాలిస్తూ, చిన్న విషయాలకే కలతపడే పసి హృదయాలను ఊరడిస్తూ, కథలు చెబుతూ, వారి బుల్లి మనసులోకి తాదాత్మ్యం చెంది సర్వస్వం వారే తానై బ్రతికే మాతృమూర్తిని చూస్తే.. సృష్టిలోని కరుణనంతా తల్లి మనసులో ఒలకబోశాడా భగవంతుడు అన్న మధురమైన భావన కలుగుతుంది. బిడ్డలను తన మీద తన కన్నా ఎక్కువ మక్కువతో అక్కున చేర్చుకుని సాకే తల్లి అనుక్షణం వారి బాగోగులకు పడే ఆరాటం అనిర్వచనీయమైన అనుభూతికి లోను చేస్తుంది. సందేహమే లేదు.. సాధారణ మనుషుల్లో దైవత్వం అంటూ ఎక్కడైనా ప్రతిష్టించబడి ఉందీ అంటే అది మాతృహృదయంలోనే! సామాజికంగానూ, కుటుంబపరంగానూ ఎన్నో వత్తిడులను పంటి బిగువునా భరిస్తూ కూడా మాతృమూర్తులు బిడ్డను ఉన్నతంగా పెంచాలని పడే కష్టంలోనూ, పసిబిడ్డల బోసినవ్వుల్ని మనసారా ఆస్వాదిస్తూ తమ వ్యధల్ని మైమరిచే సందర్భాలనూ చూస్తే ఆ మాతృమూర్తుల ఔన్నత్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. కానీ తల్లుల ఆరాటం గమనించేటంత తీరుబడి మనకెక్కడ ఉంది? అందరూ బిడ్డలను కనట్లేదా, వారిని సాకట్లేదా.. ఇందులో ప్రత్యేకత ఏముంది.. అనుకుంటూ తల్లీబిడ్డల అనుబంధాన్ని చాలా తేలికగా తీసుకోవడం పరిపాటైపోయింది. ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను.. తన అనుకున్న బిడ్డకోసం తల్లి మనసు పడే తపనని పరిశీలించి, దాన్ని మన మనసులోకి స్వీకరిస్తే ఇతర సామాజిక బంధాల్లో అదే స్థాయి మానవత్వం ఎంతో కొంత చూపించగల సున్నితత్వం, ఆత్మీయభావన మళ్లీ మనం పొందగలుగుతాం. మనిషిగా పుట్టిన తర్వాత ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే ముఖ్యం కాదు అన్నింటికన్నా.. మనిషిగా మన వంతు ముద్రని నిలుపుకోవడం అత్యంత ప్రధానమైనది. ఇలాంటి అద్భుతమైన గుణాలు నేర్చుకోవడానికి మాతృహృదయాన్ని మించిన బంధం ఏదీ లేదు. 'బాబూ బాగున్నావా..' అంటూ ఓ ముసలవ్వ ఆర్తితో అడిగే ప్రశ్నలోనూ జీవితకాలంపాటు గుర్తుంచుకోదగ్గ ఆత్మీయత దాగి ఉంటుంది. 'ఇవన్నీ చిన్న చిన్న విషయాలు.. ఏమున్నాయి వీటి ప్రత్యేకతలు' అనుకుంటూ నిర్భీతంగా సాగిపోయామంటే మనలో స్పందించే హృదయం ముడుచుకుపోయినట్లే! మాతృమూర్తి గురించి పాటలు, కథలు, కవితలు చదివినప్పుడు మనసు పులకరించిపోతుంది. చివరకు అదే మాతృమూర్తి 'బువ్వ తిన్నావా బిడ్డా' అని మన క్షేమం కోరితే కసురుకుని 'నీకెందుకే' అని సాగిపోయేలా తయారైపోయాం. మనం ఎంత గాయపరిచినా 'పిచ్చి వెధవ.. ఎలా బ్రతుకుతాడో' అని మనసులో మనపై దిగులుని పెంచుకుని కుంగిపోయే పాటి విశాల హృదయం తల్లికే ఉంది. మన అమ్మ మాత్రమే కాదు.. మహిళల్లో సహజసిద్ధంగా కన్పించే ఆ మమకారాన్ని చవిచూస్తే మహిళామణులకు చేతులెత్తి మొక్కాలనిపిస్తుంది. నా చిన్నతనంలోనే గతించిన జ్ఞాపకమైన నా తల్లిని తలుచుకుంటూ అనుక్షణం కన్పించే మాతృ హృదయాల ఔన్నత్యాన్ని మనసులో నిలుపుకుని...

మీ
నల్లమోతు శ్రీధర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
నల్లమోతు శ్రీధర్

### విషయ సూచిక

▼ విండోస్‌లో మరో విండోస్? ..... 4
▼ రిజిస్ట్రీ టిప్స్ ..... 5
▼ సరికొత్త సాఫ్ట్‌వేర్లు ..... 8
▼ ఉచిత డిస్క్ బ్యాకప్ టూల్స్ ..... 11
▼ ప్రశ్నాపత్రాలు ..... 13
▼ డిటిపి నేర్చుకుందామా! ..... 14
▼ స్మాల్ థింగ్స్ ..... 16
▼ ఫొటోషాప్ ఏక్షన్స్, ట్రిక్స్‌లు ..... 19
▼ కంప్యూటర్ అకౌంటింగ్ ..... 20
▼ బ్లాగింగ్ (కవర్‌స్టోరీ) ..... 21
▼ సందేహాలు అడగండి ..... 32
▼ అడోబ్ ఫొటోషాప్ ..... 34
▼ తెలుగు వెలుగులు ..... 38
▼ సెల్ కాలమ్ ..... 39
▼ పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి ..... 41
▼ మైక్రోసాఫ్ట్ విండోస్ ..... 43
▼ పిసి ట్రబుల్‌షూటింగ్ ..... 45
▼ పదాలు చెప్పే కథలు ..... 47
▼ డాట్‌నెట్ ఫ్రేమ్‌వర్క్ ఎందుకు? ..... 48

అనివార్య కారణాల వల్ల జనవరి 2009 సంచిక విడుదల అవలేదు. పాఠకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. వీలైనంత వరకూ ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం.

**సంవత్సర చందా రూ.175/-**
**విడిప్రతి - రూ.15/-**

సంవత్సర చందాదారులకు 65 రూపాయల విలువైన ఆపరేటింగ్ సిస్టమ్స్ బుక్ ఉచితంగా పంపబడుతుంది

చందా పంపవలసిన చిరునామా...
**BANDLA PUBLICATIONS**
2-2-1130/24/1/D/1, 305, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-44.

BANDLA PUBLICATIONS పేరిట DD/MO పంపండి

పాత సంచికలు, చందా కట్టడానికి, కాపీ మిస్ అయినపుడు సంప్రదించవలసిన చిరునామా:
2-2-1130/24/1/D/1, 305,
ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్ రోడ్,
న్యూనల్లకుంట, హైదరాబాద్-44.
ఫోన్: 27673494, 9963293399

సిడిల వివరాల కోసం:
ఫోన్: 9000239948

Cover Design
M.Y. Swamy

# ప్రొడక్షన్ లెవల్ మల్టీమీడియా ట్రైనింగ్ కావాలా?

## మీరు మల్టీమీడియా స్టూడెంటా ? మీకు ప్రొడక్షన్ నాలెడ్జ్ లేదా ? అయితే మమ్మల్ని సంప్రదించండి !

10 సంవత్సరాలుగా ప్రొడక్షన్ విభాగాలలో పనిచేస్తూ విద్యార్థులకు మల్టీమీడియా, విజువల్ ఎఫెక్ట్స్, ఫిలిం ఎడిటింగ్‌లలో అత్యుత్తమంగా ప్రాక్టికల్ వర్క్ చేసే లెవల్‌లో శిక్షణనిస్తూ, వారిలో నైపుణ్యాన్ని పెంచుటకు వర్క్ బేస్డ్ రియల్ టైమ్ ప్రాజెక్టులను చేయిస్తూ, వారి ఉన్నత భవిష్యత్తును కాంక్షిస్తూ వారితో కలిసి సాగుతున్న సంస్థ **డ్రీమ్ మీడియా.**

**మేము ప్రొడక్షన్ లెవల్‌లో ఆఫర్ చేయు కోర్సులు**

- అడ్వాన్స్డ్ మల్టీమీడియా
- ఫిల్మ్- వీడియో ఎడిటింగ్
- Avid- FCP
- డిజిటల్ ఫిల్మ్ మేకింగ్
- విజువల్ ఎఫెక్ట్స్
- యానిమేషన్

**కోర్సు ప్రత్యేకతలు:**

- ప్రొడక్షన్ లెవల్‌లో ట్రైనింగ్
- 100 జి.బి ఫుల్ వర్షన్ డిజిటల్ వీడియో ట్యూటర్స్ ఇవ్వడం
- పూర్తిస్థాయి ప్రాక్టికల్ మెటీరియల్
- తక్కువ స్టూడెంట్స్ తో ప్రత్యేక శ్రద్ధ
- సబ్జెక్ట్ డిస్కర్షన్
- టెక్నికల్ సపోర్ట్
- 100% జాబ్ అసిస్టెన్స్

గమనిక: **www.dreammediavfx.com** ఈ సైట్ లో లాగ్‌ఇన్ అయి ఎంక్వైరీ ఫామ్ ఫిల్‌చేసి సబ్‌మిట్ చేసిన వారికి పూర్తి వివరాలు పంపబడును.

**షార్ట్ -లాంగ్ టర్మ్ కోర్సెస్**

**డ్రీమ్ మీడియ VFX**

# 224, ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్,
జవహర్ నగర్,
హైదరాబాద్ - 20.

ఫోన్స్: **040-42601360, 9963 143 482**

**www.dreammediavfx.com**

e-mail: info@dreammediavfx.com




# విండోస్‌లో మరో విండోస్

మీ కంప్యూటర్లో Windows XP ఇన్‌స్టాల్ అయి ఉందనుకోండి. ఇప్పుడు అదే సిస్టమ్‌లో windows vistaని కూడా ఇన్‌స్టాల్ చేయదలుచుకుంటే సహజంగా వేరే పార్టిషన్‌లో ఇన్‌స్టాల్ చేస్తుంటాం కదా! అలా కాకుండా మీవద్ద ఎక్కువ మొత్తంలో RAM, తగినంత హార్డ్‌డిస్క్ స్పేస్ ఉన్నట్లయితే Win XPలోనే ఓ విండో మాదిరిగా Windows Vista ఇన్‌స్టాల్ అయ్యేలా ఏర్పాటు చేసుకుంటే ఎలా ఉంటుంది? నమ్మశక్యం కాకుండా ఉంది కదూ! పై చిత్రంలో చూడండి. నా సిస్టమ్‌లో నేను win vista వాడుతూ ఓ పక్క Vista రన్ అవుతుండగా XPని ఓ విండో రూపంలో వాడుతున్నాను. అంటే మీరూ ఇదే మాదిరిగా XPలోనే ఉండి వేరే విండోలో Vistaని గానీ, Windows 7 Betaని కానీ వాడుకోవచ్చు. Microsoft Virtual PC, VMWare Virtual machine వంటి సాఫ్ట్‌వేర్లు మనకు ఈ పనిని సాధించి పెడతాయి. Microsoft Virtual PCని ఉపయోగించి ఇలా ఒకేసారి రెండు OSలు వాడడం ఎలాగో చూద్దాం. http://computerera.co.in/short/virtualpc/ అనే లింకు నుండి Virtual PC 2007 ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేయండి.

## కొత్త ఆపరేటింగ్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేయడం

ఆ ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేసిన వెంటనే Virtual PC Console అనే విండో వస్తుంది. అందులో New అనే బటన్‌ని క్లిక్ చేయండి. వెంటనే New Virtual Machine Wizard అని వస్తుంది. అందులో Next కొట్టండి. Options పేరిట వచ్చే విండోలో **Create a virtual machine** అనే ఆప్షన్‌ని టిక్ చేసి Next బటన్ క్లిక్ చేయండి. ఇప్పుడు ఆ Virtual Machine name, location ఎంచుకోమని కోరుతుంది. మీరు ఏ OSనైతే ఇన్‌స్టాల్ చేస్తున్నారో దాని పేరుని టైప్ చేస్తే సరిపోతుంది. ఉదా.కు.. Win XP అని టైప్ చేస్తే సరి. లొకేషన్ విషయంలో ఎలాంటి పట్టింపులూ లేవు. ఇప్పుడు Next కొట్టండి. ఆపరేటింగ్ సిస్టమ్ అనే జాబితాలో ఇప్పుడు మీరు ఇన్‌స్టాల్ చెయ్యబోతున్న ఆపరేటింగ్ సిస్టమ్ యొక్క పేరుని ఎంచుకోండి.




ఆ తర్వాత next కొడితే Memory అనే పేజీ వస్తుంది. అందులో **Adjusting the RAM** అనే ఆప్షన్ టిక్ పెట్టండి. ఇప్పుడు ఆ క్రిందనే ఓ స్లైడర్‌బార్ వస్తుంది. మీవద్ద 2 GB RAM ఉంటే 700MB వరకూనైనా కొత్తగా ఇన్‌స్టాల్ చేయబోతున్న ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌కి కేటాయించండి. అంటే Vistaలో ఇప్పుడు మీరు క్రియేట్ చేస్తున్న XP OS రన్ అయ్యే సమయంలో మీ కంప్యూటర్లో ఉన్న మొత్తం మెమరీలో నుండి XP కోసం ఇక్కడ మీరు ఎంత RAM కేటాయిస్తారో అది XPకి షేర్ చెయ్యబడుతుందన్నమాట.

## Virtual Hard Diskని క్రియేట్ చేయడం

Next బటన్ కొట్టిన తర్వాత Virtual Hard Disk Options అనే స్క్రీన్ వస్తుంది. అందులో **Do you want to use:** వద్ద **A new virtual hard disk** అనే ఆప్షన్‌ని టిక్ చేసి, Next బటన్ క్లిక్ చేయండి. ఇప్పుడు Virtual Hard Disk Location అనే విండో వస్తుంది. మీరు Vistaలో XPని వేస్తున్నట్లయితే 4-5GB వరకూ దానికి కేటాయించబడేలా చూసుకోవాలి. అదే XPలో Vista వేస్తుంటే 8GB వరకైనా దానికోసం కేటాయించాలి. సో అంత ఎక్కువ మొత్తం మీ సిస్టమ్‌లో ఏ డ్రైవ్‌లో ఖాళీ స్పేస్ ఉందో గుర్తించి Name and location వద్ద క్రింది చిత్రంలో విధంగా ఆ డ్రైవ్‌ని ఎంచుకుని ఆ virtual hard diskకి XP అనో, Vista అనో ఒక పేరుని ఇవ్వండి.




అలాగే Virtual hard disk size అనే బాక్స్‌లో 5GBకి 5000MB అనే విలువనూ, 8GBకి 8000 అనే విలువనూ ఇవ్వండి. ఆ తర్వాత Next కొట్టి, Finish అనే బటన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు **Virtual PC Console** అనే మెయిన్ విండోలో క్రింది చిత్రంలో విధంగా




XP ఎంట్రీ వస్తుంది. అది సెలెక్ట్ చేయబడి ఉండగా Settingsని క్లిక్ చేయండి. అందులో CD/DVD Driveలోకి వెళ్లి కుడిచేతి వైపు Attach CD or DVD drive to secondary IDE controller అనే ఆప్షన్‌ని మీ సిస్టమ్‌లో CD/DVD రామ్ డ్రైవ్ రెండవ IDE controllerకి కనెక్ట్ చెయ్యబడి ఉంటే టిక్ పెట్టాలి, మొదటి IDE controllerకి కనెక్ట్ చెయ్యబడి ఉంటే టిక్ తీసేయాలి. చివరిగా సిడి/డివిడి రామ్ డ్రైవ్‌లో XP సెటప్ సిడిని ఇన్సర్ట్ చేసి Virtual PC Consoleలో XPని ఎంచుకుని Start అనే బటన్ క్లిక్ చేస్తే ఎక్స్‌పీ సెటప్ సిడి రామ్ నుండి రన్ అయి ఇన్‌స్టలేషన్ ప్రారంభమవుతుంది. ఇన్‌స్టాల్ అయ్యే సమయంలో Upgrade కాకుండా Advanced>New Installation అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. ఇన్‌స్టలేషన్ పూర్తయిన తర్వాత ఇక ప్రతీసారీ Virtual PC Consoleలో Start అనే బటన్‌ని క్లిక్ చేసి ఒక ఆపరేటింగ్ సిస్టమ్‌లో మరో OSని ఒక విండోగా పొందవచ్చు. **- నల్లమోతు శ్రీధర్**

Vistaలో కొత్తగా ఇన్‌స్టాల్ చెయ్యబడిన సాఫ్ట్‌వేర్లు స్టార్ట్ మెనూలో ప్రత్యేకంగా హైలైట్ చెయ్యబడి కన్పిస్తుంటాయి.

# రిజిస్ట్రీ టిప్స్

విండోస్ రిజిస్ట్రీలోని
చిట్టి చిట్కాలు ఇవిగోండి..! ఫిబ్రవరి 2009

## రిమోట్‌గా కనెక్ట్ అయ్యే పోర్ట్ నెంబర్ మార్చడం

Win XP, Vistaలలో ఉండే Remote Desktop ఆప్షన్ ద్వారా కానీ, RAdmin వంటి ప్రోగ్రాముల ద్వారా ఇంటర్నెట్ సాయంతో/LANలో వేరే కంప్యూటర్లో ఉన్న కంప్యూటర్‌కి కనెక్ట్ అయ్యేటప్పుడు అవతలి కంప్యూటర్ యొక్క 3389 అనే port ఆధారంగా కనెక్షన్ సృష్టించబడుతుంది. సహజంగా రిమోట్ కనెక్షన్లకు ఈ పోర్ట్ డీఫాల్ట్ పోర్ట్‌గా పరిగణించబడుతుందని తెలుసు కాబట్టి ఈ పోర్ట్ నెంబర్‌ని, మన IP అడ్రస్‌నీ ఆధారంగా చేసుకుని హ్యాకర్లు మన




కంప్యూటర్లోకి ప్రవేశించే ప్రయత్నం కూడా చెయ్యవచ్చు. ఇలాంటి ప్రయత్నాలను నిరోధించడానికి ఎక్కువ సెక్యూరిటీ అవసరం అయిన సిస్టమ్‌లలో రిజిస్ట్రీ ద్వారా remote desktop పోర్ట్‌ని మారిస్తే సరి. రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Control\TerminalServer\WinStations\RDP-Tcp అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు **PortNumber** అనే ఎంట్రీని డబుల్‌క్లిక్ చేసి కొత్త పోర్ట్ నెంబర్‌ని ఇచ్చి సిస్టమ్ రీస్టార్ట్ చెయ్యాలి. ఇకపై ఎవరైనా మన పిసికి కనెక్ట్ అవాలంటే 124.125.161.178:3390 మాదిరిగా IPతో సహా కొత్త పోర్ట్ నెంబర్‌ని ఇవ్వవలసి వస్తుంది.

## Start మెనూలో మన పేరు కన్పించకుండా..

Win XP, Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లలో Start మెనూలో ప్రస్తుతం లాగిన్ అయి ఉన్న యూజర్ నేమ్ ఈ క్రింది చిత్రంలో విధంగా చూపించబడుతుంది. ఈ పేరు చూపించబడకుండా మాయం చెయ్యాలంటే రిజిస్ట్రీలో ఓ చిన్న




ఏర్పాటు చేస్తే సరిపోతుంది. దానికిగాను Start>Run కమాండ్‌బాక్స్‌లో regedit అని టైప్ చేసి HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\Explorer అనే విభాగంలోకి వెళ్లి **NoUserNameInStartMenu** పేరిట ఒక DWORD క్రియేట్ చేసి దానికి 1 అనే విలువ ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు కంప్యూటర్ రీస్టార్ట్ చేసిన తర్వాత start మెనూలో లాగిన్ అయి ఉన్న యూజర్ పేరు కన్పించదు.

## Vistaలో Thumbnail Preview బోర్డర్ మార్చడం

Win Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లలో ఏదైనా పలు ఇమేజ్‌లతో కూడిన ఫోల్డర్‌లో imagesని thumbnail viewలో చూసినప్పుడు క్రింది చిత్రంలోని విధంగా మినియేచర్ ఫొటోగ్రాఫ్‌ల మాదిరిగా చుట్టూ బోర్డర్‌తో చూపించబడు




తూ ఉంటాయి. అలా కాకుండా thumbnails వీడియో ఫిల్మ్ బోర్డర్‌తో చూపించబడేలా చేయాలంటే రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CLASSES_ROOT\SystemFileAssociations\image అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు **Treatment** అనే ఎంట్రీని డబుల్‌క్లిక్ చేసి దాని హెగ్జాడెసిమల్ సంఖ్యని 2 నుండి 3గా మార్చండి. ఇప్పుడు కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేసి తిరిగి ఇమేజ్‌లున్న ఫోల్డర్‌ని thumbnail viewలో చూసి మార్పు మీరే గమనించవచ్చు. అలాగే ఇక్కడ 0 అనే విలువ ఇస్తే మరో ఫలితమొస్తుంది.

## CD/DVD డ్రైవ్ లెటర్లు మిస్ అయితే..

ఏ కారణం చేతైనా My Computerలో CD/DVD డ్రైవ్ లెటర్లు మిస్ అ

### కంప్యూటర్ ఎరా ఫోరం, ఛాట్!

పత్రికారంగంలోనే ఏ పత్రికా ఉండలేనంత సాన్నిహిత్యంతో పాఠకులతో కంప్యూటర్ ఎరా మెలగడం మీరు గమనించే ఉంటారు. మన మేగజైన్ ప్రారంభం నుండి ఇంతవరకూ మేగజైన్ అమ్ముకుని చేతులు దులుపుకునే బాపతు కాకుండా వీలైన అన్ని మార్గాల్లో పాఠకులకు సహకారం అందిస్తూ వచ్చాం. ఇదే కోవలో ఇప్పుడు కంప్యూటర్ ఎరా చరిత్రలో మరో మైలురాయిగా http://computerera.co.in అనే స్వంత వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. (గతంలో మనం నడిపిన వెబ్‌సైట్లు ఉచిత హోస్టింగ్‌వి, ఇది స్వంతది). ఇదే వెబ్‌సైట్‌లో **http://computerera.co.in/forum** అనే అడ్రస్‌లో చక్కని సమాచారం గల ఫోరమ్‌ని నిర్వహిస్తున్నాం. కంప్యూటర్ ఎరా పాఠకులు ఈ ఫోరమ్‌ని తరచూ సందర్శిస్తూ తమకు తెలిసిన విషయాలను కూడా ఈ ఫోరంలో తగిన సెక్షన్లలో పోస్ట్ చేస్తే మీ పేరు చెప్పుకుని మరో పదిమంది కొంత నాలెడ్జ్‌ని పొందగలుగుతారు. దయచేసి నెట్ కనెక్షన్ ఉన్నవాళ్లందరూ తమకు తెలిసిన విషయం చిన్నదైనా పెద్దదైనా ఇందులో పోస్ట్ చేయవచ్చు. ఈ ఫోరంలో ముందుగా ఓ ఉచిత అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. ఇకపోతే **http://computerera.co.in/chat** అనే ఛాట్‌రూమ్ పాఠకులు ఒకరి డౌట్లని వేరొకరు క్లారిఫై చేసుకోవడానికి రూపొందించాం. మీ సందేహాలను ఇక్కడ ఇతర పాఠకులతో క్లారిఫై చేసుకోండి.

SMPS ఫ్యాన్ (క్యాబినెట్ వెనుక భాగంలో) ఉండే ప్రదేశంలో ఎక్కువ దుమ్ము పేరుకుపోతే ఫ్యాన్ ఎలైన్‌మెంట్ మారి సౌండ్ వస్తుంది.

యినట్లయితే ఎంత ప్రయత్నించినా అవి తిరిగి రాకపోతే start>runలో reg edit అని టైప్ చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Control\Class అనే విభాగంలోకి




వెళ్లండి. అందులో {4D36E965-E325-11CE-BFC1-08002BE10318} అనే కీలోకి వెళ్లి కుడిచేతి వైపు కన్పించే విభాగంలో UpperFilters మరియు LowerFilters అనే ఎంట్రీలను రెండింటినీ తొలగించండి. ఒకవేళ రెండింటిలో ఏ ఒక్కటో ఉన్నట్లయితే ఆ ఒక్కదాన్ని తొలగించి సిస్టమ్‌ని రీస్టార్ట్ చేయండి. దీంతో విండోస్ మిస్ అయిన CD/DVD డ్రైవ్‌లను రీక్రియేట్ చేసుకుంటుంది.

## Icons పూర్తి కలర్‌లో కన్పించకపోతుంటే..

ఏ కారణం చేతైనా Win XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో డెస్క్‌టాప్‌పై ఐకాన్లు ఫుల్ కలర్‌లో కన్పించకుండా fade అయినట్లు డల్‌గా కన్పిస్తున్నట్లయితే




రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లో HKEY_CURRENT_USER\ControlPanel\Desktop\WindowsMetrics అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు Shell Icon BPP అనే స్ట్రింగ్ వేల్యూని వెదికి పట్టుకుని డబుల్‌క్లిక్ చేసి 16 అనే విలువను ఇవ్వండి. ఇప్పుడు సిస్టమ్ రీస్టార్ట్ చేస్తే ఐకాన్లు బాగా కన్పిస్తాయి.

## Internet Explorer ఫుల్‌స్క్రీన్‌లో వచ్చేలా..

Internet Explorer ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేసిన వెంటనే అది అంతకుక్రితం




మినిమైజ్డ్ కండిషన్‌లో క్లోజ్ చెయ్యబడినా తిరిగి దానంతట అదే ఫుల్‌స్క్రీన్‌లో ఓపెన్ చెయ్యబడాలంటే విండోస్ రిజిస్ట్రీలో చిన్న ఏర్పాటు చెయ్యవచ్చు. Start>Run కమాండ్‌బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Internet Explorer\Main అనే విభాగంలో కుడిచేతి వైపు **fullscreen** అనే స్ట్రింగ్ వేల్యూని వెదికి పట్టుకుని డబుల్‌క్లిక్ చేసి అప్పటివరకూ దానికి ఉన్న no అనే విలువ ప్రదేశంలో yes అనే విలువను ఇవ్వండి సరిపోతుంది. ఇకపై ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ ఓపెన్ చేసిన ప్రతీసారీ ఫుల్ స్క్రీన్‌లో ఓపెనవుతుంది.

## క్లోజ్ చేసేటప్పుడు టెంపరరీ ఫైళ్లు తొలగించేలా

మనం నెట్‌ని బ్రౌజ్ చేసేటప్పుడు మన కంప్యూటర్లో సేవ్ చెయ్యబడే టెంపరరీ ఇంటర్నెట్ ఫైళ్లని క్లీన్ చెయ్యడానికి ప్రత్యేకంగా ఎలాంటి సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండానే రిజిస్ట్రీలో చిన్న సెట్టింగ్‌ని చేయడం ద్వారా అవి వాటంతట అవే శుభ్రపరచబడేలా ఏర్పాటు చేసుకోవచ్చు. అదెలాగంటే రిజిస్ట్రీలో HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\InternetSettings\Cache అనే విభాగంలోకి వెళ్లి Persistent పేరిట




ఒక DWORD ఎంట్రీని క్రియేట్ చెయ్యండి. ఒకవేళ అప్పటికే ఆ పేరుతో ఒకటి ఉంటే సరే. ఇప్పుడు దాన్ని డబుల్‌క్లిక్ చేసి 1 అనే విలువను దానికి ఇవ్వండి. దీంతో ఇకపై ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ క్లోజ్ చేసినప్పుడు దానితోపాటే టెంపరరీ ఇంటర్నెట్ ఫైళ్లు కూడా శుభ్రపరచబడతాయి.

## అప్లికేషన్లని సిస్టమ్ ట్రేలోకి మినిమైజ్ చేయడం

ప్రస్తుతం మనం ఓపెన్ చేసి ఉన్న అన్ని అప్లికేషన్ ప్రోగ్రాములు taskbarపై వరుసగా అమర్చబడి ఉంటాయి కదా. అవన్నీ ఒకే ఒక బటన్‌ని ప్రెస్‌చేస్తే system trayలోకి మినిమైజ్ చెయ్యబడేలా http://computerera.co.in/short/tray/ అనే లింకులో లభించే **Mini me** అనే చిన్న ప్రోగ్రామ్ వీలు కల్పిస్తుంది. ఎలాంటి ఇన్‌స్టలేషన్ అవసరం లేని ఈ ప్రోగ్రామ్‌లో అప్లికేషన్లని మినిమైజ్ చెయ్యడానికి hot keyని డిఫైన్ చేయవచ్చు.




## విస్టాలో కలర్ స్కీమ్ మార్చడానికి లేకుండా.. TIP

Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లో కలర్ స్కీమ్‌లను ఎవరుబడితే వారు ఇష్టానుసారం మార్చడానికి వీల్లేకుండా విండోస్ రిజిస్ట్రీలో చిన్న ఏర్పాటు చేయొచ్చు. HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\System అనే విభాగంలోకి వెళ్లి NoColorChoice పేరిట ఒక DWORD వేల్యూని క్రియేట్ చేసి దానికి 1 అనే విలువను ఇస్తే ఇకపై ఎవరూ Vistaలో కలర్ స్కీమ్‌లు మార్చలేకుండా నిరోధించబడుతుంది.

Office 97వంటి వెర్షన్లలో ఆఫీస్ డాక్యుమెంట్లని వేగంగా ఓపెన్ చెయ్యడానికి findfast.exe అనే ప్రోగ్రామ్ వాడబడేది.

# సరికొత్త సాఫ్ట్‌వేర్లు

పనికొచ్చే పలు సాఫ్ట్‌వేర్లని పరిచయం చేసే శీర్షిక

## వెబ్‌సైట్ల లాగిన్‌ని సులభం చేసే సాఫ్ట్‌వేర్

ఇంటర్నెట్‌లో మనం వివిధ సైట్లలోకి లాగిన్ అవాలంటే ప్రతీసారీ యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌లు టైప్ చెయ్యవలసి వస్తుంది కదా! ఇలా ప్రతీసారీ టైప్ చేసే శ్రమలేకుండా Cute Password Manager Pro అనే ప్రోగ్రామ్ మనకు ఉపయోగపడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మనం ఏ సైట్‌లోకి మొదటిసారి లాగిన్ అయినా ఆ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లను ఈ ప్రోగ్రామ్ గుర్తుంచుకుంటుంది. ఇకపై ఎప్పుడైనా అవే వెబ్‌సైట్లలోకి మరోమారు వెళ్లినప్పుడు ఆ సైట్ యొక్క లాగిన్ వివరాలను తనంతట తానే నింపేస్తుంది. మళ్లీ మనం టైప్ చెయ్యవలసిన పనిలేదు. ఈ ప్రోగ్రామ్‌ని http://www.cutepasswordmanager.com/download.php అనే సైట్ నుండి పొందొచ్చు.




## Excel డాక్యుమెంట్లని రక్షించడానికి

Excel స్ప్రెడ్‌షీట్లని ఎవరుబడితే వారు ఓపెన్/ప్రింట్ తీయకుండా ఎన్‌క్రిప్ట్ చెయ్యడానికి MS-Office వివిధ వెర్షన్లలో ఆప్షన్లు పొందుపరచబడి ఉన్నప్పటికీ వాటికన్నా సమర్థవంతంగా పనిచేసే ప్రోగ్రామ్ ఒకటుంది. అదే Excel Document Protector. ఈ ప్రోగ్రామ్‌తో xls, csv, xlw, xlsx ఫార్మేట్లకు చెందిన డాక్యుమెంట్లని ఎవరుబడితే వారు ఎడిట్ చెయ్యడానికీ, ప్రింట్ తీయడానికీ, కాపీ చేసుకోవడానికీ వీల్లేకుండా ఎన్‌క్రిప్ట్ చేసుకోవచ్చు. ఇందులో మూడు మోడ్‌లు ఉంటాయి. Non-binding అనే మోడ్‌ని ఉపయోగించి ఫైల్ని ఒక పాస్‌వర్డ్‌తో ప్రొటెక్ట్ చేసుకోవచ్చు. ఆ పాస్‌వర్డ్‌ని టైప్ చేసి ఏ కంప్యూటర్లో




అయినా ఆ ఫైల్ని ఓపెన్ చేసుకోవచ్చు. PC-binding అనే పద్ధతిని ఉపయోగించి కేవలం ఒక పిసిపై మాత్రమే ఆ ఫైల్లు ఓపెన్ అయ్యేలా పరిమితం చేసుకోవచ్చు. అలాగే Excel2EXE అనే మూడవ పద్ధతిని ఉపయోగించి excel ఫైళ్లని exe ఫైళ్లగా కన్వర్ట్ చేసుకుని కాపీ, ప్రింట్, ఎడిట్ అవకుండా నిరోధించవచ్చు. ఈ ప్రోగ్రామ్‌ని http://www.protect-file.com/ensoft/excelenc.rar అనే లింకు నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## అవాంఛిత సైట్లని బ్లాక్ చెయ్యడానికి

మీ ఇంట్లో ఎదుగుతున్న పిల్లలు ఉండి వారు అశ్లీల, ఇతర అవాంఛిత సైట్లు ఓపెన్ చెయ్యకుండా రక్షణావ్యవస్థని ఏర్పాటు చెయ్యాలంటే http://




www.aobo.cc/download/aoboblocker.exe అనే లింకులో లభించే Aobo Blocker అనే ప్రోగ్రామ్‌ని ఉపయోగించవచ్చు. ఈ ప్రోగ్రామ్‌లో అంతర్గతంగా కంటెంట్ ఫిల్టరింగ్ ఇంజిన్ పొందుపరచబడి ఉంటుంది. అలాగే వివిధ పీయే పదాలతో ఉన్న సైట్లని బ్లాక్ చెయ్యాల్లో black list ద్వారా మనం పేర్కొని బ్లాక్ చేసుకోవచ్చు. ఏవైనా నిర్దిష్టమైన సైట్లని వాటి అడ్రస్‌లను పేర్కొనడం ద్వారా బ్లాక్ చెయ్యవచ్చు. ఈ ప్రోగ్రామ్ ఎవరికీ తెలియకుండా బ్యాక్‌గ్రౌండ్‌లో పనిచేస్తూ తన పని తాను చేసుకుంటూ పోతుంది. సో సైట్లు ఎందుకు ఓపెన్ అవడం లేదో ఎవరూ పసిగట్టే అవకాశం లేదు.



## విలువైన 6 సిడిలు త్వరగా తీసుకోండి

కంప్యూటర్ ద్వారా సాధ్యపడనిదంటూ ఏమీలేదు. ప్రతీ అవసరానికి ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ లభిస్తోంది. ఈ నేపథ్యంలో అనేక రకాల పనులకు ఉపకరించే పలురకాల సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములను 'కంప్యూటర్‌ఎరా' విడుదల చేసింది. 'యుటిలిటీస్-1, యుటిలిటీస్-2, సిస్టమ్‌టూల్స్, మల్టీమీడియా, గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్, వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' అనే ఆరు సిడిలుగా తీర్చిదిద్దిన ఈ ప్యాకేజీలో మొత్తం 1325 సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములు ఉంటాయి. స్వంతంగా కంప్యూటర్ ఉన్న ప్రతీ పిసి యూజర్‌కీ వివిధ సందర్భాల్లో ఉపకరించే అనేక ప్రోగ్రాములు ఇందులో ఉన్నాయి. మొదటి ఐదూ ఒక్కొక్కటి 250, చివరిది రూ. 300 ధర గల ఈ సిడిలు పొందదలుచుకున్నవారు క్రింది చిరునామాకు కేవలం రూ. 1000 (అసలు ధర రూ. 1550) ఎం.ఓ. ద్వారా పంపించడం ద్వారా పొందవచ్చు. విడివిడిగా సిడిలు కావలసిన వారు ఒక్కో దానికి రూ. 250 పంపించి మనియార్డర్ ఫారంలో కావలసిన సిడి పేరుని పేర్కొనండి. చివరి సిడికి రూ. 300 పంపించాలి.అడ్రస్: N. Sridhar, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyd. Ph: **9000239948**. (మేగజైన్ ప్రిపరేషన్‌లో నిమగ్నమై ఉన్నప్పుడు ఒక్కోసారి ఈ ఫోన్ ఆఫ్ చేసి ఉంటుంది, ఆఫ్ చేసి ఉంటే తర్వాత ప్రయత్నించగలరు)



Excelలో ఒకే కోవకు చెందిన cellsని ఒక కలర్‌లో ఫార్మెట్ చేసుకోవడం ద్వారా వాటిని సులభంగా గుర్తించవచ్చు.

# FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్

# APPSC GROUP-IV BOOKS







## Two Books Package Rs. 349/-







## Rs.89/- Rs.69/-

**విజేతకాంపిటీషన్స్**

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399

M. Ruthvik

## SIM కార్డులోని కాంటాక్ట్‌లు, మెసేజ్‌లు రికవర్..

మీరు సెల్‌ఫోన్ షాప్‌ని నిర్వహిస్తూ SIM to USB కార్డ్‌రీడర్ ద్వారా SIM కార్డ్‌లను పిసి ద్వారా యాక్సెస్ చెయ్యగలుగుతున్నట్లయితే ఫోన్‌లో పొరబాటున డిలీట్ చేసిన కాంటాక్ట్‌లు, మెసేజ్‌లు, dialed, received కాల్స్ వంటి సకల




సమాచారం SIM కార్డ్ నుండి రికవర్ చెయ్యడానికి SIM Card Information Recovery Tool అనే షేర్ వేర్ ప్రోగ్రామ్ ఒకటి నెట్‌లో లభిస్తోంది. దీన్ని టెస్ట్ చేసిన తర్వాత నచ్చితే 69 డాలర్లకు కొనుగోలు చేయవచ్చు. దీన్ని http://www.drpu.org/products/MicronSimCardDemo.exe అనే లింకు నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. SIM Card రీడర్ మాత్రం మీవద్ద ఉండాలి.

## వీడియో ఫైళ్లకి పాస్‌వర్డ్‌ని సెట్ చేయడానికి

మీ కంప్యూటర్లో ఉన్న వీడియో ఫైళ్లని కేవలం మీరు సెట్ చేసిన పాస్‌వర్డ్ తెలిసిన వారు మాత్రమే ప్లే చెయ్యగలిగేలా పాస్‌వర్డ్‌తో రక్షించుకోవాలంటే http://www.protect-file.com/ensoft/video_pwd.rar అనే లింకులో




లభించే Video Password Setting Tool అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ సాయంతో wmv, avi, asf, mpg, rm, rmvb, mp4, flv, vob వంటి వేర్వేరు ఫార్మేట్లకు చెందిన వీడియో ఫైళ్లని EXE ఫైళ్లుగా కన్వర్ట్ చేసుకుని వాటిని పాస్‌వర్డ్‌ని తగిలించి ఆ పాస్‌వర్డ్ తెలిసిన వారు మాత్రమే వాటిని ఓపెన్ చెయ్యగలిగేలా ఏర్పాటు చేసుకోవచ్చు.

## ఓపెన్ పోర్ట్‌లను మోనిటర్ చేసే ప్రోగ్రామ్

మనం ఇంటర్నెట్‌కి కనెక్ట్ అయినప్పుడు మన కంప్యూటర్లో ఉండే 65వేల పైచిలుకు virtual పోర్ట్‌లలో Internet explorer, Outlook, Yahoo messenger వంటి ప్రోగ్రాములు కొన్ని ముఖ్యమైన పోర్ట్‌లను వాడుకుంటూ ఉండగా open portsగా పరిగణించబడే పోర్ట్‌ల ఆధారంగా ఇప్పటికే మన కంప్యూటర్లోకి ప్రవేశించిన spywareలు, trojanలు నెట్ నుండి మన సిస్టమ్‌లోకి ప్రమాదకరమైన ఫైళ్లని, స్క్రిప్ట్‌లను డౌన్‌లోడ్ చేయడం చేస్తుంటాయి. ఈ నేపధ్యంలో మన కంప్యూటర్లోని open portsపై జరిగే కార్యకలాపాలను గమనిస్తూ ఏవైనా అవాంఛిత కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వాటిని మన దృష్టికి తీసుకురావడానికి http://download.visualware.com/pub/cip/cip.exe అనే లింకులో ఉండే CallerIP అనే ట్రయల్ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.




దీన్ని ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మన సిస్టమ్ ఇప్పుడు కమ్యూనికేట్ చేస్తున్న పోర్ట్‌ల వివరాలు, ఓపెన్ పోర్ట్‌ల సమాచారమూ చూపిస్తుంది.

## కీస్ట్రోక్‌లను ఎన్‌క్రిప్ట్ చేయడానికి..

మనం కీబోర్డ్ ద్వారా టైప్ చేసే ప్రతీ కీని ఎన్‌క్రిప్ట్ చేసి హ్యాకర్లు మన వివరాలు పసిగట్టకుండా చేయడానికి http://computerera.co.in/short/bluegreen/ అనే లింకులో లభించే Bluegreen Security అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇది అన్ని కీస్ట్రోక్‌లను ఎన్‌క్రిప్ట్ చేస్తుంది.




## 'వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' వెంటనే తీసుకోండి

పాఠకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నేరుగా వారికి ఉపకరించే సమాచారాన్ని ప్రచురించే మీ 'కంప్యూటర్‌ఎరా' గతంలో యుటిలిటీస్-1, యుటిలిటీస్-2, సిస్టమ్‌టూల్స్, మల్టీమీడియా, గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్, డిటిపి స్పెషల్, 10000 ఫొటోస్, 350 గేమ్స్, సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్స్ సిడిలను విడుదల చేసిన విషయం మీకు విదితమే. అత్యద్భుతమైన సాఫ్ట్‌వేర్లని ప్రతీ పిసి యూజర్‌కి తప్పకుండా ఉపయోగపడలాయనుకున్న ప్రోగ్రాములను మాత్రమే ఏర్చికూర్చి 'కంప్యూటర్ ఎరా' ఆయా సిడిలను సంకలనం చేసింది. అదే కోవలో తాజాగా సరికొత్త అరుదైన ప్రోగ్రాములతో కూడిన 'వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' అనే మరో సిడిని విడుదల చేసింది.. మీ 'కంప్యూటర్ ఎరా'. గతంలో విడుదల చేయబడిన సిడిల మాదిరిగానే ఇందులోనూ ఇంతవరకూ మీరు కనీవినీ ఎరుగని అరుదైన సాఫ్ట్‌వేర్లని పొందుపరచడం జరిగింది. సిడిలో పొందుపరచబడిన ప్రతీ సాఫ్ట్‌వేర్ గురించి స్క్రీన్‌షాట్‌తో సహా పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సిడి కోసం మీరు వెచ్చించే ప్రతీ రూపాయికీ న్యాయం జరుగుతుందని చెప్పగలం. ఈ సిడి కావలసిన వారు రూ. 300/-లను ఎం.ఓ. ద్వారా ఈ క్రింది అడ్రస్‌కి పంపించండి. అడ్రస్: N. Sridhar, 303, Sai Pavan Nivas, Daiecrguda, Kukatpalli, Hyderabad-72. Ph: **9000239948**. (మేగజైన్ ప్రింటింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది). ప్రొఫెషనల్ కొరియర్‌లో సిడిని పంపిస్తాం.

**Windows Vistaలో UAC (User Account Control) ప్రతిసారీ అడ్డు వస్తుంటే control panel ద్వారా డిసేబుల్ చేసుకోవచ్చు.**

# ఉచిత డిస్క్ బ్యాకప్ టూల్స్

మన కంప్యూటర్లో వైరస్ వస్తే లేదా అస్సలు బూటింగ్ అవకపోతే సిస్టమ్‌ని ఫార్మేట్ చేసి తిరిగి ఇన్‌స్టాల్ చేసే శ్రమ కొన్నేళ్లుగా తగ్గింది. Acronis True Image, Norton Ghost వంటి టూల్స్‌ని ఉపయోగించి విండోస్ ఇన్‌స్టాల్ అయి ఉన్న పార్టీషన్‌ని పూర్తి వర్కింగ్ కండిషన్‌లో ఉన్నప్పుడు బ్యాకప్ తీసుకుని, ఎప్పుడైతే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయో అలాంటప్పుడు ఆయా బ్యాకప్‌లను restore చేయడం ద్వారా సమస్యని అధిగమిస్తున్నారు. అయితే పైన చెప్పిన రెండూ కమర్షియల్ వెర్షన్లే. ఆ టూల్స్‌కి ప్రత్యామ్నాయాలుగా దాదాపు అవి అందించే పనులనే చేసిపెట్టే ఉచిత ప్రోగ్రాములూ కొన్ని ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**Seagate DiscWizard:** ఇది దాదాపు Acronis True Image మాదిరిగానే ఉంటుంది. ఆ సాఫ్ట్‌వేర్ అందించే అన్ని సదుపాయాలనూ అందిస్తుంది. దీని తాజా వెర్షన్ Vistaని సపోర్ట్ చేస్తోంది. ఈ ప్రోగ్రామ్‌ని http://computerera.co.in/short/discwizard/ అనే లింక్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇన్‌స్టాల్ చేశాక ముందు బూటబుల్ డిస్క్ క్రియేట్ చేయండి.




**Clonezilla:** కేవలం హార్డ్‌డిస్క్‌పై డేటా స్టోర్ చెయ్యబడిన blocksని మాత్రమే బ్యాకప్ తీయడం ద్వారా వేగంగా పార్టీషన్‌ని clone చేస్తుంది సాఫ్ట్‌వేర్. ఇది పూర్తిగా ఉచిత ఓపెన్ సోర్స్ ప్రోగ్రామ్. Clonezilla live, Clonezilla SE అనే రెండు వెర్షన్లుగా ఇది లభిస్తుంది. సింగిల్ సిస్టమ్‌ని బ్యాకప్ తీయడానికి live వెర్షన్‌నూ, 40+ సిస్టమ్‌లపై బ్యాకప్‌ని deploy చెయ్యడానికి SE ఎడిషన్ ఉపయోగపడతాయి. http://www.clonezilla.org/ అనే లింకు నుండి ఈ ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వాడవచ్చు.

**DriveImage XML:** ఈ ప్రోగ్రామ్ అచ్చం Norton Ghost మాదిరిగా పనిచేస్తుంది. హార్డ్‌డిస్క్‌ని బ్యాకప్ తీసి అవసరం అయినప్పుడు restore చెయ్యడానికి పనికొచ్చే మరో ఉచిత ప్రోగ్రామ్ ఇది. బ్యాకప్ తీసిన ఇమేజ్‌ని అదే డ్రైవ్‌లోకి లేదా వేరే పార్టీషన్‌లోకి restore చేసుకోవచ్చు. అలాగే ఒక హార్డ్‌డ్రైవ్‌ని మరో హార్డ్‌డ్రైవ్‌లోకి clone చెయ్యవచ్చు కూడా! బ్యాకప్ తీసిన ఇమేజ్ ఫైళ్లలోని వివరాలను explore చేయగలిగే విధంగా ఇందులో image explore సదుపాయం కూడా పొందుపరచబడి ఉంది. ఆశ్చర్యకరమైన విశేషం ఏమిటంటే ఈ ప్రోగ్రామ్ సైజ్ కేవలం 1.61 MB మాత్రమే. దీన్ని http://www.runtime.org/driveimage-xml.htm అనే లింకు నుండి పొందవచ్చు.

**PartImage:** లినక్స్ ఆపరేటింగ్ సిస్టమ్ వాడే యూజర్లకు వారి పార్టీషన్లని బ్యాకప్ తీసుకోవడానికి ఉపయోగపడే ప్రోగ్రామ్ ఇది. బ్యాకప్ తీసే ఇమేజ్ ఫైల్‌ని gzip/bzip2 ప్రోగ్రాముల సాయంతో కంప్రెస్ చేసి డిస్క్ స్పేస్‌ని ఆదా చేసుకోవచ్చు. బ్యాకప్ ఇమేజ్‌ని ముక్కలు చేసి సిడి/డివిడిల్లో కాపీ చేసుకోవచ్చు. దీన్ని http://www.partimage.org/ లింకులో పొందొచ్చు.

CADD DIMENSION
CAD/CAM/CAE/GIS/PM
TRAINING/ CONSULTANCY
JOB WORKS
2Dto 3D Conversions, Layouts, Plans Elevations,
Analysis, Map Digitition Joinings,
LS & CS, Rubber Sheeting,
A4 to A0 Auto Cad Plotting.
PROJECT GUIDANCE
FOR FINAL YEAR STUDENTS
Srigiri Complex, IInd floor, Dilsukh Nagar, Hyderabad.
Ph: 66635836, M: 9849855552

ఏదైనా ఫైలుని డిలీట్ చేసేటప్పుడు ఇప్పటికే ఏ ప్రోగ్రామ్ దాన్ని వాడుతుందో తెలిపే సదుపాయం Windows 7లో లభిస్తోంది.

# మీరు సేవకు రెడీనా

## ఐతే http://computerera.co.in/chat

**పదిమందికి ఉపయోగపడితేనే జీవితానికి అర్థమూ, పరమార్థమూ!**

మనలో చాలామందికి వేర్వేరు రంగాలపై నాలెడ్జ్ ఉంటుంది. ఉదా.కు.. నాకు హార్డ్‌వేర్, రిజిస్ట్రీ, ట్రబుల్‌షూటింగ్, కొత్త సాఫ్ట్‌వేర్లు అంశాలపై అవగాహన ఉంటే.. మన 'కంప్యూటర్ ఎరా' పాఠకుల్లో మరో వ్యక్తికి MS-Office గురించి బాగా తెలిసి ఉండవచ్చు. మరో వ్యక్తికి Pagemaker, Photoshopలపైనా.. ఇంకొకరికి C, C++, Javaలపై నాలెడ్జ్ ఉంటుంది.. ఇలా ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రంగంపై కొద్దోగొప్పో అవగాహన కలిగి ఉంటారు.

నాకు MS-Office మీద డౌట్ వస్తే నేను నా డౌట్‌ని మన ఫోరమ్ (http://computerera.co.in/forum)లో రాస్తే దానిపై అవగాహన ఉన్నవారు తిరిగి తమ సమాధానాన్ని టైప్ చేసి నా డౌట్‌ని క్లియర్ చేస్తున్నారు. ఇలా ఇప్పటివరకూ ఈ ఫోరమ్‌లో ప్రశ్నలు సమాధానాల ద్వారా ఒకరికొకరు సాయం చేసుకుంటున్నారు కదా! అయితే ఈ విధానం వల్ల ఒక పరిమితి ఉంది. ఒకవేళ మీ సమాధానాన్ని నేను అర్థం చేసుకోగల బేసిక్ నాలెడ్జ్ కూడా నాకు లేదనుకోండి.. మీరు అంత కష్టపడి ఇచ్చిన సమాధానం వృధానే అవుతుంది కదా! ఇలాంటి కొన్ని పరిమితులను దృష్టిలో ఉంచుకుని 'కంప్యూటర్ ఎరా సాంకేతిక సహాయం' అనే ప్రాజెక్ట్‌ని రూపొందించడం జరిగింది. గత సంచికలో ఈ ప్రాజెక్ట్ గురించి ఎట్ సోషల్ సర్వీస్ పేరిట ప్రకటించినప్పటి నుండి చాలామంది పాఠకులు తమ వివరాలు తెలుపుతూ తాము కూడా ఇతరులకు సహాయపడడానికి సిద్ధమంటూ ఫోన్లు, మెయిల్స్ చేస్తున్నారు. ఓ మంచిపనికి ఇంతమంది ముందుకు వస్తున్నందుకు అందరికీ ధన్యవాదాలు.

### ఛాట్‌రూమ్‌లోకి వెళ్లాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి

మన ఛాట్ రూమ్‌లోకి ప్రవేశించాలంటే ముందుగా http://computerera.co.in/forum అనే ఫోరంలో రిజిస్టర్ చేసుకోవలసి ఉంటుంది. అక్కడ రిజిస్ట్రేషన్ సమయంలో మీరు ఏయే యూజర్‌నేమ్ పాస్‌వర్డ్‌లు ఎంచుకున్నారో వాటి సాయంతో మాత్రమే మీరు ఛాట్‌లోకి లాగిన్ కాగలుగుతారు. రిజిస్టర్ చేసుకునేటప్పుడు దయచేసి మీ అసలు పేరుతో రిజిస్టర్ చేసుకోండి. ఇప్పటికే మీ పేరుతో వేరొక ఐడి ఉండి, అది అనుమతించబడకపోతున్నట్లయితే మీ అసలుపేరుకి, ఇంటిపేరు కలిపి ప్రయత్నించండి. MTR, NSR వంటి ఐడిలను ఛాట్‌లో ఉపేక్షించడం జరుగదు. అలా అసంపూర్తిగా ఉన్న ఐడిలను వెనుకా ముందూ చూడకుండా బాన్ చెయ్యడం జరుగుతుంది. సభ్యులకు మధ్య మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించానికే ఇలా కొన్ని విషయాల్లో కఠినమైన నియమాలను అనుసరించడం జరుగుతోంది.

### కొన్ని నియమాలు పాటిద్దాం

ఈ ఛాట్‌రూమ్‌లో మనం ఇతరుల సందేహాలను తీర్చేటప్పుడు కొన్ని నియమాలను పాటిద్దాం. నాకు ఫలానా ఎర్రర్ మెసేజ్ వస్తోంది, విండోస్ బూట్ కావట్లేదు, పెన్ డ్రైవ్‌లో వైరస్ ఎలా తొలగించాలి, సిస్టమ్‌ని స్పీడ్ చేసుకోవడం ఎలా.. అంటూ ఇతర సభ్యులు అడిగే ప్రశ్నలకు మీకు సమాధానం తెలిస్తే చెప్పండి. అలాంటి జనరల్ విషయాలు ఎలాంటి అభ్యంతరం లేకుండా డిస్కస్ చేసుకోవచ్చు కానీ సాఫ్ట్‌వేర్ల సీరియల్ నెంబర్లు, క్రాక్‌లు, రేపిడ్‌షేర్ లింకులతో కూడిన అనధికారిక సమాచారం, అశ్లీల వెబ్‌సైట్ల వివరాలు ఒకరికొకరు మార్చుకోవడం ఇక్కడ నిషిద్ధం. మనం ఓ గొప్ప ఉద్దేశంతో ప్రారంభించిన ప్రాజెక్ట్ ఇది. ఏమాత్రం మనం విచక్షణ కోల్పోయి ప్రవర్తించినా ఎంత గొప్ప లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించడం జరిగిందో దాని ఉద్దేశం తప్పుదారిపడుతుంది. కాబట్టి పాఠకులు ఈ ప్రాజెక్ట్‌కి ఊపిరి పోయండి తప్ప.. దీన్ని దుర్వినియోగం చేయకండి. ఒకవేళ తెలియక ఎవరైనా అలాంటి సమాచారం కావాలని అడిగినా అది ఇక్కడ నిషిద్ధం అని మొహమాటం లేకుండా చెప్పండి. చక్కని సమాచారాన్ని నాలెడ్జ్‌ని పంచుకుంటూ ఒకరికొకరు సహాయపడుకుంటూ మంచి నాలెడ్జబుల్ సొసైటీని నిర్మిద్దాం.

### మీ సందేహాలు తీర్చుకోండి, ఇతరులకు సాయపడండి

**http://computerera.co.in/chat** అనే ఛాట్‌రూమ్‌లో మీకు కంప్యూటర్‌కి సంబంధించి ఏ విషయంపై సందేహం ఉన్నా అడగవచ్చు. అక్కడ ఆ సమయంలో ఉన్నవాళ్లలో ఎవరికైనా సమాధానం తెలిస్తే వెంటనే చెబుతారు. అలాగే కేవలం నేర్చుకుని వెళిపోయే స్వార్థపరులుగా ఉండిపోకండి. మీరు నేర్చుకోవడమే కాదు, రోజూ వీలైన సమయాల్లో ఆ ఛాట్‌రూమ్‌ని ఓపెన్‌చేసి, ఓ పక్క మీ పనిచేసుకుంటూనే ఎవరైనా ఏదైనా సందేహం అడిగితే మీరూ సహాయపడండి. అదే నిజమైన ఆనందాన్నిస్తుంది. నాకన్నీ కావాలి నేనేమీ ఇవ్వను అనే తరహా మనస్తత్వాలు కలవాళ్ల జీవితం వృధానే! ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటివరకూ జ్యోతి, ప్రసాద్, జీవి, పీవెన్, శ్రీనివాస్‌కర, గిరిచంద్, రామచంద్రరావు, జాకబ్, నూకరాజు, సాయి పోతూరి, రామ్‌యనమల, రాము, ఉష, సంధ్య, రామకృష్ణ, శ్రీను, మౌర్య, మధు, వెంకట్, బాలకృష్ణ, మొయిన్, నాగభూషణం, రాజీవ్, రాఘవ.. ఇలా చెప్పుకుంటూపోతే ఎంతోమంది ఒకరికొకరు స్నేహితులయ్యారు, మరికొందరికి సహాయపడు తున్నారు, మరి మీరెందుకు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకోకూడదు?

ఈ ఛాట్‌రూమ్‌లో అనేక సందేహాలు వ్యక్తమవుతూ ఉంటాయి. కొన్ని పరిష్కరించబడతాయి, తగిన సమాధానం తెలిసిన వారు ఆ సమయానికి అందుబాటులో లేకపోతే మరికొన్ని అపరిష్కృతంగా ఉంటాయి. అలాంటప్పుడు ఆ సందేహాలను http://computererr.co.in/forum అనే మన ఫోరంలో "మీ ప్రశ్నలు" అనే విభాగంలో అడగండి. తర్వాత ఎవరైనా రిప్లై ఇవ్వవచ్చు. మరో విషయం ఈ ఛాట్‌రూమ్‌లో సేవ చేసేవారంతా తమ ఖాళీ సమయాల్లో పెద్దమనసుతో ఇతరులకు సాయపడాలన్న తపనతో వచ్చి సేవలు అందించేవారే! మీరు ఛాట్‌లోకి అడుగుపెట్టిన సమయంలో ఛాట్‌లో ఎవరూ అందుబాటులో లేకపోయినా, కొంతమంది ఉన్నా వారి పనుల్లో బిజీగా ఉన్నా నిరుత్సాహపడకండి. ముఖ్యంగా ఒక్క విషయం గుర్తుపెట్టుకోండి.. **వందలాది రూపాయలు మన నుండి ముక్కుపిండి వసూలుచేసే పలు కంపెనీల కమర్షియల్ కస్టమర్ కేర్ సెంటర్ల కన్నా పూర్తి సేవాభావంతో ఒక్క పైసా ఆశించకుండా ఒకరికొకరు హెల్ప్ చేసుకోవడానికి ప్రారంభించబడిన ఈ ఛాట్‌రూమ్ ఖచ్చితంగా మెరుగైన సేవలు అందిస్తోంది, అందిస్తుంది కూడా!** ●

ఈ ఛాట్‌రూమ్ వచ్చింది కదా అని ఫోరంకి వెళ్లకుండా, అక్కడ పోస్టులు చేయకుండా ఉంటే మీరే చాలా విలువైన సమాచారం నష్టపోయిన వాళ్లవుతారు. http://computerera.co.in/forum అనే మన పర్మినెంట్ ఫోరంలో ఎన్నో అత్యద్భుతమైన పోస్టులు ఉన్నాయి. అక్కడ మీకు తెలిసిన సమాచారం కూడా పోస్ట్ చేస్తే పర్మినెంట్‌గా ఉండి ఇతరులకూ ఉపయోగపడుతుంది. కాబట్టి ప్రతీ పాఠకుడూ పై ఫోరంలో తమ పేరు రిజిస్టర్ చేసుకుని తమకు తెలిసిన ఏ సమాచారాన్నయినా వీలైనప్పుడల్లా అక్కడ పోస్ట్ చేస్తుండండి. ఛాట్‌రూమ్ అత్యవసరంగా అప్పటికప్పుడు తక్షణ సహాయం అందించడానికి ఉద్దేశించబడినది మాత్రమే. పాఠకుల సందేహాలకే ఛాట్!

### మార్చి 1న, 2009న హైదరాబాద్ పాఠకుల సమావేశం

ఆత్మీయపాఠకులతో తరచూ సమావేశమవాలన్న ఉద్దేశంతో కంప్యూటర్ ఎరా ఇంతవరకూ పలు పాఠకుల సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలకు బాలకృష్ణ, కిరణ్, శ్రీనివాస్ సైరెడ్డి, సత్యనారాయణ, వంటి పలువురు పాఠకులు వేర్వేరు ప్రాంతాల నుండి హాజరయ్యారు. ఈసారి సమావేశం మార్చి 1న ఆదివారం హైదరాబాద్ యూసఫ్‌గూడ బస్తీ దగ్గరలోని కృష్ణకాంత్ పార్క్‌లో **మధ్యాహ్నం 3 గం.లకు** ప్రారంభమవుతుంది. ఆసక్తి ఉన్నవారు ఆరోజు హాజరుకావచ్చు. మరిన్ని వివరాలకు **9000239948** నెంబర్‌లో సంప్రదించగలరు. హైదరాబాద్‌లో ఉండేవారు కొద్దిగా వీలుచేసుకుని వస్తే బాగుంటుంది.

**Stardock ObjectDock అనే ప్రోగ్రామ్ వాడి ఎక్కువగా వాడే ప్రోగ్రాములను Mac సిస్టమ్‌లలోలా అందుబాటులో అమర్చుకోవచ్చు.**

# ప్రశ్నాపత్రాలు

**WIPRO** మాదిరి ప్రశ్నాపత్రం

1. A,B,C,D,E ,F are to be given adjacent rooms .The rooms don't have complete walls between them rather sound, smoke can easily get through from one to another as there are gaps over a wall for free exchange of air. Miss C the head is allotted room no 5 as wished by her. Miss E needs a telephone for regular communication. Mr A & Mr B prefer to have adjacent rooms. Mr B,C,D are chain smokers. Miss C is allergic to cigarette smoke.

a) The correct order of placement of rooms is .....four options were given. b) Which slot is best for Mr A ?

2. A doctor is supposed to see his patients at 9.00, 10,00 11.00, 1.00 PM , 2.00 PM , 3.00 PM. Rajiv, Mark, Mathew, Hassan, Priya, Reni are the patients . Hassan is scheduled to be seen in early afternoon. Priya should be seen earlier in the day than Reni. Other such conditions were given and you needed to find based on the given conditions that how many such combinations are possible.

3. In a film festival Amitabh ,SRK, Kamal hassan .Hrithik and Subhash Ghai , Maniratnam and Yash Chopra are available as judges. A team of three is to be sent. The team must contain atleast one actor and ione director. If SRK is selected Kamal Hassan should also be selected and vice versa, If Amitabh is selected Subhash Ghai cannot be selected. If Hrithik is selected Maniratnam is also selected and vice versa. What should be the team if Amitabh is selected ?Four options..

4. H == A+B -R , F == H + I , T == F + A - C+ D , S == T/2, R == A*S; If F is to be derived what is also needed to be derived ?

a) S b) Q c) R d) T

5. A team of at least three people is to be constituted for Mayor of a village for representation in a trade fair. One man, one woman, two boys, three girls are available. All three males cannot be selected, all four females cannot be selected. The team should contain at least one elder. What is the possible configuration that exactly sums up the formation of team :

a) three girls , b) two boys and the lady c) the man, woman , one boy, one girl d) two boys, woman and a girl.

6. A series of drama is to be arranged on all the five days of the week. Monday to Friday. Drama contains fiction, romance, horror, comedy, tragedy. Horror cannot immediately precede romance , fiction should be scheduled earlier than romance , comedy should come after tragedy. If Horror is arranged on Friday then what should be the sequence of the dramas.(NB there may have been other conditions in this examples which I presently don't remember )

7. Three ice creams are to be made available every day by the college canteen. The IC available are strawberry, butter scotch,vanilla,choco, mango, choco-vanilla, pineapple. Each day should have ice creams which was also present day before. All the icecreams can be repeated only thrice during the entire week .IF choco, vanilla ,straw berry is given on Wednesday . What should be given on Thursday ... four options. The question probably has some data missing. Check it out.

8. A team is to be selected from the hockey players available from the circuit. The selection team would require atleast four people. There are three coaches A,B,C and three selectors D,E,F available. But there schedule do not match . A cannot come if D is selected. If C is selected F should also be selected. If E is selected B should not be selected. What is the team?


మోనార్క్ ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ప్రై.లి.
వారి
మోనార్క్ సర్టిఫైడ్ ట్విస్టర్ ట్రైనింగ్ కోర్సు
ఫిబ్రవరి 26 నుండి మార్చి 4వ తారీఖు వరకు



హైలైట్స్ :
7 రోజుల కోర్సు
ప్రతి వ్యక్తికి ఒక ట్విస్టర్‌పై శిక్షణ
100% ఉద్యోగం గ్యారంటీ
హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్
సులభంగా నేర్చుకోవచ్చు





మరిన్ని వివరాలకు సంప్రదించండి
హరి కంప్యూటర్ సెంటర్
1-4-192, కళాసిగూడ, రామాలక్ష్మమ్మ గుడి ఎదురుగా, పివర్సా & స్వప్నలోక్ కాంప్లెక్స్ వెనుక,
సికింద్రాబాదు - 500 003. ఫోన్: 040-27816442, 9849099125, 93947 16442

16-2-09 లోపల
మీ సీటు రిజర్వు
చేసుకోండి

MONARCH

www.monarchinnovative.com


ASPI డ్రైవర్లు కరప్ట్ అయితే మన దగ్గర CD, DVD రైటర్లు ఉన్నా అవి విండోస్‌లో చూపించబడవు. వాటిని మళ్లీ వేసుకోవాలి.

క్లాస్‌రూమ్

### ఇంతవరకూ..

పేజ్‌మేకర్ 6.5 వెర్షన్‌లోని వివిధ ఆప్షన్ల గురించి తెలుసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఇటీవలి కాలంలో సరికొత్త సదుపాయాలతో కూడిన పేజ్‌మేకర్ వెర్షన్ 7ని చాలామంది ఉపయోగించడం ప్రారంభించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త వెర్షన్‌లో లభిస్తున్న సదుపాయాల గురించి ప్రచురిస్తున్నాం. రెగ్యులర్‌గా ఫాలో అవండి!




## Window మెనూలో ఉండే సదుపాయాలు..

పేజ్‌మేకర్‌లో లభించే Control Palette ద్వారా డాక్యుమెంట్‌ని ప్రిపేర్ చేసే సమయంలోనే ప్రత్యేకంగా Character Specifications ఇతర డైలాగ్‌బాక్స్‌లకు వెళ్లనవసరం లేకుండా ఫాంట్ సైజ్‌ని, ఫాంట్ స్టైల్‌ని నచ్చిన విధంగా మార్చుకోవడం గట్రా చేసుకోవచ్చు. ఈ క్రింది చిత్రంలోని విధంగా control palette లభిస్తుంది. ఇది స్క్రీన్‌పై చూపించబడకుండా దాచిపెట్టాలంటే




పేజ్‌మేకర్ Window మెనూలోకి వెళ్లి Hide Control Palette అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది. దీనికి బదులు కీబోర్డ్‌పై నుండి Ctrl+' కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించినా control palette చూపించబడుతూ, దాచిపెట్టబడుతూ మన అవసరానికి తగ్గట్లు మారుతుంటుంది.

## కలర్ పాలెట్‌ని దాచిపెట్టడం

పేజ్‌మేకర్ పబ్లికేషన్‌లో పనిచేసేటప్పుడు టెక్స్ట్‌కి, లైన్లకి, rectangle, round వంటి వివిధ షేప్‌లకూ, ఫ్రేమ్‌లకూ మనకు నచ్చిన రంగుని బోర్డర్‌గానూ, fill కలర్‌గానూ అప్లై చేసుకోవడానికి color palette ఉపయోగపడుతుంది. డీఫాల్ట్‌గా ఇది స్క్రీన్‌పై కన్పిస్తుంటుంది. ఒకవేళ మీరు బ్లాక్ అండ్ వైట్‌లో మాత్రమే పేజీలను రూపొందిస్తూ, రివర్స్ క్యారెక్టర్లు వంటివి పెద్దగా వాడనట్లయితే ఈ కలర్ పాలెట్‌తో పెద్దగా పని ఉండదు కాబట్టి దీన్ని దాచిపెట్టడం ద్వారా స్క్రీన్‌పై మరింత ఎక్కువ చోటుని పొందవచ్చు. Color paletteని దాచిపెట్టడానికి Window మెనూలో ఉండే **Hide Colors** అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది. లేదా Ctrl+J అనే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించినా కలర్ పాలెట్ మాయమవుతుంది. తిరిగి దాన్ని పొందాలంటే అదే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని మళ్లీ వాడితే అది స్క్రీన్‌పైకి వచ్చేస్తుంది.




## స్టైళ్ల పాలెట్..

వందలాది పేజీలు కలిగిన ఏదైనా పుస్తకాన్ని పేజ్‌మేకర్‌లో రూపొందించేటప్పుడు ఆ బుక్ మొత్తం ఛాప్టర్ హెడ్డింగులు ఏ ఫాంట్‌తో ఏ పాయింట్ సైజ్‌లో ఉండాలి, అలాగే




సబ్ హెడ్డింగులు, రన్నింగ్ మేటర్ ఎలా ఉండాలి వంటి సెట్టింగులను పేజ్‌మేకర్‌లో Type మెనూలో ఉండే Define styles అనే ఆప్షన్‌ని ఉపయోగించి ముందే స్పష్టించుకుంటూ ఉంటాం కదా. అలా మనం స్పష్టించుకున్న స్టైళ్లు ఎప్పటికప్పుడు సులభంగా ఎంచుకోవడానికి అనువుగా స్క్రీన్‌పై అందుబాటులో ఉండాలంటే Styles palette ఉపయోగపడుతుంది. ఒక రకంగా చెప్పాలంటే color palette, styles palette రెండూ ఒకే విండోలో రెండు వేర్వేరు టాబ్‌లుగా ఉంటాయి. ఈ Styles paletteని స్క్రీన్‌పై కన్పించకుండా మాయం చెయ్యాలనుకుంటే పేజ్‌మేకర్ Window మెనూలో ఉండే Hide Styles అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. Ctrl+B అనే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించి కూడా స్టైళ్లని స్క్రీన్‌పై నుండి దాచిపెట్టుకోవచ్చు. అవసరం అయినప్పుడు డిస్ప్లే చేసుకోవచ్చు.

## లేయర్ పాలెట్ విషయంలో..

పేజ్‌మేకర్‌లో పొందుపరచబడిన మరో ప్రయోజనకరమైన సదుపాయం layers. లేయర్లని ఉపయోగించడంపై కొద్దిపాటి అవగాహన ఉంటే పబ్లికేషన్‌లో అనేక లేయర్లుగా పలు ఎలిమెంట్లని పొందుపరిచి ఆకర్షణీయమైన పబ్లికేషన్లని రూపొందించుకోవచ్చు. మీరు లేయర్లని ఉపయోగించదలుచుకుంటే ముందు Window మెనూలో ఉండే Show Layers అనే ఆప్షన్‌ని ఉపయోగించి లేయర్స్ పాలెట్‌ని స్క్రీన్‌పై పొందాలి. Ctrl+8 అనే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించడం ద్వారా కూడా దీన్ని పొందవచ్చు. ఇప్పటికే ఈ పాలెట్ ఓపెన్ చెయ్యబడి స్క్రీన్‌పై అడ్డంగా ఉన్నట్లయితే ఇదే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించి దాన్ని క్లోజ్ చేసుకోవచ్చు. ఇకపోతే భారీ సంఖ్యలో పేజీలు కలిగిన బుక్‌ని రూపొందిస్తున్నప్పుడు ప్రతీ పేజీలోనూ ఒకే ప్రదేశంలో పేజీ నెంబర్, రచయిత పేరు, పుస్తకం పేరు




### Open File Location ఆప్షన్ కన్పించడం లేదా?

డెస్క్‌టాప్‌పై కొత్త షార్ట్‌కట్‌ని క్రియేట్ చెయ్యడానికి రైట్‌క్లిక్ చేసి New>Shortcut ఆప్షన్ ఎంచుకుని Shortcut టాబ్‌లోకి వెళ్తే Open File location అనే ఆప్షన్ మాయమైనట్లయితే ఓ చిన్న పరిష్కారముంది. Start>Run కమాండ్‌బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CLASSES_ROOT\lnkfile అనే కీలోకి వెళ్లండి. ఇప్పుడు కుడి చేతి వైపు మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి New>String Value అనే ఆప్షన్‌ని ఎంచుకుని దానికి IsShortcut అనే పేరుని ఇచ్చి కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేయండి. దీంతో open file location సమస్య ఆటోమేటిక్‌గా మాయమవుతుంది.

### కాంటెక్స్ట్ మెనూలో అనేక ఆప్షన్లు రావాలంటే — TIP

Windows Explorer context మెనూలో DOS Prompt Here, Convert Files, Command Line Options, Copy Path to Clipboard వంటి అనేక ఉపయుక్తమైన ఆప్షన్లు కావాలంటే http://computerera.co.in/short/context/ అనే లింకులో లభించే **QwikTulz** అనే టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని కాంటెక్స్ట్ మెనూలో మీరు ఏయే ఆప్షన్లు పొందుపరచాలనుకుంటున్నారో వాటిని ఎంచుకోండి. ఈ ప్రోగ్రామ్‌కి .Net Framework 2.0 ఉండాలి.

External USB హార్డ్‌డిస్కులు, పెన్ డ్రైవులను My Computer ఓపెన్ అయి ఉండగా, అవి సరిగా stop చెయ్యకుండా తొలగించకండి.

వగైరా సమాచారం పొందుపరచబడేలా, అలాగే పేజీలోని text ఒకే ప్రదేశం నుండి టైప్ చెయ్యడం ప్రారంభించబడేలా Left, Right master pageలను సృష్టించుకుంటూ ఉంటారు. ఈ మాస్టర్ పేజీలకు సంబంధించిన ఆప్షన్లు పేజీని రూపొందించే సమయంలో స్క్రీన్‌పై చూపించబడాలంటే పేజ్‌మేకర్ విండో మెనూలోకి వెళ్లి Show Master Pages అనే ఆప్షన్‌ని ఎంచుకోవలసి ఉంటుంది. లేదా Shift+Ctrl+8 అనే కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించినా ఈ పాలెట్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది. అలాగే హైపర్‌లింకులకు సంబంధించిన సెట్టింగులకు Window మెనూలో Show hyperlinks అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి పాలెట్ సెట్టింగులు పొందవచ్చు.



## Plug-in Palettes ఆప్షన్లు..

పేజ్‌మేకర్ Window మెనూలో plug-in palettes అనే మరో సబ్‌గ్రూప్ కన్పిస్తుంటుంది. ఇందులో Show Data Merge palette అనే ఆప్షన్‌ని టిక్ చేసినట్లయితే ఓ చిన్న పాలెట్ స్క్రీన్‌పై ప్రత్యక్షమై Select Data Source అనే ఆప్షన్ ద్వారా .txt, .csv ఫైళ్ల నుండి పేజ్‌మేకర్ ఫైల్‌లోకి సమాచారాన్ని ఇంపోర్ట్ చేసుకోవడానికి వీలుకల్పిస్తుంది. csv, txt ఫైళ్ల రూపంలో భారీసంఖ్యలో అడ్రస్‌లు వంటివి ఉన్నప్పుడు వాటిని పేజ్‌మేకర్ పబ్లికేషన్‌లో పొందుపరచవలసి వచ్చినప్పుడు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఇకపోతే పేజ్‌మేకర్‌లో వివిధ పనులను అతి సులువుగా చేసుకోవడానికి వీలుగా కొన్ని scripts పొందుపరచ బడి ఉంటాయి. ఆయా స్క్రిప్ట్‌ల వివరాలు చూడాలన్నా లేదా, ఆ స్క్రిప్ట్‌లను ఎడిట్ చెయ్యాలన్నా, కొత్త స్క్రిప్ట్‌లను పేజ్‌మేకర్‌లో ఇన్‌స్టాల్ చెయ్యాలన్నా పేజ్‌మేకర్ Window మెనూలో Plug-in Palettes అనే విభాగంలో ఉండే show scripts అనే ఆప్షన్‌ని ఉపయోగించవలసి ఉంటుంది.




## Picture Palette విషయంలో..

పేజ్‌మేకర్ 7లో సందర్భానుసారం మనం ఏవైనా బొమ్మలను పొందుపరుచుకోవడానికి వీలుగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌లో ఎలాగైతే clipart గ్యాలరీ లభిస్తుందో అదే విధంగా పేజ్‌మేకర్‌తో పాటే రెడీమేడ్‌గా కొన్ని పిక్చర్లు అందించబడుతున్నాయి. Window మెనూలో Plug-in Palettes అనే గ్రూప్‌లోకి వెళ్లి Show Picture Palette అనే ఆప్షన్‌ని క్లిక్ చేసిన వెంటనే ప్రక్క చిత్రంలోని విధంగా ఒక పాలెట్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది. ఇందులో అనేక కేటగిరీల క్రింద పలు రకాల బొమ్మలు, క్లిప్‌ఆర్ట్‌లు లభిస్తుంటాయి. కావాలంటే మనం కొత్తగా మన కంప్యూటర్ నుండి మరికొన్ని పిక్చర్లని ఈ పాలెట్‌లోకి జతచేసుకోవచ్చు. కొత్త కేటగిరీలను సృష్టించవచ్చు. Pictures Paletteలో Palette Options అనే ఆప్షన్‌ని ఉపయోగించి పాలెట్‌లో ఇమేజ్‌ల యొక్క థంబ్‌నెయిల్స్ ఏ సైజ్‌లో చూపించాలో సెట్ చేసుకోవచ్చు.




## Templatesని ఎంచుకోవడానికి పాలెట్

పేజ్‌మేకర్ ద్వారా పుస్తకాలు, అడ్వర్టైజ్‌మెంట్లు, విజిటింగ్ కార్డ్‌లు, సైన్ బోర్డ్‌లు వంటి అనేక రకాల ఆర్ట్‌వర్క్‌ని డిజైన్ చేసుకోవచ్చు. అయితే పేజ్‌మేకర్‌పై పెద్దగా అవగాహన లేనివారు ఇలాంటి క్లిష్టతరమైన ఆర్ట్‌వర్క్‌ని చేయడం కష్టం. దీన్ని దృష్టిలో ఉంచుకుని పేజ్‌మేకర్‌లో వివిధ సందర్భాలకు తగినట్లు టెంప్లేట్లు పొందుపరచబడి ఉన్నాయి. పేజ్‌మేకర్ Window మెనూలో Plug-in Palettes అనే విభాగంలోకి వెళ్లి **Show Template palette** అనే ఆప్షన్‌ని క్లిక్ చేసినట్లయితే పై చిత్రంలో విధంగా ఓ డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో కేటగిరీ విభాగంలో మనం ఏ రంగానికి తగ్గట్లు పేజ్‌మేకర్ పబ్లికేషన్‌ని రూపొందించబోతున్నామో ఆ విభాగాన్ని ఎంచుకుని ఆ క్రిందనే కన్పించే వివిధ రెడీమేడ్ టెంప్లేట్ల నుండి మనకు నచ్చిన టెంప్లేట్‌ని ఎంచుకుని Create Publication అనే ఆప్షన్‌ని క్లిక్ చేసినట్లయితే ఆ టెంప్లేట్ ఆధారంగా ఓ పబ్లికేషన్ ఫైల్ స్క్రీన్‌పై ఓపెన్ చెయ్యబడుతుంది. దాన్ని మనకు నచ్చిన విధంగా మోడిఫై చేసుకుని డిజైన్ చేసుకోవచ్చు. అలాగే పేజ్‌మేకర్‌ని ఓపెన్ చేసిన ప్రతీసారీ ఈ Templates డైలాగ్‌బాక్స్ చూపించబడేలా ఏర్పాటు చేసుకోవచ్చు. మరింత సమాచారంతో మళ్లీ కలుద్దాం. ●




## భారీ మొత్తంలో ఇమేజ్‌లను రీసైజ్ చెయ్యడానికి

డిజిటల్ కెమెరాల ద్వారా షూట్ చేసుకున్న ఇమేజ్‌లు మనం ఎటూ ఎక్కువ క్వాలిటీని సెట్ చేసి పెట్టుకుంటాం కాబట్టి సగటున ఒక్కో ఇమేజ్ ఎక్కువ రిజల్యూషన్ కలిగి ఉంటుంది. వాటిని ఉన్నవి ఉన్నట్లు నెట్‌లో మన వెబ్‌ఆల్బమ్స్‌లోకి అప్‌లోడ్ చేసుకోవడానికి చాలా శ్రమపడవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో వందల సంఖ్యలో ఉన్న అనేక ఇమేజ్‌లను Height, Width, Resolution వంటి ప్రాపర్టీల ఆధారంగా మనకు నచ్చిన సైజ్‌కి రీసైజ్ చేసుకోవడానికి http://www.mariussoft.com/Products.aspx అనే లింకులో లభించే **Bulk Image Resizer** అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.

## ఈ నెల తెలుగు పదం

http://telugupadam.org అనే వెబ్‌సైట్‌లో వివిధ ఆంగ్లపదాలకు సమానార్థాలు గల తెలుగు పదాలను ఆవిష్కరిస్తూ తెలుగు భాషకు సేవ చేయడం జరుగుతోంది. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీనెలా ఓ తెలుగు పదాన్ని ఇక్కడ మీకు పరిచయం చేయడం జరుగుతుంది.

**Extension పొడగింత**

వెబ్‌పేజీల్లో జావా స్క్రిప్ట్ ఆబ్జెక్టులను రైట్ క్లిక్ చెయ్యడానికి వీలుపడదు. నేరుగా దానిపై క్లిక్ చేస్తే వేరే విండోలో ఓపెన్ అవుతుంది.

# స్మార్ట్ థింగ్స్

**చిట్టి చిట్కాలను వివరంగా తెలిపే విశిష్ట శీర్షిక**

## Vistaలో ఒకటి కంటే ఎక్కువ clocks రావాలంటే

Windows Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లో సిస్టమ్ ట్రేలో టైమ్ ప్రదేశం వద్ద క్లిక్ చేసినప్పుడు మనం విండోస్ ఇన్‌స్టలేషన్ సమయంలో ఎంచుకున్న time zone ప్రకారం local time ఓ clock రూపంలో చూపించబడుతూ ఉంటుంది. ఈ clock ప్రదేశంలో ఇతర time zonesకి చెందిన మరో రెండు అదనపు




క్లాక్‌లు (గరిష్ఠంగా మూడు అమర్చుకోవచ్చు) చూపించబడాలంటే system trayలో రైట్‌క్లిక్ చేసి Adjust Date and Time అనే ఆప్షన్‌ని ఎంపిక చేసి తర్వాత వచ్చే డైలాగ్‌బాక్స్‌లో Additional Clocks అనే టాబ్‌లోకి వెళ్లి Show this clock అనే ఆప్షన్‌ని టిక్ చేసి మనకు వేరే ఏ టైమ్ జోన్‌కి చెందిన క్లాక్‌లు కూడా చూపించబడాలో ఆ టైమ్‌జోన్ ఎంచుకుంటే సరిపోతుంది.

## వెబ్‌పేజీలోని textని మెయిల్ చేయడం

Internet Explorerలో ఏవైనా పేజీలను చూసేటప్పుడు ఆ పేజీలోని ఏదైనా సమాచారాన్ని ఎంచుకుని మెయిల్ ద్వారా ఇతరులకు పంపాలంటే **http://computerera.co.in/short/snipit/** అనే లింకులో లభించే SnipIt అనే




చిన్న Internet Explorer add-on ఉపయోగపడుతుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత IEలో కొంత సమాచారాన్ని సెలెక్ట్ చేసుకుని రైట్‌క్లిక్ చేసి Send Using Gmail, Hotmail, Yahoo, Outlook వంటి ఆప్షన్లని ఎంచుకోవడం ద్వారా ఆయా మెయిల్ సర్వీసుల ఆధారంగా మెయిల్స్‌ని పంపించుకోవడానికి వీలు కలుగుతుంది. 183KB పరిమాణం కలిగిన అతి చిన్న add-on ఇది.

## Java Updates పాతవి తీసేయాలంటే..?

మనం ఇంటర్నెట్‌లో జావా ఆధారిత వెబ్‌సైట్లని ఓపెన్ చేసేటప్పుడు లేదా మన సిస్టమ్‌లో జావా ఆధారంగా పనిచేసే సాఫ్ట్‌వేర్లని ఉపయోగించాలంటే Java Runtime Environment (JRE) ఇన్‌స్టాల్ చేయబడి ఉండాలి. JREకి




సంబంధించి అప్‌డేట్లు ఎప్పటికప్పుడు విడుదల అవుతుంటాయి. అలా విడుదలైనప్పుడల్లా మన సిస్టమ్ ట్రేలో Java Update Available అనే ఐకాన్ కన్పిస్తుంటుంది. సహజంగా ఆ ఐకాన్‌ని క్లిక్ చేసి మనం జావాని అప్‌డేట్ చేస్తుంటాం బాగానే ఉంది. అలా అప్‌డేట్ చేసిన తర్వాత అప్పటివరకూ ఉన్న పాత వెర్షన్లు మాత్రం అలాగే ఉంటాయి. దీంతో కేవలం JRE వేర్వేరు వెర్షన్ల కోసమే మన సిస్టమ్‌లో చాలా స్పేస్ వృధా అవుతుంటుంది. ఈ నేపధ్యంలో http://computerera.co.in/short/javara/ అనే లింకులో లభించే **JavaRa** అనే చిన్న టూల్ మనకు పనికొస్తుంది. దీన్ని డౌన్‌లోడ్ చేసి రన్‌చేశాక Search For Updates అనే బటన్‌ని క్లిక్ చేసి జావా తాజా అప్‌డేట్లు ఏమైనా లభిస్తే ముందు అప్‌డేట్ చేసుకోండి. ఆ తర్వాత Remove Older Versions అనే బటన్‌ని క్లిక్ చేయడం ద్వారా ఇప్పటికే మన సిస్టమ్‌లో పేరుకుపోయిన పాత జావా వెర్షన్లని తొలగించుకోవచ్చు.

## పెన్ డ్రైవ్ కనెక్ట్ చేసి మర్చిపోయి వెళ్లకుండా..

ఆఫీసుల్లో కానీ, ఇంటర్నెట్ సెంటర్లలో కానీ పెన్‌డ్రైవ్‌ని సిస్టమ్‌కి కనెక్ట్ చేసి దాన్ని మర్చిపోయి సిస్టమ్ షట్‌డౌన్ చేసి వెళ్తుంటారు. ఇలా పెన్‌డ్రైవ్‌ని సిస్టమ్ నుండి తొలగించడం మర్చిపోయిన వారికి.. పెన్‌డ్రైవ్ ఇంకా సిస్టమ్‌కి కనెక్ట్ చేయబడే ఉందని గుర్తు చెయ్యడానికి పనికివచ్చే చిన్న ఉచిత టూలే **Reminder** అనేది. దీన్ని http://www.bgreco.net/reminder.php అనే వెబ్

## పాస్‌వర్డ్‌లన్నీ ఒకేచోట జాగ్రత్త పరుచుకోవడం

ఇమెయిల్ అడ్రస్ మొదలుకుని Orkut వంటి సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లు, ఇమేజ్ హోస్టింగ్ సైట్లు, ఫోరమ్‌లు తదితర వివిధ సైట్లలో లాగిన్ కావడానికి అనేక యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లను ఉపయోగించవలసి వస్తుంది. అతిముఖ్యమైన సైట్ యొక్క యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు మర్చిపోతే తిరిగి ఆ అకౌంట్‌ని యాక్సెస్ చెయ్యడానికి చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మనం వాడే అన్ని యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు ఒకేచోట జాగ్రత్తగా స్టోర్ చేసుకోవడానికి http://www.efficientpasswordmanager.com/ అనే లింకులో ఉండే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. బాగా పనికొస్తుందిది.

## ఫైర్‌ఫాక్స్‌లో బ్రౌజింగ్‌ని వేగం చెయ్యడానికి — TIP

Internet Explorer కన్నా Firefox 3 బ్రౌజర్ చాలా సురక్షితమైనదని తెలిసిందే. మామూలుగానే ఇతర బ్రౌజర్ల కన్నా అనేక అంశాలలో వేగంగా ఉండే Firefox బ్రౌజర్‌లోని అంతర్గత సెట్టింగులను మెరుగుపరచడం ద్వారా సైట్ల బ్రౌజింగ్ మరింత వేగం అయ్యేలా చెయ్యడానికి https://addons.mozilla.org/en-US/firefox/addon/9148 అనే లింకులో Fasterfox Lite అనే add-on లభిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత firefox మునుపటి కన్నా వేగంగా సైట్లని ఓపెన్ చేస్తుండడాన్ని గమనించవచ్చు.

**SIM కార్డులలో ఉండే సమాచారాన్ని, కాంటాక్ట్‌లను చదవడానికి SIM Card Readerలనబడే డివైజ్‌లు లభిస్తుంటాయి.**




సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సిస్టమ్‌ని షట్‌డౌన్, logoff చేసేటప్పుడు మాత్రమే కాకుండా ప్రతీ 15 నిముషాలకోసారి రిమైండర్ చూపించబడేలా కూడా మనం ఈ టూల్‌లో కాన్ఫిగర్ చేసుకోవచ్చు.

## System Trayలోని ప్రోగ్రాముల్ని గుర్తించడం

మన కంప్యూటర్లో భారీ సంఖ్యలో సాఫ్ట్‌వేర్లు ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉండి, అదీ కూడా వాటిలో ఎక్కువ అప్లికేషన్లు విండోస్ స్టార్టప్‌లో లోడ్ అవుతూ system trayలో చిన్న ఐకాన్లుగా చూపించబడుతున్నట్లయితే.. ఆ ఐకాన్లని చూడడం ద్వారా ఏ ఐకాన్ ఏ ప్రోగ్రామ్‌కి సంబంధించినదో గుర్తించడం కష్టంగా ఉంటుంది. ఈ నేపధ్యంలో ప్రస్తుతం systemtrayలో చూపించబడుతున్న ఐకాన్లు ఏ ప్రోగ్రామ్‌కి సంబంధించివో తెలుసుకోవాలంటే మౌస్‌ని ఆయా




ఐకాన్లపై కొద్దిసేపు ఉంచితే ఆయా ప్రోగ్రాముల పేర్లు చూపించబడతాయి. ఒకవేళ ప్రస్తుతం system trayలో ఉన్న అన్ని ఐకాన్ల ప్రోగ్రామ్ పేర్లని ఒక జాబితాగా పొందాలంటే http://tinyurl.com/systrayscan అనే లింకులో లభించే Windows System Tray Scan Utility అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని desktop మీదకు extract చేసుకుని, start>run>cmd ఆప్షన్ ద్వారా కమాండ్ ప్రాంప్ట్ వద్దకు వెళ్ళి desktop ఫోల్డర్‌లోకి మారి.. systrayscan cmd.exe అనే కమాండ్‌ని టైప్ చేస్తే పై చిత్రంలోని విధంగా సిస్టమ్ ట్రేలో రన్ అవుతున్న అన్ని ప్రోగ్రాముల వివరాలు చూపించబడతాయి.

## పేర్లతోనే ఉండే కష్టమైన పాస్‌వర్డ్‌లు పొందడానికి

sridhar, computerera, kumar వంటి పేర్లని పాస్‌వర్డ్‌లుగా ఉపయోగించడం శ్రేయస్కరం కాదని తెలిసిందే కదా! ఎవరైనా చాలా సులభంగా వాటిని పసిగట్టగలుగుతారు. అలాగని సంఖ్యలు, అక్షరాలు, ప్రత్యేక చిహ్నాలతో కూడిన కష్టమైన పాస్‌వర్డ్‌లను సెట్ చేసుకుందామంటే వాటిని మనం గుర్తుంచుకోవడం కష్టమని వెనుకాడుతుంటాం. ఈ నేపధ్యంలో మనకు బాగా గుర్తుండే పేర్లతోనే కొద్దిపాటి కష్టమైన పాస్‌వర్డ్‌లను సృష్టించిపెట్టడానికి ఇంటర్నెట్‌లో ఓ సైట్ లభిస్తోంది. **http://passwordbird.com/** అనే సైట్‌లోకి వెళ్ళి ఒక పేరుని, ఒక పదాన్ని, ఒక తేదీని పేర్కొంటే ఆ మూడు వివరాల ఆధారంగా వాటిని




అటూ ఇటూ మిక్స్ చేసి విభిన్నమైన పాస్‌వర్డ్‌ని ఈ సైట్ మనకు అందిస్తుంది. ఒకవేళ అది ఇచ్చిన పాస్‌వర్డ్ నచ్చకపోతే Click here and I will make a new one అనే లింకుని క్లిక్ చేస్తే మరో పాస్‌వర్డ్ ప్రత్యక్షమవుతుంది.

## Vista Stylesని మార్చడానికి సులువు మార్గం..

Windows Vistaలో aero glass వంటి వివిధ ఆకర్షణీయమైన ఎఫెక్టులకు ఇంటర్నెట్‌లో లభించే అనేక చక్కని స్టైళ్లని అప్లై చెయ్యాలంటే కొద్దిగా కష్టమైన వ్యవహారం. ముందుగా సిస్టమ్ ఫైళ్లని owership తీసుకుని ఆ తర్వాత మాత్రమే స్టైళ్లని అప్లై చెయ్యడానికి వీలుపడుతుంది. స్టైళ్లకు సంబంధించిన సిస్టమ్ ఫైళ్లని గుర్తించి వాటికి మన యూజర్ అకౌంట్‌కి ఓనర్‌షిప్ తీసుకోవడం అవగాహన లేని వారు http://computerera.co.in/short/vistaglazz/ అనే లింకులో లభించే **VistaGlazz** అనే టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ముందు Show the status of your system DLLs అనే బటన్‌ని క్లిక్ చేసి సిస్టమ్ ఫైళ్లని ప్యాచ్ చేసి కంప్యూటర్‌ని రీస్టార్ట్ చెయ్యండి. తర్వాత స్టైల్ ఫైల్‌ని ప్యాచ్ చేస్తే సరి. ఇక ఏ స్టైల్‌నైనా వేసుకోవచ్చు.





## రిజిస్ట్రీ టిప్స్ వీడియో సిడి మిస్ అవకండి

విండోస్ రిజిస్ట్రీలో చిన్న చిన్న మార్పులు చేయడం ద్వారా అద్భుతమైన ఫలితాలను పొందవచ్చున్నది చాలామందికి తెలిసిన విషయమే! అయితే రిజిస్ట్రీపై సరైన అవగాహన లేకపోవడం వల్ల, ఎలా ఎడిట్ చేయాలో తెలియక పోవడం వల్ల చాలామంది దాని జోలికి వెళ్లరు. ఈ నేపధ్యంలో మొట్టమొదటి సారి తెలుగులో నాలుగున్నర గంటలకు పైగా ఆడియో వివరణతో కూడిన వీడియో గల సిడిని మీ అభిమాన పత్రిక 'కంప్యూటర్ ఎరా' విడుదల చేసింది. నూటికి నూరుశాతం ప్రాక్టికల్‌గా నేరుగా మీరు వీడియో చూస్తూ ఎడిట్ చేసుకోగలిగేలా ఎంతో వివరణాత్మకంగా రూపొందించిన ఈ వీడియో సిడి ధర రూ. 300/-. ఈ సిడి కావలసిన వారు క్రింది చిరునామాకు ఆ మొత్తాన్ని మనియార్డర్ (ఎం.ఓ) ద్వారా పంపి కొరియర్‌లో సిడిని పొందగలరు. N. Sridhar, Flat No:303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad. Ph: **9000239948**. మేగజైన్ ప్రిపరేషన్‌లో బిజీగా ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది.


**Firefoxలో ఓపెన్ అయిన అన్ని టాబ్‌లూ ఒకేసారి రీలోడ్ చెయ్యబడాలంటే ఒక టాబ్‌పై రైట్ క్లిక్ చేసి Reload All అనేది కొట్టాలి.**

# FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్

# APPSC Jr.LECTURERS BOOKS




**Rs. 349/-**




**Rs.69/-**




**Rs.449/-**




**Rs.139/-**

**విజేతకాంపిటీషన్స్**

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా క్రింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399

M. Ruthvik

# ఫొటోషాప్ ఏక్షన్లు, స్క్రిప్టులు



ఫొటోషాప్ సాఫ్ట్‌వేర్‌పై ఎక్కువగా పనిచేసే నిపుణులకు వారి పనిని మరింత సులభతరం చెయ్యడానికి ఉపయోగపడేవే actions, scripts అనేవి. ఏదైనా ఇమేజ్‌ని Web కోసం సేవ్ చెయ్యడం కావచ్చు, ఒక కలర్ ఫొటోను బ్లాక్ అండ్ వైట్‌గా మార్చడం కావచ్చు.. అనేక స్టెప్‌లతో కూడిన పనుల్ని వాటిని actionగా రికార్డ్ చెయ్యడం ద్వారా మరోమారు అదే పని చెయ్యవలసి వచ్చినప్పుడు ఒకే క్లిక్‌తో పూర్తయ్యేలా చేయవచ్చు.

## Actionsని వాడడం ఇలా..

ఫొటోషాప్‌లో F9 అనే ఫంక్షన్ కీని ప్రెస్ చేయడం ద్వారా కానీ, Window మెనూలో ఉండే Show Actions అనే ఆప్షన్‌ని క్లిక్ చేయడం ద్వారా కానీ స్క్రీన్‌పై Action palette ప్రత్యక్షమవుతుంది. అందులో ఫోల్డర్ ఆకారంలో ఉండే బటన్‌ని క్లిక్ చేసి ముందు మనం క్రియేట్ చెయ్యబోయే actionకి ఒక setని సృష్టించుకోవాలి. క్రింది చిత్రంలో SRIDHAR అనే పేరిట ఓ setని క్రియేట్ చేయడం జరిగింది. ఆ తర్వాత చేతి బొమ్మవద్ద ఉన్న New Action అనే బటన్‌ని క్లిక్ చేసి ఆ కొత్త action పేరు, అది ఏ సెట్‌లో స్టోర్ చెయ్యబడాలో ఎంచుకుని, ఆ క్రిందనే కావలసిన Functionకీతో ఆ actionకి కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఎంచుకుని Record అనే బటన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు మీరు ఒక ఇమేజ్‌పై ఎలాంటి రిపీటెడ్ పనులు చేస్తూ వాటిని actionగా రికార్డ్ చెయ్యదలుచుకున్నారో వాటిని ఒకదాని తర్వాత ఒకటి చేయండి. ఇక్కడ నేను record బటన్ ప్రెస్ చేసిన తర్వాత ఇప్పటికే ఓపెన్ చెయ్యబడి ఉన్న ఇమేజ్‌ని Image>Adjustments మెనూ ద్వారా Desaturate చేసిన తర్వాత image sizeని 8.4cm widthకి, 300 pixels/inch resolutionకి సెట్ చేసి రికార్డ్ అవుతున్న actionని stop చేశాను. ఇప్పుడు నేను వేరే ఇమేజ్‌ని ఓపెన్ చేసి ఇంతకుముందు నేను రికార్డ్ చేసిన Action 1 అనే దాన్ని ప్లే చేస్తే క్షణాల్లో ఆ desaturate, image size మార్పులు వాటంతట అవే చేయబడతాయి. మనం ఒకటికి పదిసార్లు చేయవలసిన పనుల్ని ఇలా actionsగా రికార్డ్ చేసి పెట్టుకోవడం శ్రేయస్కరం. ఇంటర్నెట్‌లో http://computerera.co.in/short/actions1/, http://computerera.co.in/short/actions2, http://computerera.co.in/short/actions3 తదితర లింకులలో అనేక రెడీమేడ్ actions లభిస్తూ ఉంటాయి. వాటిని ఎంచక్కా వాడుకోవచ్చు.







## Scripts ఇంకా శక్తివంతం

ఫొటోషాప్‌లో actionsనే ఇంత ప్రయోజనకరంగా ఉంటే ఇక scripts పవర్ తెలిస్తే ఇక వాటిని వాడకుండా ఉండలేరు. Scriptsల ప్రవేశం ఫొటోషాప్ 7 వెర్షన్ నుండి మొదలైంది. అయితే ఫొటోషాప్ 7లో scripts అనేది ఒక ఆప్షనల్ ప్లగ్-ఇన్ మాత్రమే. ఫొటోషాప్ CS, CS2, CS3, CS4లలో క్రమేపీ scriptingకి మరింత శక్తియుక్తులు సమకూర్చడం జరిగింది. ఇప్పటికీ కొంతమందికి ఫొటోషాప్‌లో scripts వాడవచ్చన్న విషయమే తెలియదు. Actions కన్నా scripts ఎలా శక్తివంతమైనవి అన్న సందేహం మీకు రావచ్చు. ఒక చిన్న ఉదాహరణ తీసుకుందాం. ఫొటోషాప్‌లో ఒక పలు లేయర్లు ఉన్న ఇమేజ్‌లో ఒక layerని ఎనేబుల్ లేదా డిసేబుల్ చెయ్యడానికి మనం actionని రాయవచ్చు. అవసరం అయినప్పుడు మనమే స్వయంగా ఆ actionని ప్లే చెయ్యాలి. సందర్భాన్ని బట్టి ఆ action దానంతట అదే ప్లే అయ్యే అవకాశమే లేదు. అదే scriptల విషయానికి వస్తే ఒక నిర్దిష్టమైన కండిషన్‌ని పేర్కొని ఆ కండిషన్ ఓకే అయినప్పుడు దానంతట అదే ఆ script రన్ అయ్యేలా తద్వారా ఆ లేయర్ కండిషన్‌కి తగ్గట్లు on లేదా off చెయ్యబడేటట్లు సెట్ చేయవచ్చు. Actionsకీ scriptలకూ ఉన్న మరో వ్యత్యాసం ఫొటోషాప్‌లో రికార్డ్ చేయబడిన actions కేవలం ఫొటోషాప్‌లో ఉన్న కమాండ్లని ఎగ్జిక్యూట్ చెయ్యడానికి మాత్రమే ఉపయోగపడతాయి. అదే scripts విషయానికి వస్తే ఒక script Photoshop Creative Suite ప్యాకేజీలో భాగమై ఉన్న ఇతర అప్లికేషన్లలోకి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం చెయ్యగలుగుతాయి. ఉదా.కు.. Adobe Illustrator CS3లో ఒక ప్రొసీజర్‌ని రన్ చేసి తద్వారా వచ్చిన ఫలితాన్ని Photoshop CS3లోకి పంపించగలిగేలా మనం ఒక scriptని వాడవచ్చు.



3D Cube అనే action వాడిన తర్వాత

## Actions, Scripts ఎలా ఇన్‌స్టాల్ చేయాలి?

ఇంటర్నెట్ ద్వారా ఇతర మార్గాల ద్వారా మనం పొందిన actionsని Photoshop ఫోల్డర్‌లో ఉండే Presets>photoshop actions అనే ఫోల్డర్‌లోకి కాపీ చేయాలి. అలాగే scriptల విషయంలో photoshop CS2/CS3\Presets\scripts అనే ఫోల్డర్‌లోకి కాపీ చెయ్యాలి. ఇలా కాపీ చేసిన తర్వాత ఫొటోషాప్‌ని రీస్టార్ట్ చేస్తే File>Scripts అనే సబ్ మెనూలో ఆయా scripts వచ్చి చేరతాయి. ఓసారి మీరూ ఈ actions, scriptsపై ప్రయోగాలు చేయండి.

మనం కొనే లాప్‌టాప్‌లలో తక్కువ RAM ఉండడం వల్లనే Vista స్లో అవుతోంది. ఎక్కువ RAM వేసుకుంటే స్పీడ్‌గా ఉంటుంది.




# కంప్యూటర్ అకౌంటింగ్ vs ప్రాక్టికల్ అకౌంటింగ్

డి.వి.ప్రకాష్ (డైరెక్టర్), IPA. Ph:9000904119

**అ**కౌంట్స్ రంగం పూర్తిగా కంప్యూటరీకరించబడిన ప్రస్తుత తరుణంలో కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ సిస్టమ్‌కి అలవాటుపడిన వారికి అకౌంట్స్ రంగం గురించి సూక్ష్మాలను, ఆసక్తికరమైన అంశాలను హైదరాబాద్‌లోని 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రాక్టికల్ అకౌంటెన్సీ' డైరెక్టర్ ప్రకాష్ గారు గత రెండు సంచికల నుండి ఈ కాలమ్ ద్వారా చెబుతున్నారు.

గత సంచిక తర్వాత..

చాలామంది డాక్టర్ ఫీజు వీలైనప్పుడు చెల్లిస్తుంటారు. అందుకే ప్రొఫెషనల్స్ అకౌంట్స్‌ని ఇంతకుముందు మనం చెప్పుకున్న 'Merchantile method of accounting'లో నిర్వహించలేరు. అందుకే వీరు cash basisలో అకౌంట్స్‌ని మెయింటైన్ చేస్తారు. అంటే వీరు వీరు income మరియు expenditure నగదు చేతికి అందినప్పుడే accountsలోకి తీసుకుంటారు. గత సంవత్సరం (2008)లో రావలసిన fees ఈ సంవత్సరం (2009)లో చేతికి అందితే, అప్పుడు దానిని 2009 అకౌంట్స్‌లోనే చూపిస్తారు. అంటే ఇది merchantile method of accountingకి భిన్నంగా ఉంటుంది. ఇలాంటి లావాదేవీలు మనకు ఎక్కువగా సర్వీస్ రంగం, ప్రొఫెషనల్స్‌లో కనిపిస్తూ ఉంటాయి. అందువల్ల ప్రొఫెషనల్స్ Cash basis of accountingని అవలంభిస్తారు. ఒక కంప్యూటర్ అకౌంటెంట్ వీటిని క్షుణ్ణంగా పాటించాలి. లేకుంటే, లాభనష్టాలు సక్రమంగా చూపించలేము.

## హైబ్రిడ్ లేదా మిశ్రమ పద్ధతి:

Hybrid లేదా mixed మెథడ్ అనేది మరో అకౌంటింగ్ పద్ధతి. ఇది చాలా అరుదుగా కన్పిస్తుంది. కొన్ని తప్పని పరిస్థితుల్లో కొన్ని లావాదేవీలను cash basisలోనూ, కొన్ని లావాదేవీలను merchantile methodలోనూ account చెయ్యవలసి వస్తుంది. దీనినే mixed లేదా hybrid method అంటారు. ఇలా చూపించవలసి వచ్చినప్పుడు ఎలాంటి పరిస్థితుల్లో ఇలా చేయాల్సి వచ్చింది మరియు వాటికి తగిన proofs (కారణాలు) చూపించాల్సి వస్తుంది.

## బుక్‌కీపింగ్, అకౌంటెన్సీ.. రెండూ ఒకటేనా?

కంప్యూటర్ అకౌంటెంట్‌గా మనకు అకౌంట్స్ పదజాలం మీద ఒక స్పష్టమైన/నిర్దిష్టమైన అవగాహన ఉండాలి. చాలామంది B.Com పట్టభద్రులు కంపెనీలలో కంప్యూటర్ల అకౌంట్స్, వోచర్లు, బిల్లులు, డాక్యుమెంట్లు ఎంటర్ చేస్తుంటారు. అంటే ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా లేక కంప్యూటర్ ఆపరేటర్‌గా ఎంటర్ చేస్తారు. వీరికి balance sheet, profit and loss account, ఇతర ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లకు సంబంధించిన పరిజ్ఞానం ఉండదు. నిజానికి వీరు book keepingకి సంబంధించిన information ఫీడ్ చేస్తున్నారు. వీరి బాధ్యత కంపెనీ లావాదేవీలను కంప్యూటర్లో ఫీడ్ చెయ్యడం. మరియు దీనికి సంబంధించిన checking statement రూపొందించడం. దీనినే trial balance అని చెప్పుకుంటాం. ఇదివరకు manual accountingలో అసిస్టెంట్ అకౌంటెంట్స్ books నిర్వహించేవారు. ఆ అకౌంట్స్ బుక్స్ ఆధారంగా చివరకు trial balance తయారు చేసేవారు. Trial balanceలోని రెండు కాలమ్స్ (debit, credit) tally అయిందంటే అప్పుడు booksలోని అన్ని ఎంట్రీలు కరెక్ట్‌గా ఎంటర్ చెయ్యబడ్డాయి అన్నమాట. దీనినే book keeping అంటాం. ఇప్పుడు కంప్యూటర్ ఆపరేటర్స్ కూడా దీన్ని కంప్యూటర్ల మీద నిర్వహిస్తున్నారు.

## మరి అకౌంటెన్సీ అంటే ఏమిటి..?

Book keeping తర్వాత లేదా trial balance తయారు చేసిన తర్వాత అకౌంటెన్సీ వస్తుంది. Trial balanceలో కన్పించే అన్ని అకౌంట్స్‌తో profit and loss account, balance sheet, fund flow statements, MIS report వగైరాని రూపొందిస్తారు. వీటి బాధ్యత ఎక్కువగా సీనియర్ అకౌంటెంట్ల మీద లేదా ఛార్టెడ్ అకౌంటెంట్ల మీద ఉంటుంది. వీరు కంపెనీ board of directorsకి, టాక్స్ డిపార్ట్‌మెంట్‌కి, కంపెనీ షేర్‌హోల్డర్స్ అందరికీ పైన accounts ద్వారా తెలియజేస్తారు. పూర్తి సమాచారంతో అన్ని ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేస్తారు. దీనినే మనం అకౌంటెన్సీ అంటాం. ఒక కంప్యూటర్ అకౌంటెంట్‌గా అన్ని జాగ్రత్తలు చూసుకోవాలి. అప్పుడే మనం సక్రమమైన అకౌంట్స్ చూపించగలం.

## సోల్ ప్రొప్రయిటర్, లిమిటెడ్ కంపెనీ అకౌంట్స్‌లో తేడా..

చాలామందికి వచ్చే సందేహం ఏమిటంటే ప్రొప్రయిటరీ పార్ట్‌నర్‌షిప్ సంస్థలు, మరియు పెద్ద లిమిటెడ్ కంపెనీల అకౌంట్స్ ఒకలాగానే మెయింటైన్ చెయ్యాలా లేక వ్యత్యాసం ఉంటుందా.. అన్నది! ప్రస్తుతం కంప్యూటర్ అకౌంటింగ్ సిస్టమ్ ద్వారా ప్రతి ఒక్కరూ అంటే చిన్న ప్రొప్రయిటర్/పార్ట్‌నర్‌షిప్ మరియు లిమిటెడ్ కంపెనీలు ఒకటే విధానంగా మెయింటైన్ చెయ్యాలి. అంటే అందరూ వోచర్లు, సపోర్టింగ్ డాక్యుమెంట్లు, బిల్స్, డెబిట్/క్రెడిట్ నోట్‌లు తప్పకుండా మెయింటైన్ చెయ్యాలి. ఇవి అన్నీ సాఫ్ట్‌వేర్‌లోనే అమర్చబడి ఉంటాయి. ఇదివరకూ manual accountingలో చిన్న వ్యాపారస్థులు వోచర్లు, డెబిట్/క్రెడిట్ నోట్లు, purchase vouchers అన్నీ మెయింటైన్ చేసేవారు కాదు. చెల్లింపు మరియు రాబడుల బిల్లులు చూసి అకౌంట్స్‌ని అకౌంట్స్‌లో చూపించేవారు. అంటే పూర్తి జాగ్రత్తలు మరియు సరైన డాక్యుమెంటేషన్ చూపించేవారు కాదు. దీనికి కారణాలు కూడా వీరికి income, sales tax క్రింద కొద్దిగా రాయితీలు లభించేవి. ప్రభుత్వం కూడా వీరికి అకౌంట్స్ నిర్వహణలో మినహాయింపులు కూడా కల్పించింది. ఇప్పటికీ చిన్న వ్యాపారస్థులకు కొన్ని మినహాయింపులు లభించినప్పటికీ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ప్రకారం తగిన జాగ్రత్తలు తీసుకోక తప్పదు. కంప్యూటర్ ఆటోమేటిక్‌గా తనంతట తానే తనిఖీ చేసుకుంటుంది. చిన్న సంస్థలకు మరియు పెద్ద లిమిటెడ్ కంపెనీలకు ఒకటే అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ వాడతారు. కావున ఇప్పుడు ప్రతి ఒక్క సంస్థ చిన్నది అయినా పెద్దది అయినా అకౌంట్స్ ఒక విధానంగానే నిర్వహించవలసి ఉంటుంది.

## ఆన్‌లైన్ స్టోరేజ్ సైట్ల విషయంలో జాగ్రత్తలు

ఇటీవలి కాలంలో ఫైళ్లని, ఫొటోలను, వీడియోలను ఆన్‌లైన్‌లో స్టోర్ చేసుకోవడానికి వీలుగా అనేక ఉచిత స్టోరేజ్ సైట్లు అందుబాటులోకి వస్తున్నాయి. ఒక్కో సర్వీస్ ఇతర వాటితో పోటాపోటీగా GBల కొద్దీ స్టోరేజ్‌ని ఉచితంగా అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో చాలామంది తమ వద్ద ఉన్న విలువైన ఫైళ్లని నెట్‌లోకి అప్‌లోడ్ చేసి పూర్తిగా వాటిపై ఆధారపడుతున్నారు. ఇది అంత మంచి పద్ధతి కాదు. ఏ సర్వీస్ ఎప్పుడు మూతపడుతుందో చెప్పలేం. మీకు అత్యంత ముఖ్యమైన ఫైళ్లని ఇలా ఆన్‌లైన్ స్టోరేజ్ సైట్లపై ఆధారపడి మీ సిస్టమ్‌లో తొలగించుకోవడం కన్నా వాటిని సిడి/డివిడిల్లో రాసిపెట్టుకోండి.

మీ మదర్‌బోర్డ్, ప్రాసెసర్ 64-bitని సపోర్ట్ చెయ్యకపోతే మీ కంప్యూటర్లో 64-bit ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఇన్‌స్టాల్ చెయ్యలేరు.




# బ్లాగింగ్



నల్లమోతు శ్రీధర్

దారి కానరాక తడుముకుంటూ దారినపోయే ముసలమ్మని ఓ క్షణం పరికించి చూస్తే ఏదో తెలియని బాధ మనసుని మెలిపెట్టవచ్చు. క్షణాల్లో ఆ భావనని మనసులో సమాధి చేసి వేరే పనిలో పడిపోతుంటాం. కానీ ఆ దృశ్యం మాత్రం మనో:ఫలకంపై స్థిరంగా ముద్రించుకుపోతుంది. కల్మషం ఎరుగని పిల్లల చేష్టలు మొదలుకుని జీవితంలో ఎన్నో చిన్న చిన్న కోణాలు మనల్ని కొద్దిసేపు ఆలోచింపజేసి కొన్ని ముద్రలుగా మనసులో మరుగునపడిపోతుంటాయి. అలాంటి పార్శ్వాలను కొందరు డైరీల్లో రాసుకుని మనసు ఊసులకు అక్షరరూపం అందిస్తుంటారు. అనుభూతుల్ని, అనుభవాల్ని మనసులో దాచేస్తే కొన్నాళ్లకు హృదయస్పందన మూసుకుపోతుంది. అదే వాటిని అక్షరాల్లోకో, మాటల్లోకి ఒలికించి నలుగురితో పంచుకుంటే ఆనందకరమైనవైతే రెట్టింపవుతాయి, బాధాకరమైనవైతే ఊరట లభిస్తుంది. టెక్నాలజీ పరంగా గత కొన్నేళ్లుగా బ్లాగులు ఎందరి మనసులకో అద్దాలుగా నిలుస్తూ వారి ఆనందాలను, అసంతృప్తులను, అభిప్రాయాలను, విచారాలను ప్రపంచంతో పంచిపెడుతూ వారికి ఊరట ఇస్తున్నాయి. బ్లాగింగ్ అనేది చక్కని వ్యాపకం. ఈ నేపథ్యంలో అస్సలు బ్లాగు ఎలా క్రియేట్ చేసుకోవాలి, అందులో వివిధ సాంకేతికపరమైన అంశాలు ఎలా పొందుపరచాలి, బ్లాగర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి పలు అంశాలను వివరించడానికి ఈ ప్రత్యేక వ్యాసాన్ని అందిస్తున్నాం.

Camcorderలతో వీడియోలు షూట్ చేసేటప్పుడు ఎక్కువ జూమ్ చేసే కొద్దీ ఇమేజ్ shake అవుతూ వస్తుంది. ట్రైపాడ్ వాడాలి.

## మీ ఆలోచనలకు అక్షరరూపం..

ఇటీవలి కాలంలో 'బ్లాగు' అనే పదం ఇంటర్నెట్ వినియోగదారుల నోళ్లలో బాగా నానుతోంది. Weblog అనే పదం యొక్క సంక్షిప్తరూపమే blog. ఎవరికి వారు తమ ఆలోచనలు, జ్ఞాపకాలు, అనుభూతులు, వివిధ సామాజిక, రాజకీయ అంశాల గురించి తమ స్పందన.. వంటి ఏ అంశం గురించైనా స్వేచ్ఛగా ఇంటర్నెట్‌లో పొందుపరుచుకుని పదిమందితో పంచుకోవడానికి తగిన వేదికే blog. గతంలో "మన గురించి నెట్‌లో రాసుకోవాలంటే ఒక domain name (వెబ్‌సైట్ పేరు) కొనుక్కుని, hosting space కొనుక్కుని సైట్‌ని నిర్వహించవలసి ఉంటుంది.. ఇంకా వేరే మార్గమేమీ లేదు" అనే అభిప్రాయం చాలామందిలో ఉండేది. అయితే కొన్నేళ్లుగా Google సంస్థకు చెందిన blogger, wordpress, webdunia, 'బ్లాగు' అనే తెలుగు సర్వీస్ వంటివెన్నో బ్లాగులు క్రియేట్ చేసుకోవాలనుకునే వారికి ఉచిత సర్వీసులు అందిస్తున్నాయి. ఒక కొత్త ఇమెయిల్ అకౌంట్ ఎంత సులభంగా create చేసుకోవచ్చో మీ స్వంత బ్లాగుని కూడా అంతే సులభంగా క్రియేట్ చేయొచ్చు.

## బ్లాగు క్రియేట్ చేసుకోవడం ఇలా..

blogger.com, wordpress.com వంటి సర్వీసులలో మీకు నచ్చిన దానిలో బ్లాగ్ క్రియేట్ చేసుకోవచ్చు. ఇతర సర్వీసుల కన్నా గూగుల్ సంస్థ అందిస్తున్న blogger సర్వీస్ వాడడానికి కొద్దిగా సులభంగా ఉండడం వల్ల ఎక్కువమంది ఈ సర్వీస్‌నే వాడుతున్నారు. సో మనమూ bloggerలో కొత్త బ్లాగ్ క్రియేట్ చేసుకోవడం ఎలాగో చూద్దాం. Bloggerలో కొత్త బ్లాగ్ ఓపెన్ చెయ్యాలంటే ముందుగా gmail.com సైట్‌లో జీమెయిల్ అకౌంట్ కలిగి ఉండాలి. ఇప్పటికే మీకు gmail ఐడి ఉంటే సరే. లేకపోతే ఒక జీమెయిల్ ఐడి క్రియేట్ చేసుకోండి.

**స్టెప్ 1:** www.blogger.com అనే సైట్‌ని ఓపెన్ చేయండి. క్రింది చిత్రంలో విధంగా మీ Gmail ID, పాస్‌వర్డ్‌లు టైప్ చేసి **Sign In** అనే బటన్‌ని క్లిక్ చే




యండి. వెంటనే ఈ క్రింది చిత్రంలోని విధంగా స్క్రీన్ వస్తుంది. ఇక్కడ ఓ విషయం. మీరు బ్లాగ్ మొదలెట్టాక మీ అసలు పేరుతో ఆర్టికల్స్ (బ్లాగ్ పరిభాషలో వీటిని పోస్టులు అంటారు) రాస్తారా లేక ఏదైనా కలం పేరుతో పోస్ట్‌లు రాస్తారా అన్నది నిర్ణయించుకుని మీరు వాడదలుచుకున్న పేరుని **Display Name** అనే బాక్స్‌లో ఇవ్వండి. ఆ తర్వాత I accept the Terms of




Service అనే ఆప్షన్‌ని టిక్ చేసి **Cotinue** అనే బటన్‌ని క్లిక్ చేయండి.

**స్టెప్ 2:** Name your blog అని తర్వాతి స్క్రీన్ క్రింది విధంగా వస్తుంది. మీ బ్లాగ్‌కి ఏ పేరు పెట్టాలనుకుంటున్నారో ఆ పేరుని Blog title అనే బాక్స్‌లో తెలుగులో గానీ, ఇంగ్లీషులో గానీ ఇవ్వండి. ఆ క్రిందనే Blog Address




## బ్లాగులో Navbarని తొలగించడం ఎలాగంటే..

ఇప్పటికే బ్లాగులు కలిగి ఉన్నవారు తమ బ్లాగుల్లో పై భాగంలో ఈ క్రింది చిత్రంలో విధంగా Navbar అనేది ఎబ్బెట్టుగా కనిపిస్తోందని భావించినట్లయితే మీ బ్లాగర్ dashboardలో layout క్లిక్ చేసి తర్వాత వచ్చే స్క్రీన్‌లో Edit HTML అనే ఆప్షన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు Edit Template అని కొంత codeతో కూడిన బాక్స్ వస్తుంది. అందులో ఈ క్రింది కోడ్‌ని తగిన ప్రదేశంలో కాపీ పేస్ట్ చెయ్యండి.

```
<style type="text/css">
#b-navbar {
 height:0px; visibility:hidden; display:none
}
</style>
```

అంతే మీ blogger బ్లాగ్ నుండి Navbar మాయమవుతుంది.




## Gmai Chatలో వీడియో ప్రివ్యూ

Gmailలోకి లాగిన్ అయిన తర్వాత ప్రక్కన ఫ్రెండ్స్‌లిస్ట్‌లో ఉన్న ఫ్రెండ్స్‌తో ఛాట్ చేసే సమయంలో వచ్చే చిన్న విండోలో ఇటీవల వెబ్‌కామ్ ద్వారా వీడియో ఛాట్‌ని చేసుకునే సదుపాయం కూడా గూగుల్ సంస్థ కల్పించింది కదా! ఇదే విధంగా ఈమధ్యే మరో కొత్త సదుపాయం పొందుపరిచింది. మీరు మీ ఫ్రెండ్‌తో ఛాట్ చేస్తుండగా వారు ఏదైనా Youtube వీడియో లింకు ఛాట్‌లో మీకు పంపిస్తే ఆ వీడియో యొక్క ప్రివ్యూ ఇమేజ్ ఆ వీడియోని ఓపెన్ చెయ్యకముందే మీ ఛాట్ విండోలో చూపించబడుతుంది. దీన్నిబట్టి ఆ వీడియోపై ఓ రఫ్ ఐడియా మనకు లభిస్తుంది.

## Macలో Codecs లేక అన్ని వీడియోలు ప్లే అ TIP

Apple Mac ఆపరేటింగ్ సిస్టమ్‌లోని Quick Time ప్లేయర్‌లో అన్ని రకాల వీడియో codecs లేక నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న వివిధ ఫార్మెట్లకు చెందిన వీడియోలు ప్లే అవవు. విండోస్‌లోనూ ఒక్కోసారి ఇదే మాదిరి సమస్య తలెత్తినప్పటికీ Klite Codec Pack అనే ఉచిత టూల్‌ని ఇన్‌స్టాల్ చేస్తే ఈ సమస్య పరిష్కరించబడుతుంది. Mac కోసం http://perian.org అనే సైట్‌లో **Perian** అనే codec pack ఇన్‌స్టాల్ చేసుకుంటే సరిపోతుంది.

**.Net Framework, JRE ఎప్పటికప్పుడు తాజా వెర్షన్లని ఇన్‌స్టాల్ చేసి ఉంచుకోవడం ఉత్తమం. అన్ని అప్లికేషన్లు రన్ అవుతాయి.**

అనే బాక్స్‌లో మీ బ్లాగ్‌కి ఏ URL (సైట్ అడ్రస్) కావాలనుకుంటున్నారో అది ఇవ్వండి. ఉదా.కు.. kavitalu అని ఇచ్చామనుకుందాం. వెంటనే ఆ క్రిందనే ఉండే Check availability అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి ఆ url ఇంతకుముందు ఎవరికీ కేటాయించబడకుండా ఖాళీగా ఉందా లేదా అన్నది చూపిస్తుంది. ఇలా check availabilityతో చూసుకుంటూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న మీకు సులభంగా గుర్తుండే పేరుని urlగా ఎంచుకోవాలి. Blog address అనేది ఇ-మెయిల్ అడ్రస్ అంత ముఖ్యమైనది. ఫలానా మెయిల్ ఐడికి నాకు మెయిల్ చెయ్యమని ఎలాగైతే చెప్తామో.. ఎవరికైనా మన బ్లాగ్‌ని చూడమని చెప్పవలసి వచ్చినప్పుడు ఇక్కడ మనం ఎంచుకునే blog addressని వారికి తెలియజేయవలసి ఉంటుంది. Blog addressకి ముందు http:// అనేది దానంతట అదే చేర్చబడుతుంది. అలాగే మన బ్లాగ్ అడ్రస్‌కి చివర్న .blogspot.com అనే తోక దానంతట అదే చేర్చబడుతుంది. ఇప్పుడు ఉదా. కు.. మీరు blog address ఫీల్డ్‌లో sridharkavitalu అని సెలెక్ట్ చేసుకున్నారనుకుందాం. ఇకపై మీ బ్లాగ్ అడ్రస్ ఇలా ఉంటుందన్నమాట.. **http://sridharkavitalu.blogspot.com** అని! దాన్ని మనం అందరికీ చెప్పుకోవాలి. బ్లాగ్ అడ్రస్ ఎంచుకున్నాక Continue అనే బటన్‌ని క్లిక్ చేయండి.

**స్టెప్ 3:** ఇప్పుడు Choose Template అనే స్క్రీన్ వస్తుంది. టెంప్లేట్ అంటే మీ బ్లాగుకి ఓ రూపం అన్నమాట. మీ బ్లాగ్‌ని ఓపెన్ చెయ్యగానే ఏ డిజైన్‌తో కన్పించాలన్నది ఇక్కడ మీకు నచ్చిన templateని ఎంచుకోవడం




ద్వారా నిర్ణయించుకోవచ్చు. పై చిత్రంలో విధంగా కన్పించే వివిధ templateలలో కావలసిన టెంప్లేట్ క్రింద టిక్ పెట్టి Continue అనే బటన్‌ని క్లిక్ చేయండి. దీంతో టెంప్లేట్ సెలెక్షన్ పూర్తయినట్లు! చివరిగా క్రింది చిత్రంలోని విధంగా




Your blog has been created. **Start BLOGGING** అనే స్క్రీన్ వస్తుంది. అంతే మీ బ్లాగ్ రెడీ అయిపోయినట్లే! వెంటనే మీ బ్లాగులో మొదటి పోస్ట్ ఏదైనా రాయదలుచుకుంటే Start blogging అనే బటన్‌ని క్లిక్ చేయండి. లేదా తర్వాత రాయాలనుకుంటే సింపుల్‌గా ఆ విండోని క్లోజ్ చేయండి.

## బ్లాగులో పోస్టులు ఇలా రాయాలి..

ఇప్పటికే మీరు మీ స్వంత బ్లాగ్‌ని క్రియేట్ చేసుకున్నారు కదా! ఇప్పుడు blogger.com ఓపెన్ చేసి మీ gmail id, passwordలతో లాగిన్ అవండి. అయ్యాక Dashboard అని ప్రక్క కాలమ్‌లోని చిత్రంలోని విధంగా ఓ స్క్రీన్ వస్తుంది. Dashboard అంటే మన బ్లాగ్‌కి సంబంధించిన అన్ని సెట్టింగులతో కూడిన ప్రధానమైన పేజీ అన్నమాట. అందులో New Post అనే బటన్‌ని క్లిక్ చేయండి. ఒకవేళ ఇప్పటికే మీరు గతంలో రాసిన పోస్ట్‌ల్లో ఏమైనా కొద్దిపాటి మార్పులు చేర్పులు చెయ్యాలంటే Edit Posts అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి మార్చదలుచుకున్న పోస్టులను ఎంచుకుని మేటర్ గానీ, ఫొటోలు కానీ మార్చుకోవచ్చు. New Post అనే ఆప్షన్‌ని క్లిక్ చేసిన వెంటనే తర్వాతి పేజీలోని చిత్రంలో విధంగా ఒక స్క్రీన్ వస్తుంది. అందులో Title అనే ప్రదేశం వద్ద మీరు ఇప్పుడు రాస్తున్న పోస్ట్‌కి ఏ పేరు పెట్టాలనుకుంటే దాన్ని టైప్ చేయండి. ఉ




## బ్లాగులో ఛాట్ విండో పెట్టుకోవడం

మీ బ్లాగుకి వచ్చేవారు ఒకరికొకరు ఛాట్ చేసుకోవడానికి వీలుగా క్రింది చిత్రంలో విధంగా ఒక chat విండో పొందుపరచవచ్చు. అదెలాగంటే http://chatroll.com/ అనే సైట్‌కి వెళ్లి అక్కడ వివరించిన ప్రకారం ఓ రెడీమేడ్ ఛాట్‌రూమ్‌ని క్రియేట్ చేసుకోండి. ఇప్పుడు మీ ఛాట్ విండోలోకి వెళ్లిన వెంటనే క్రింద embed అని కొంత కోడ్ ఉంటుంది. దాన్ని కాపీ చేసి క్లిప్‌బోర్డ్‌లో పెట్టుకోండి. ఇప్పుడు మీ blogger dashboardలో layout> Add a Gadget అనే ఆప్షన్ ఎంచుకుని ఆ తర్వాత వచ్చే లిస్ట్‌లో HTML/Java Script అనే ఆప్షన్‌ని క్లిక్ చేశాక ఓ పాపప్ బాక్స్ వస్తుంది.




ఆ బాక్స్‌లో Title వద్ద Chat అని ఇచ్చి క్రింది పెద్దబాక్స్‌లో ఇంతకుముందు మీరు కాపీ చేసిన html codeని పేస్ట్ చేసి Save కొట్టి, మళ్లీ layout స్క్రీన్‌లో పైన ఉండే Save అనే ఆప్షన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు View blog ఆప్షన్ ద్వారా చూస్తే కొత్తగా మీ బ్లాగ్‌లో ఛాట్ విండో వచ్చి కన్పిస్తుంది.

## తాజా ఫ్రీవేర్ వెర్షన్లని తెలియజేసే వెబ్‌సైట్

ఇంటర్నెట్‌లో వివిధ పనులకు ఉపయోగపడే అనేక ఫ్రీవేర్ సాఫ్ట్‌వేర్లు లభిస్తుంటాయి. కమర్షియల్ సాఫ్ట్‌వేర్ల మాదిరిగానే అవీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయబడుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రముఖ ఫ్రీవేర్ సాఫ్ట్‌వేర్లన్నింటి తాజా వెర్షన్ల వివరాలను అందించడానికి ఒక వెబ్‌సైట్ లభిస్తోంది. www.321.download.com/LastFreeware/index.html అనే పేజీలో ఈ వివరాలు లభిస్తుంటాయి. వివిధ రకాల ఫ్రీవేర్లు వాటి డౌన్‌లోడ్ లింకులు (mirror డౌన్‌లోడ్ సైట్లతో సహా), ఏయే OSలపై పనిచేస్తాయి వంటి వివరాలన్నీ ఈ సైట్‌లో లభిస్తుంటాయి.

## ఏయే సాఫ్ట్‌వేర్లు అప్‌డేట్ అయ్యాయన్నది.. TIP

మన కంప్యూటర్లో ఓ 20నో, 30నో సాఫ్ట్‌వేర్లు ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నాయనుకోండి. వాటిలో ప్రతిదానికీ అప్‌డేట్లు ఏమైనా లభిస్తున్నాయోమో విడిగా ఆయా సైట్ల నుండి వెదకడం కష్టం. https://addons.mozilla.org/en-US/firefox/addon/8899 అనే లింకులో లభించే Software Update Checker అనే firefox addonని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఇకపై దానంతట అదే మన సిస్టమ్‌లోని సాఫ్ట్‌వేర్లకు అప్‌డేట్లు లభిస్తే చూపిస్తుంటుంది.

వైరస్‌ల వంటివి ఫోన్లలోకి ప్రవేశించకుండా సెక్యూరిటీ సర్టిఫికెట్లను కట్టుదిట్టం చెయ్యడం వల్ల అనేక ఫోన్ సాఫ్ట్‌వేర్లు ఇన్‌స్టాల్ అవట్లేదు.

దా.కు.. "అమూల్యమైనది స్నేహం" అని నేను ఈ క్రింద ఓ Title ఇచ్చాను. టైటిల్ ఇచ్చాక క్రింది బాక్స్‌లో మనం రాయదలుచుకున్న మేటర్‌ని రాసుకుంటూ వెళ్లాలి. మొత్తం పోస్ట్ రాయడం పూర్తయ్యాక ఆ క్రిందనే కన్పించే




Publish Post అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఇప్పుడు మీరు రాసిన పోస్ట్ మీ బ్లాగులోకి వచ్చి చేరుతుంది. ఒకవేళ రాయడం ఇప్పుడు రాసినా.. సేవ్ చేసి పెట్టుకుని తర్వాత ఎప్పుడైనా పోస్ట్ చెయ్యాలంటే ప్రస్తుతం Save Now అనే ఆప్షన్ క్లిక్ చేస్తే ఆ పోస్ట్ Draftగా సేవ్ చెయ్యబడుతుంది. కొత్త పోస్ట్‌ని రాసేటప్పుడు font size, bold, italic, alignment, bullets వంటి అన్ని ఫార్మేటింగ్ సదుపాయాలు లభించడంతో పాటు Spell Checking తదితర ఆప్షన్లు కూడా లభిస్తుంటాయి. అలాగే పోస్ట్ రాసే సమయంలో మీ పోస్ట్‌లో ఏదైనా వెబ్‌సైట్ యొక్క లింక్‌ని పెట్టాలనుకుంటే ఏ మేటర్ వద్ద లింకు పొందుపరచాలో ఆ పదాన్ని ఎంచుకుని పైన కన్పించే link బటన్‌ని క్లిక్ చేస్తే Enter a URL అనే బాక్స్ వస్తుంది. అందులో లింకు ఇస్తే సరి.

## బ్లాగు పోస్టులో ఫొటోలు కూడా పెట్టాలంటే..

మీరు మీ ఫ్రెండ్స్‌తో ఏ ఊటీనో, అరకో టూర్‌కి వెళ్లి ఎంచక్కా ఫొటోలు తీసుకున్నారనుకుందాం. ఆ ఫొటోలు మీ బ్లాగ్ పోస్ట్‌లో పొందుపరిచి ఇతరులతో షేర్ చేసుకోవచ్చు కూడా! కొత్త బ్లాగ్ పోస్ట్‌ని చేసేటప్పుడు అనే ఐకాన్ ఒకటి కన్పిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే ఈ క్రింది చిత్రంలోని విధంగా ఓ పాపప్ విండో వస్తుంది. మీరు మీ బ్లాగు పోస్ట్‌లో పొందుపరచదలుచుకున్న ఇమేజ్ ఇప్పటికే మీ కంప్యూటర్లో ఉంటే Add an image from your computer అనే విభాగంలో browse అనే బటన్‌ని క్లిక్ చేసి ఆ ఫొటో ఎక్కడుందో




చూపించి I accept the Terms of Service అనే ఆప్షన్‌ని టిక్ చేసి Upload image అనే బటన్‌ని క్లిక్ చేయండి. దాంతో ఆ ఫొటో మీ బ్లాగు పోస్ట్‌లోకి వచ్చి చేరుతుంది. ఒకవేళ మీరు మీ పోస్ట్‌లో పెట్టదలుచుకున్న ఫొటో ఇప్పటికే వేరే imageshack, flickr వంటి ఇమేజ్ హోస్టింగ్ సైట్లలో అప్‌లోడ్ చెయ్యబడి ఆ ఇమేజ్ యొక్క డైరెక్ట్ లింకు మీవద్ద ఉంటే or add an image from the web అనే బాక్స్‌లో మీరు పొందుపరచదలుచుకున్న ఇమేజ్ యొక్క URLని ఎంటర్ చేసి Upload Image ఆప్షన్ క్లిక్ చేయాలి.

## తెలుగు సరిగ్గా కన్పించడం లేదా?

ఈమధ్య కాలంలో తెలుగు బ్లాగులు ఎక్కువయ్యాయి. నెట్‌లో మీరు ఏదైనా తెలుగు బ్లాగులను ఓపెన్ చేసినప్పుడు అక్షరాలు విడిపోయి గానీ, లేదా తెలుగు అక్షరాల స్థానంలో స్క్వేర్ బాక్స్‌లు గానీ వస్తున్నట్లయితే మీ కంప్యూటర్లో తెలుగు ఇంకా ఎనేబుల్ చెయ్యబడలేదని అర్థం చేసుకోవాలి. తెలుగు ఎనేబుల్ చేసుకోవడం చాలా సులభం. Start>ControlPanel>Regional Languages>Languages అనే విభాగంలో **Install files for complex scripts** అనే ఒక ఆప్షన్ కన్పిస్తుంది. దాన్ని టిక్ చేయండి. వెంటనే Windows XP Setup సిడిని సిడిరామ్ డ్రైవ్‌లో ఇన్సర్ట్ చేయమని కోరుతుంది. ఇన్సర్ట్ చేశాక ఆ సిడిలో నుండి కొన్ని ఫైళ్లు కాపీ అవుతాయి. చివరిగా మీ సిస్టమ్‌ని రీస్టార్ట్ చెయ్యమని చెప్తుంది. పిసిని రీస్టార్ట్ చేశాక అప్పటివరకూ విడిపోయి కన్పించిన తెలుగు అక్షరాలు సక్రమంగా కన్పిస్తాయి. ఒకవేళ మీవద్ద Win XP సెటప్ సిడి లేకపోతే http://computerera.co.in/short/icomplex/ అనే లింకు నుండి **IComplex** అనే 4MB ఉచిత టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని రన్ చేసి Install Complex Scripts అనే ఆప్షన్‌ని క్లిక్ చెయ్యండి. ఇన్‌స్టలేషన్ పూర్తయ్యాక రీస్టార్ట్ చెయ్యమని కోరుతుంది. పిసి రీస్టార్ట్ చేస్తే అప్పటివరకూ తెలుగు డిస్‌ప్లే విషయమై ఉన్న సమస్య తీరుతుంది.

## బ్లాగు పోస్టుల్లో వీడియోలు పెట్టడం

మీ బ్లాగులో రాసే పోస్టుల్లో మీ కంప్యూటర్లో ఉన్న వీడియోలూ పెట్టుకోవచ్చు. కొత్త పోస్ట్ రాసేటప్పుడు Add image ఐకాన్ మాదిరిగానే Add Video అనే ఐకాన్ ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే వచ్చే విండోలో మన మన బ్లాగ్‌లోకి అప్‌లోడ్ చెయ్యదలుచుకున్న వీడియోని ఎంచుకోవాలి. AVI, MPEG, Quick Time, Real, WMV వంటి ఫార్మేట్లకు చెందిన వీడియోలను బ్లాగ్ పోస్టుల్లో పొందుపరుచుకోవచ్చు. ఫైల్ యొక్క సైజ్ 199MBకి లోబడి ఉండాలి. వీడియో ఫైల్‌ని ఎంచుకుని, ఆ ఫైల్‌కి ఒక Video Titleని టైప్ చేసి, I agree to the Terms and Conditions అనే ఆప్షన్‌ని టిక్ చేసి **Upload Video** అనే బటన్‌ని క్లిక్ చేయుగానే మన కంప్యూటర్లో ఉన్న వీడియో గూగుల్ సర్వర్‌కి అప్‌లోడ్ అవడం మొదలవుతుంది. మొత్తం అప్‌లోడ్ పూర్తయిన తర్వాత ప్రాసెసింగ్ కూడా చెయ్యబడిన తర్వాత ఆ వీడియో మన బ్లాగ్ పోస్ట్‌లోకి వచ్చి చేర్చబడుతుంది. మన నెట్ స్పీడ్, వీడియో సైజ్‌ని బట్టి టైమ్ ఆధారపడి ఉంటుంది.

## Nokia Firmware అప్‌డేట్లు తనిఖీ చేయడం

ఎప్పటికప్పుడు PDA సెల్‌ఫోన్ల యొక్క తాజా firmwareలను అప్‌డేట్ చేసుకుంటూ ఉండడం వల్ల ఫోన్ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ప్రస్తుతం మీ ఫోన్ firmware వెర్షన్ నెంబర్ తెలుసుకోవాలంటే ఫోన్ keypad ద్వారా #0000# అనే కీలను ప్రెస్‌చేస్తే వెర్షన్ తెలుస్తుంది. ఇప్పుడు http://hunajatehdas.net/nokia/firmware/en/ అనే సైట్‌కెళ్లి మీ ఫోన్ మోడల్ నెంబర్‌ని టైప్ చేసి Search కొట్టండి. ఇప్పుడు మీ ఫోన్ మోడల్ కోసం తాజాగా లభిస్తున్న firmware వెర్షన్ నెంబర్ చూపిస్తుంది. Nokia PC Suite ద్వారా మీ పాత firmware స్థానంలో కొత్తది అప్‌డేట్ చేసుకుంటే సరి.

## ఫోన్‌ని కొనేముందు డెమో వాడి చూడడం TIP

మీరు ఖరీదైన ఫోన్లని వాడేముందు వాటి మెనూలు, ఆప్షన్లు గట్రా ఎలా ఉంటాయో నేరుగా మీ చేతిలో ఫోన్ ఉంటే ఎలా వాడతారో అలా ఆన్‌లైన్‌లో వాడి చూసుకునేలా వీలుకల్పించే సైట్ ఒకటుంది. www.tryphone.com అనే సైట్‌లోకి వెళ్లి అక్కడ కన్పించే వివిధ మోడల్ ఫోన్లలో మీరు కొనదలుచుకున్న దాన్ని ఎంచుకుని ఆ వెంటనే కన్పించే ఫోన్ స్క్రీన్‌లో మెనూలను నేరుగా మౌస్‌తో క్లిక్ చేస్తూ ఆ ఫోన్ ఎలా ఉంటుందో టెస్ట్ వాడి చూడవచ్చు.

**VLC ప్లేయర్‌లో వీడియో ప్లే చేసేటప్పుడు మీ మానిటర్ సైజుకి తగ్గట్లు Aspect Ratioని మార్చుకుంటే వీడియో ప్లే బాగుంటుంది.**

## మన బ్లాగులో ఆడియోనీ వినిపించవచ్చు

"ఎదుట నిలిచింది చూడు జలతారు.." అంటూ మీకు బాగా నచ్చిన పాటనేదో మీ బ్లాగులో పోస్ట్ చేసి ఇతరులకు వినిపించదలుచుకుంటే దానికీ ఓ మార్గముంది. ముందుగా www.esnips.com అనే సైట్‌లో ఓ ఉచిత అకౌంట్‌ని క్రియేట్ చేసుకోండి. ఇది ఉచితంగా ఆన్‌లైన్ ఫైల్ స్టోరేజ్ అందిస్తు




న్న సైట్. ఆ సైట్‌లోకి public ఫోల్డర్‌లోకి ముందుగా మీ కంప్యూటర్లో ఉన్న పాటని అప్‌లోడ్ చేసుకోండి. అప్‌లోడ్ పూర్తయ్యాక అది ప్లే చేసేటప్పుడు ఆ క్రిందనే Embed అనే బాక్స్‌లో కొంత HTML కోడ్ కన్పిస్తుంది. దాన్ని కాపీచేసి ఇప్పుడు bloggerలో మీరు కొత్త పోస్ట్ చేస్తున్నారు కదా ఆ విండోలోకి రండి.




అందులో ప్రక్క చిత్రంలోని విధంగా Compose అనే విభాగంలో నుండి Edit Html అనే విభాగంలోకి వచ్చి ఇంతకుముందు మీరు కాపీ చేసుకు వచ్చిన HTML కోడ్‌ని పేస్ట్‌చేయండి. ఇప్పుడు ఓసారి కావాలంటే Preview బటన్ క్లిక్ చేసి అంతా బాగానే ఉందని నిర్ధారించుకున్నట్లయితే Publish Post అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఆ ఆడియో మీ బ్లాగులో వచ్చేస్తుంది.

## PDF, Word ఫైళ్లని బ్లాగులో పెట్టడం ఇలా..

ఆడియో ఫైళ్లని మన బ్లాగులో పెట్టడానికి ముందుగా ఎలాగైతే esnips అనే సైట్‌లో అకౌంట్ క్రియేట్ చేసుకున్నామో అదే విధంగా మీవద్ద ఉన్న PDF, .DOC ఫార్మేట్‌లో ఉన్న వర్డ్ ఫైళ్లని మీ బ్లాగులో అందరూ అక్కడికక్కడే అన్ని పేజీల్నీ చదువుకునేలా పెట్టాలంటే ముందుగా www.scribd.com అనే సైట్‌లోకి వెళ్లి ఓ ఉచిత అకౌంట్ క్రియేట్ చేసుకుని మీవద్ద ఉన్న PDF/DOC ఫైల్‌ని అప్‌లోడ్ చేయండి. అప్‌లోడింగ్ పూర్తయ్యాక ఆ డాక్యుమెంట్‌ని




అదే సైట్‌లో ఓపెన్ చేస్తే డాక్యుమెంట్‌పైన Embed అని ఒక బటన్ కన్పిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే పై చిత్రంలో విధంగా Embed Code వస్తుంది. దాన్ని కాపీ చేసుకుని ఇక ఇంతకుముందు ఆడియోని బ్లాగ్ పోస్ట్‌లో ఎలాగైతే Edit HTML ఆప్షన్ ద్వారా పొందుపరుచుకున్నామో అదే విధంగా కోడ్‌ని పేస్ట్‌చేసి Publish Post అనే బటన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది.

## కామెంట్ల విషయంలో సెట్టింగులు

బ్లాగులో మనం ఒక అంశం గురించి రాశామంటే దాన్ని చదివిన వారు తమ అభిప్రాయాలూ తెలియజేసే సదుపాయం Commet అనే పేరుతో ఉంటుంది. ఇలా మీ పోస్ట్‌ని చదివిన వారు ఏవైనా కామెంట్లు రాస్తే ఆ కామెంట్లు సైతం మీ పోస్ట్‌కి క్రింది భాగంలో చూపించబడుతుంటాయి. ఈ నేపధ్యంలో మీరు రాసిన పోస్ట్‌ని ఎవరైనా కామెంట్ రాసినట్లయితే ఆ కామెంట్‌ని వారు రాసిన వెంటనే అప్పటికప్పుడు పోస్ట్‌కి జతచెయ్యాలా లేక, ఆ కామెంట్‌ని ముందు మీ మెయిల్ అడ్రస్‌కి పంపించి ఆ వ్యాఖ్య (comment) మీకు ఆమోదయోగ్యం అయితేనే publish చేయాలా అన్నది.. బ్లాగులో "కామెంట్ మోడరేషన్ సెట్టింగుల" ద్వారా చేసుకోవచ్చు. మీ బ్లాగర్ dashboardలో Settings అనే విభాగంలో Comments అనే విభాగంలోకి వెళ్లి **Comment moderation** అనే ప్రదేశం వద్ద.. కామెంట్ ముందు మీ మెయిల్‌కి పంపించ




## తెలుగులో టైప్ చెయ్యడం ఎలాగంటే..

ఎటూ బ్లాగ్ రాయాలనుకుంటున్నారు.. ఆ రాసేదేదో తెలుగులోనే రాసేస్తే బాగుంటుంది కదా! తెలుగు అక్షరాలు ఎలా వస్తాయో, తెలుగు టైపింగ్ కష్టమేమో అన్న సందేహంలో ఉన్నారా? తెలుగు టైపింగ్ చాలా సింపుల్. నెట్‌లో **lekhini.org** అనే సైట్‌ని ఓపెన్ చేస్తే పైనా, క్రింద రెండు ఖాళీ బాక్సులు, ఆ ప్రక్కనే ఏ ఇంగ్లీషు అక్షరం కొడితే ఏ తెలుగు అక్షరం వస్తుందో కీబోర్డ్ layout పొందుపరచబడి ఉంటుంది. పై బాక్స్‌లో ఇంగ్లీషులో meeru అని టైప్ చేస్తే క్రింది బాక్స్‌లో తెలుగులో "మీరు" అని వచ్చేస్తుంది. అంటే ఫొనెటిక్‌గా మనం పైన ఇంగ్లీషులో ఏం టైప్ చేస్తే అది తెలుగులో వచ్చేస్తుందన్న మాట. ఆ క్రింది తెలుగు మేటర్‌ని కాపీ చేసి మీ బ్లాగులో కానీ, Gmail, Yahoo వంటి మెయిల్స్‌లో గానీ, చివరకు GTalk వంటి ఛాట్ విండోల్లో గానీ వాడుకోవచ్చు. అవతలి వారికి అచ్చ తెలుగు వెళ్లిపోతుంది. ఒకవేళ ఇలా ప్రతీసారీ టైప్ చేసిన మేటర్‌ని కాపీ, పేస్ట్ చేసుకోవడం శ్రమ అన్పిస్తున్నట్లయితే baraha.com అనే సైట్‌కి వెళ్లి బరహా అనే ఓ 4MB ఉచిత ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేయండి. ఆ తర్వాత డెస్క్‌టాప్‌పై వచ్చే Baraha Direct అనే ప్రోగ్రామ్‌ని రన్ చేస్తే System Trayలో Kn అనే అక్షరాలు వస్తాయి. అక్కడ క్లిక్ చేసి Telugu>Unicode ఎంచుకుని టైప్ చేయొచ్చు.

## ఉచిత డీఫ్రాగ్మెంటేషన్ ప్రోగ్రాములు

Windows ఆపరేటింగ్ సిస్టమ్‌లో అంతర్గతంగా పొందుపరచబడి ఉండే డీఫ్రాగ్మెంటేషన్ ప్రోగ్రామ్ అంత సమర్థవంతంగా పనిచెయ్యదన్న అభిప్రాయం చాలామందిలో ఉంది. ఈ నేపధ్యంలో www.defraggler.com అనే సైట్‌లో లభించే Defraggler అనే ప్రోగ్రామ్ చాలా చక్కగా పనిచేస్తుంది. CCleaner తయారీదారులు రూపొందించిన ప్రోగ్రామ్ ఇది. ఎలాంటి సెటప్ అవసరం లేకుండా కేవలం ఒకే ఒక EXE ఫైల్ రూపంలో లభిస్తుందిది. అలాగే Contig, Auslogics Disk Defrag, PageDefrag వంటి అనేక ఇతర ఉచిత డీఫ్రాగ్మెంటేషన్ ప్రోగ్రాములు కూడా లభిస్తున్నాయి.

## 2TB హార్డ్‌డిస్కూ వచ్చేసింది.. TIP

హార్డ్‌డిస్కుల తయారీలో సెగేట్ సంస్థకి సమఉజ్జీ అయిన Western Digital సంస్థ ఇప్పటివరకూ ఏ సంస్థా అందించనంత భారీ స్థాయిలో 2TB (200GB) స్టోరేజ్ కెపాసిటీ కలిగిన హార్డ్‌డిస్క్‌ని విడుదల చేసింది. ఒక్కో platterకి 500GB చొప్పున స్టోరేజ్ కలిగి నాలుగు ప్లాటర్లని కలిగి ఉంటుందిది. 32MB Cache కలిగి ఉన్న ఈ హార్డ్‌డిస్క్ 3.5 అంగుళాల మందాన్ని మాత్రమే కలిగి ఉంటుంది. భారీ స్టోరేజ్ అవసరాలకు ఇది పనికొస్తుంది.

ఇటీవల విడుదలైన Windows 7 Beta జూలై 1, 2009 వరకూ పనిచేస్తుంది. కేవలం టెస్టింగ్ అవసరాలకే ఇది విడుదల అయింది.

బడాలంటే Always అని టిక్ చేసి ఆ క్రిందనే మీ ఏ మెయిల్ అడ్రస్‌కి ఆ కామెంట్లు approvalకి పంపబడాలో ఆ మెయిల్ అడ్రస్ ఇవ్వాలి. ఒకవేళ కామెంట్లు నేరుగా మన అంగీకారం ఏదీ అవసరం లేకుండా పబ్లిష్ చెయ్యబడాలంటే Never అనే ఆప్షన్ సెలెక్ట్ చేసుకుంటే సరిపోతుంది. మీరు రాస్తున్న పోస్ట్‌లకు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చెత్త కామెంట్లు రాస్తుంటే ఇలా కామెంట్ మోడరేషన్‌ని always onలో పెట్టుకుని మంచి వాటినే పబ్లిష్ చేసుకోవచ్చు.

## ఆకర్షణీయమైన టెంప్లేట్లు మార్చుకోవడం

మనం బ్లాగ్‌ని క్రియేట్ చేసే సమయంలో అక్కడ లభించే కొన్ని టెంప్లేట్లలో నచ్చిన దాన్ని ఎంచుకున్నాం కదా! అయితే అక్కడ చాలా తక్కువ మొత్తంలో టెంప్లేట్లు లభిస్తూ ఉన్నాయి. అంతకన్నా ఆకర్షణీయమైన templatesతో మీ బ్లాగుని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవాలంటే Blogger ఉచిత టెంప్లేట్లు లభించే సైట్ల కోసం గూగుల్‌లో వెదికి పట్టుకోండి. ఉదా.కు.. btemplates.com, www.bloggertemplates.org, www.finalsense.com/services/blog_templates/ వంటి అనేక సైట్లలో ఆకర్షణీయమైన బ్లాగర్ టెంప్లేట్లు లభిస్తుంటాయి. Finalsense సైట్‌నే ఉదా.గా తీసుకుందాం. ఏదైనా టెంప్లేట్ నచ్చితే దాని క్రింద ఉన్న More Details అనే బటన్‌ని క్లిక్ చేయండి. వెంటనే క్రింది చిత్రంలో విధంగా XML కోడ్ కన్పిస్తుంది. దాన్ని మొత్తాన్నీ సెలెక్ట్ చే



సుకుని Ctrl+Cతో కాపీ చేయండి. ఇప్పుడు మీ బ్లాగర్ dashboardలోకి వెళ్లి Layout అనే విభాగంలో Edit HTML అనే బటన్‌ని క్లిక్ చేయండి. ఆ తర్వాత వచ్చే స్క్రీన్‌లో Edit Template అనే బాక్స్‌లో ఇప్పటికే ఉన్న కోడ్ మొత్తాన్నీ Ctrl+Aతో సెలెక్ట్ చేసి డిలీట్ చేసి, ఇంతకుముందు మనం కాపీ చేసిన finalsense సైట్‌లోని XML కోడ్‌ని ఈ బాక్స్‌లో Ctrl+V కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించి పేస్ట్ చెయ్యండి. చివరిగా Save Template అనే బటన్‌ని క్లిక్ చేసి, Your changes has been saved అనే మెసేజ్ ప్రక్కనే వచ్చే View Blog అనే బటన్‌ని క్లిక్ చేసి కొత్త రూపాన్ని చూసుకోవచ్చు. ఇప్పటికే మీకొక బ్లాగు ఉండి దాని టెంప్లేట్ మారుస్తున్నట్లయితే sidebar gadgets ఏమైనా ఇప్పటికే పొందుపరుచుకుంటే వాటిని, వాటి కోడ్‌ని ఒక notepad ఫైల్‌లో బ్యాకప్ తీసుకుని టెంప్లేట్ మార్చిన తర్వాత మళ్లీ వాటిని మీ బ్లాగ్‌కి add gadgets ఆప్షన్ ద్వారా add చేయండి.

## బ్లాగుని ఒకరికంటే ఎక్కువమంది నిర్వహించాలంటే..?

ఇద్దరు సోదరులు గానీ, స్నేహితులు గానీ కలిసి ఒకే బ్లాగులో ఎవరికివారు వారి పోస్ట్‌లు విడిగా రాసుకునే అవకాశమూ లభిస్తోంది. దీనికిగాను మీ బ్లాగర్ dashboardలో Settings>Permissions అనే విభాగంలోకి వెళ్లండి. అందులో




Add Authors అనే బటన్ క్లిక్ చేయండి. ఇప్పుడు వచ్చే బాక్స్‌లో మీరు ఎవరినైతే మీతో పాటు రాసేలా ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్నారో ఆ స్నేహితుడి ఇమెయిల్ ఐడి టైప్ చేసి Invite అనే బటన్ ప్రెస్ చేయండి. దాంతో మీ ఫ్రెండ్‌కి ఓ మెయిల్ పంపించబడుతుంది. మీ ఫ్రెండ్ ఆ మెయిల్‌లోని లింకుని క్లిక్ చేసి మీ ఇన్విటేషన్‌ని అంగీకరిస్తే ఇకపై మీ బ్లాగులో Blog Authors లిస్ట్‌లో అతని పేరూ వస్తుంది. మీ ఫ్రెండ్ సింపుల్‌గా blogger.com సైట్‌లోకి తన gmail యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయితే మీ బ్లాగులో కొత్త పోస్ట్ చెయ్యడానికి వీలుగా అతనికీ మీ బ్లాగ్ పేరు, dashboardలో కన్పిస్తుంది. ఇలా ఒకరికంటే ఎక్కువమంది ఒకే బ్లాగ్‌ని నిర్వహించుకోవచ్చు.

## బ్లాగులో కావలసిన Gadgets జతచెయ్యడం

మన బ్లాగులో ప్రక్కన sidebarలో మనకు నచ్చిన అదనపు సదుపాయాలు పొందుపరుచుకునే అవకాశమూ లభిస్తుంది. ఉదా.కు.. మీరు ఫిబ్రవరి 2009 నుండి బ్లాగు రాయడం మొదలెట్టారనుకుందాం. Feb2009, Mar2009, April 2009.. ఇలా నెలల వారీగా మీరు రాసిన పోస్ట్‌లను వర్గీకరించి Ar-

### మీరు కొత్తగా ఏం రాసినా అందరికీ తెలియాలంటే..

మీరు బ్లాగ్ మొదలెట్టి మంచి మంచి వ్యాసాలు, కథలు, కవితలు రాస్తున్నారు బాగానే ఉంది. అయితే మీరు ఈరోజు ఓ మంచి పోస్ట్ రాశారన్న విషయం మీరు 'నా బ్లాగులో ఫలానాది రాశాను చూడండి' అని ప్రతీ ఒక్కరికీ చాటింపు వేసుకునే శ్రమలేకుండా మీ బ్లాగులో మీరు కొత్తగా ఏం రాసినా అవి తెలుగు వారందరి దృష్టికీ వెళ్లేలా ఏర్పాటు ఉంటే బాగుంటుంది కదా! ఈ అవసరాన్ని తీర్చడానికే http://koodali.org, jalleda.com వంటి బ్లాగ్ ఏగ్రిగేటర్లు ఉన్నాయి. మీరు కొత్తగా ఒక తెలుగు బ్లాగు మొదలెట్టగానే మొట్టమొదట చేయవలసిన పని ఆయా సైట్లకు వెళ్లి 'కొత్త బ్లాగు కలపండి' అని కన్పించే లింకులో చెప్పిన ప్రకారం వారికి సమాచారం అందిస్తే వారు మీ బ్లాగు అడ్రస్‌ని ఇతర బ్లాగర్ల లిస్ట్‌తో పాటు జతచేస్తారు. ఇకపై మీ బ్లాగ్‌లో మీరు కొత్తగా ఏం రాసినా ఓ అరగంట నుండి గంటలోపు ఆ కూడలి, జల్లెడ వంటి సైట్లలో ఇతర బ్లాగుల పోస్ట్‌లతో పాటు మీదీ వచ్చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది తెలుగువారు తాజా బ్లాగ్ పోస్ట్‌ల కోసం వీటిని తరచూ చూస్తుంటారు కాబట్టి మీరేం రాసినా వారందరి దృష్టికీ చాలా సులభంగా వేగంగా చేరుకునే అవకాశముంది.

### క్లిప్‌బోర్డ్‌లో కాపీ చేసిన దాన్ని వేరే పిసితో షేరింగ్

కీబోర్డ్‌పై Ctrl+C ద్వారా మనం క్లిప్‌బోర్డ్‌లోకి ఏదైనా సమాచారాన్ని కాపీచేసుకుని విండోస్‌లో ఒక అప్లికేషన్‌లో నుండి మరో ప్రోగ్రామ్‌లోకి పేస్ట్ చేసుకుంటాం కదా! అదే ఒక పిసిలో నుండి వేరే ప్రదేశంలో ఉన్న వేరే పిసిలోకి మనం క్లిప్‌బోర్డ్‌లో ఉన్న డేటాని పంపాలంటే? https://addons.mozilla.org/en-US/firefox/addon/10489 అనే firefox addon మీ పిసిలో మీ ఫ్రెండ్ పిసిలో రెండింటిలో ఇన్‌స్టాల్ చేసుకోండి. ఒక పిసిలో కాపీ చేసిన మేటర్‌ని వేరే పిసిలోకి షేర్ చెయ్యాలంటే ఆ రెండవ కంప్యూటర్ యొక్క IP అడ్రస్ పేర్కొనవలసి ఉంటుంది. దాంతో ఆ రెండవ పిసికి డేటా షేర్ అవుతుంది.

### పోర్టబుల్ సిడి/డివిడి బర్నింగ్ సాఫ్ట్‌వేర్ TIP

మన కంప్యూటర్లో ఉన్న సిడి/డివిడి రైటర్లను కొనుగోలు చేసినప్పుడే వాటితో పాటు Nero Burning ROM వంటి బర్నింగ్ సాఫ్ట్‌వేర్ ఉచితంగా అందించబడుతుంది. అయితే అది OEM వెర్షన్ మాత్రమే. అంటే మీరు కొన్ని సిడి/డివిడి రైటర్‌తో మాత్రమే దాన్ని ఉపయోగించాలి. ఈ నేపథ్యంలో http://cdburnerxp.se/downloads/portable/ అనే లింకులో ఉచిత పోర్టబుల్ సిడి/డివిడి బర్నింగ్ సాఫ్ట్‌వేర్ లభిస్తోంది. మీరూ వాడి చూడండి.

ల్యాప్‌టాప్‌లకు కనెక్ట్ చేసుకునే రిట్రాక్టబుల్ మౌస్‌లు కొన్నాళ్ళు వాడిన తర్వాత కేబుల్ లాక్ అవక ఇబ్బంది పెడతాయి.

chives అనే పేరిట బ్లాగ్ యొక్క కుడి లేదా ఎడమ చేతి వైపు పొందుపరచబడి తే.. మీరు రాసిన పోస్టులు నచ్చినవారు ఆ archivesని క్లిక్ చేసుకుంటూ వెళ్లి మీ పాత పోస్టులు కూడా చదువుకునే అవకాశముంది. ఇలా ఒక బ్లాగ్‌కి అదనంగా sidebarలో చేర్చబడే సదుపాయాలను Gadgets అంటారు. Archives అనే gadget దానంతట అదే కొత్త బ్లాగులో డీఫాల్ట్‌గా పొందుపరచబడుతుంది కాబట్టి దాన్ని ప్రత్యేకంగా మనం పెట్టుకోవలసిన పనిలేదు. అవసరం అనుకుంటే Labels, Newsreel, Followers, Slideshow, Bloglist, List..




ఇలా అనేక రకాల gadgetsని బ్లాగర్‌లో తగిలించుకోవచ్చు. దీనికి గాను Dashboardలో Layout అనే విభాగంలోకి వెళ్లి Page Elementsలో Add a Gadget అనే లింకుని క్లిక్ చేసే ఒక పాపప్ మెనూలో అనేక రకాల Gadgets జాబితా వస్తుంది. అందులో కావలసిన దాన్ని ఎంచుకుని పెట్టుకోవచ్చు.

## మీ బ్లాగుకి ఎంతమంది వస్తున్నారో చూడాలంటే..

మీరు ఒక బ్లాగ్ క్రియేట్ చేసుకున్నారు బాగానే ఉంది. మీ బ్లాగ్‌ని ఎంతమంది చూస్తున్నారో తెలుసుకోవాలన్న ఆసక్తి ఉంటుంది కదా! మీ బ్లాగులో ఒక counterని పొందుపరిస్తే ఆ వివరాలు ఆ కౌంటర్ తెలుపుతుంటుంది. ఇంటర్నెట్‌లో అనేక వెబ్‌సైట్లు hit counter సర్వీస్‌ని అందిస్తూ ఉన్నాయి. అందులో www.expertcounter.com అనే సైట్ ఒకటి ఈ సైట్‌లోకి వెళ్లి కొత్తగా ఒక ఉచిత అకౌంట్‌ని క్రియేట్ చేసుకుని ఆ అకౌంట్‌తో లాగిన్ అవండి. ఆ తర్వాత Add a New Website అనే బటన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు Website Title అనే బాక్స్‌లో మీ బ్లాగ్ పేరుని, Website URL అనే బాక్స్‌లో మీ బ్లాగు అడ్రస్‌ని (అడ్రస్ చివర్లో / ఉంచకూడదు) టైప్ చేయాలి. ఉదా.కు.. http://computereratelugu.blogspot.com అనే మాదిరిగా అడ్రస్‌ని ఇవ్వాలి. మిగతా సెట్టింగులు పెద్దగా అవసరం లేదు, చివర్లో submit అని కొట్టి, ఆ తర్వాత కుడిచేతి వైపు కన్పించే Choose Counter అనే ఆప్షన్‌ని




క్లిక్ చేసి అక్కడ Indicator Counter అనే విభాగం క్రింద కన్పించే పలు రకాల కౌంటర్ల నుండి మీకు నచ్చిన మోడల్‌ని టిక్ చేసి Select అనే బటన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు Get HTML Code అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి grey కలర్ బాక్స్‌లో కన్పించే HTML కోడ్ మొత్తాన్నీ సెలెక్ట్ చేసి ctrl+cతో కాపీ చేయండి. ఇప్పుడు మీ బ్లాగర్ dashboardలోకి వెళ్లి Layout>Page Elements>Add a Gadget అనే ఆప్షన్ క్లిక్ చేసి తర్వాత వచ్చే పాపప్ బాక్స్‌లో HTML/JavaScript అనే ఆప్షన్‌ని ఎంచుకుని ఆ వెంటనే వచ్చే బాక్స్‌లో

### తెలుగులో బ్లాగింగ్‌కి సంబంధించిన సహాయం కోసం..

మీరు స్వంత బ్లాగులను క్రియేట్ చేసుకునే సమయంలో బ్లాగ్‌ని సృష్టించుకోవడం దగ్గర్నుండి అందులో వివిధ సెట్టింగులు, ఇతర సాంకేతికపరమైన సందేహాలు ఏమున్నా ఇంటర్నెట్‌లో http://groups.google.com/group/telugublog అనే గూగుల్ గ్రూప్‌ని గానీ, http://etelugu.org/helpcenter అనే లింకులో గానీ, http://computerera.co.in/chat అనే లింకులో గానీ సహాయం పొందవచ్చు. ఆయా లింకులలో మీ ప్రశ్నలు అడిగి అందుబాటు ఉన్న సీనియర్ బ్లాగర్ల ద్వారా తగిన సలహాలూ, సూచనలు పొందవచ్చు. ముఖ్యంగా తెలుగులో ఎలా టైప్ చేయాలి, తెలుగు చూడడం విషయమై తలెత్తే సందేహాలు, బ్లాగ్ క్రియేషన్, అందులో సాంకేతిక సాధక బాధకాలపై మాత్రమే ఈ సైట్లలో మీ ప్రశ్నలకు సమాధానం లభిస్తుంది. ఇతర అంశాల గురించి సందేహాలను ఇక్కడ పరిష్కరించడం జరగదు.

ఇంతకుముందు www.expertcounter.com సైట్ ద్వారా కాపీ చేసుకుని వచ్చిన HTML కోడ్‌ని పేస్ట్ చేయండి. టైటిల్‌గా Visitors అని ఇచ్చి సేవ్‌చేసి, layoutని కూడా సేవ్ చేస్తే సరిపోతుంది. ఇకపై మీ బ్లాగుకి ఎంత మంది వస్తున్నారు అన్న వివరాలు మీ బ్లాగు సైడ్‌బార్‌లో చూపించబడతాయి.

## మీ బ్లాగు అడ్రస్ మరీ పొడుగ్గా అన్పిస్తోందా?

ఎవరికైనా మన బ్లాగు అడ్రస్ చెప్పవలసి వస్తే http://computereratelugu.blogspot.com అని అంత పొడవు అడ్రస్ చెప్పాలంటే అనీజీగా ఉందా? అయితే computerera.co.cc అనే మాదిరిగా ఓ పొట్టి urlగా మీ బ్లాగుని మార్చుకోగలిగితే బాగుంటుంది కదా! ఇది చాలా సులభం. http://




.SIS, SISX అనేవి Symbian ఆపరేటింగ్ సిస్టమ్‌కి చెందిన ఫోన్లలో ఇన్‌స్టాల్ చెయ్యడానికి ఉద్దేశించబడిన సెటప్ ఫైళ్లు.

www.co.cc అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లండి. అందులో మీరు కోరుకునే అడ్రస్ ప్రస్తుతం అందుబాటులో ఉందో లేదో Check availability బాక్స్‌లో టైప్ చేసి వెదకండి. అందుబాటులో ఉంటే Continue to registration క్లిక్ చేసి తర్వాత వచ్చే బాక్స్‌లో Don't have a co.cc Account? Create an ac-




count now అనే లింకుని క్లిక్ చేసి ఒక ఉచిత అకౌంట్‌ని క్రియేట్ చేసుకుని, మీ డొమైన్‌ని ఉచితంగా రిజిస్టర్ చేసుకోండి. ఇప్పుడు మీ డొమైన్‌ని సెటప్ చేసుకోవాలి. Setup>Manage domain అనే విభాగంలోకి వెళ్లి Zone Records అనే దాన్ని ఎంచుకుని Host అనే కాలమ్‌లో మీరు ఇంతకుముందు రిజిస్టర్ చేసుకున్న డొమైన్‌నేమ్‌ని నింపండి. ఉదా.కు.. నేను www.sridharcera.co.cc అనే దాన్ని నింపాను. ఇప్పుడు Type: అనే లిస్ట్‌లో CNAME అని ఎంచుకుని, Value అనే బాక్స్‌లో ghs.google.com అని టైప్ చేయండి. చివరిగా Setup అనే బటన్ క్లిక్ చేయండి.

ఇప్పుడు తర్వాతి దశలో మీ బ్లాగర్ డాష్‌బోర్డ్‌లో Setting>Publishing విభాగంలోకి వెళ్లి Switch to: **Custome Domain** అనే లింకుని క్లిక్ చేసి, తర్వాత వచ్చే స్క్రీన్‌లో Already own a domain? **Switch to advanced settings** అనే లింకుని క్లిక్ చేయండి. ఇప్పుడు Your Domain అనే బాక్స్‌లో ఇంతకుముందు మీరు క్రియేట్ చేసుకున్న co.cc డొమైన్ పేరుని టైప్‌చేసి, Save Setting బటన్‌ని క్లిక్ చేయండి. ఈ మార్పులు సేవ్ అవడానికి 1-48 గంటల సమయం పడుతుంది. ఇకపై మనం http://computereratelugu.blogspot.com వంటి పొడుగు అడ్రస్ టైప్ చేసే పనిలేకుండా www.sridharcera.co.cc వంటి పొట్టి అడ్రస్ టైప్ చేస్తే మన బ్లాగ్ ఓపెన్ అవుతుంది.

## కామెంట్ బాక్స్ పోస్ట్ క్రిందనే వచ్చేలా..

మన బ్లాగ్‌లో ఏదైనా పోస్ట్ రాసిన తర్వాత ఎవరైనా కామెంట్ రాయడానికి Post a comment అనే బటన్‌ని క్లిక్ చేశారంటే ఓ పాపప్ విండో ఓపెన్ అవుతుంది. ఇలా కామెంట్ కోసం విడిగా పాపప్ వాడవలసి రావడం చిరాకు అనిపించినట్లయితే మీరు రాసిన పోస్ట్ క్రిందనే Post a Comment అనే బాక్స్




వచ్చేలా ఏర్పాటు చేసుకోవచ్చు. బ్లాగర్ డాష్‌బోర్డ్‌లో Setting>Comments అనే విభాగంలో Comment Form Placement అనే సెట్టింగ్‌ని **Embedded below post**గా సెట్ చేస్తే సరిపోతుంది. ఇకపై పోస్ట్ క్రిందనే కామెంట్ బాక్స్ ప్రత్యక్షమవుతుంది. ఇకపోతే మీ బ్లాగులో ఏదైనా కామెంట్ రాయడానికి వచ్చిన వారికి కామెంట్ రాయడానికి ముందు ఈ క్రింది చిత్రంలోని విధంగా word verification అడ్డుపడుతూ ఉంటే చిరాకుగా ఉంటుంది. దీన్ని డిసేబుల్ చెయ్యడానికి Dashboard>Settings>Comments అనే పేజీలోకి వెళ్లి Show word verifi




## మీ బ్లాగ్ పోస్ట్‌లను బ్యాకప్ తీసుకోవడానికి..

అద్భుతమైన మీ ఆలోచనలు, అనుభవాలతో ముచ్చటగా రాసుకున్న బ్లాగ్ పోస్ట్‌లను ఉచితంగా ఆన్‌లైన్‌లో బ్యాకప్ తీసుకోవడానికి www.blogbackuponline,com అనే ఉచిత సర్వీస్ వీలు కల్పిస్తోంది. ఇందులో ఓ ఉచిత అకౌంట్ క్రియేట్ చేసుకుంటే 5MB సైజ్ అందిస్తారు. కేవలం ఎక్కువ text తో కూడిన పోస్ట్‌ల విషయంలో ఈ స్పేస్ సరిపోతుంది. మరీ ఎక్కువ సైజ్ ఫొటోలు, వగైరా ఉన్న పోస్ట్‌లకు మాత్రం ఇది సరిపోదు.




cation for comments అనే ఆప్షన్‌ని Noగా సెట్ చెయ్యండి సరిపోతుంది. ఇకపై కామెంట్లు రాసేటప్పుడు ఈ వర్డ్ వెరిఫికేషన్ అడ్డుగా ఉండదు.

## బ్లాగింగ్ కళలో కొన్ని మెళకువలు..

మన ఆలోచనలను బ్లాగు పోస్ట్‌లా రాయడం అన్నది ఓ మంచి కళ. అందులో కొన్ని మెళకువలు, జాగ్రత్తలు పాటిస్తే మన బ్లాగ్ ద్వారా పూర్తిస్థాయి ఆనందాన్ని పొందగలం. బ్లాగుల్లోకి వచ్చిన రచయితలుగా మారిన వారున్నారు, ఎందరో ఆదరణ పొందిన వారున్నారు. అలాగే ఇక్కడ కామెంట్ల రూపంలో జరిగే దాడులకు మనసు గాయపడి అర్థాంతరంగా బ్లాగులు రాయడం నిలిపివేసేవారూ ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా బ్లాగు ప్రపంచంలోకి అడుగు పెట్టేవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్నది చర్చించుకుందాం.

### రాసే విషయాల్లో స్పష్టత ఉండాలి

బ్లాగుల్లో మీరు రాసే విషయాలపై ముందు మీకే సరైన స్పష్టత ఉండాలి. ఒక విషయం పోస్ట్‌గా రాసిన తర్వాత అది వేర్వేరు ఆలోచనా విధానాలు, వేవ్‌లెంగ్త్ ఉన్న వ్యక్తులకు చేరుతుంది. ఎవరెలా రిసీవ్ చేసుకుంటారో తెలియదు. వారికి అర్థమైన దాన్ని బట్టి కామెంట్ల ద్వారా మీరు రాసినది కరెక్ట్, లేదా తప్పు, ఎందుకలా రాశారు.. అంటూ రకరకాల స్టేట్‌మెంట్లతో పొగుడు

## GIF ఏనిమేషన్లని ఆన్‌లైన్‌లో ఉచితంగా..

GIF ఏనిమేషన్లని క్రియేట్ చేసుకోవడానికి ప్రత్యేకంగా ఎలాంటి సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే ఉచితంగా వాటిని సృష్టించిపెట్టే సర్వీస్ ఒకటి లభిస్తోంది. http://picasion.com అనే సైట్‌లోకి వెళ్లి మీ హార్డ్‌డిస్క్‌లో ఉన్న ఇమేజ్‌లను అప్‌లోడ్ చేసి అవన్నీ GIF ఏనిమేషన్లుగా తయారుచెయ్యబడేలా ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఒక్కో ఏనిమేషన్‌కి గరిష్ఠంగా 10 ఫొటోలు మాత్రమే అప్‌లోడ్ చెయ్యడానికి వీలవుతుంది. అప్‌లోడింగ్ పూర్తయిన తర్వాత ఏనిమేషన్ ఎంత widthలో ఉండాలనుకుంటున్నామో ఎంచుకుని Create Animation అనే బటన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది.

## Vista ప్రొడక్ట్ కీని మార్చవలసి వస్తే.. TIP

Windows Vista ఇన్‌స్టలేషన్ సమయంలో మీరు ఎంటర్ చేసిన ప్రొడక్ట్ కీని ఏ కారణం చేతైనా తర్వాత మార్చవలసి వచ్చినట్లయితే Win+Pause కీలను ప్రెస్ చేసి వెంటనే వచ్చే System అనే డైలాగ్‌బాక్స్‌లో అడుగున Windows activation అనే ప్రదేశంలో Change product key అనే ఆప్షన్ కనిపిస్తుంటుంది. దాన్ని క్లిక్‌చేసి మీ ప్రొడక్ట్ కీని మార్చుకోవచ్చు.




Nero వంటి ప్రోగ్రాములు సిస్టమ్‌లోని వీడియో codecsని మారిస్తే Vistaలోని Dreamscene పనిచేయడం నిలిచిపోవచ్చు.

తారు, విమర్శించవచ్చు, నిలదీయవచ్చు, మరింత వివరణ కోరవచ్చు. సో.. మనం రాసిన పాయింట్‌పై తగిన స్పష్టత ఉంటే ఎవరికైనా ఇట్టే సమాధానం చెప్పేయవచ్చు. ఒకవేళ మనం రాసింది తప్పు అని తేలితే దాన్ని నిజాయితీగా ఒప్పుకునే విశాల హృదయం కూడా మనకుండాలి.

## ఎవరినీ నొప్పించనట్లు రాయడం ఉత్తమం

ఒక కులాన్నో, మతాన్నో, రాజకీయ పార్టీనో, సినీతారల అభిమానులనో, చివరకు వ్యక్తులనో కించపరిచే విధంగా, వారి నిబద్ధతను ప్రశ్నించే విధంగా వీలైనంత వరకూ పోస్టులు రాయకుండా ఉండడం ఉత్తమం. అయా సున్నితమైన అంశాల గురించి మీరు రాసేవి నూటికి నూరుశాతం నిజాలని, వాటిపట్ల సమాజం ఆలోచించవలసి ఉందని తప్పనిసరై రాయవలసి వస్తే ఆ రాసే విధానంలోనూ పరిపక్వత వ్యక్తం అవాలి. కులమతాల వ్యవస్థపై నిరసన వ్యక్తం చేయవచ్చు కానీ, ఒక కులాన్నో, మతాన్నో విమర్శించడం సరైనది కాదు. అలాగే సినిమాల దిగజారుడుతనాన్ని నిలదీయవచ్చు కానీ, బాగా ప్రజాదరణ కలిగిన ఒక సినిమా హీరోని విమర్శిస్తూ మాటలు జారడం సరైనది కాదు. దీనివల్ల నష్టపోయేది మనమే. మన రాతల వల్ల గాయపడిన వారు కామెంట్ల రూపంలో మనపైకి దండెత్తి వస్తారు. వారందరికీ విజ్ఞతతో చెప్పగల సమాధానాలు మన వద్ద సిద్ధంగా ఉంటాయా ఆలోచించండి! సో మనం రాసే రాతల ద్వారా మనం ఎటువంటి ముద్రని పొందదలుచుకున్నామన్నది మన చేతిలోనే ఉంటుంది. వీలైనంత వరకూ వివాదాస్పద అంశాల జోలికి వెళ్లకండి.

## కామెంట్లకు స్పందిస్తుండాలి

మీరు రాసిన ఒక పోస్టుని చదివి అది బాగుందనో, బాగాలేదనో కొద్దిగా టైమ్ వీలుచేసుకుని కామెంట్ రాసే సందర్శకులకు పేరుపేరునా తిరిగి కామెంట్ రూపంలో మీ స్పందన తెలియజేయడం మీ బాధ్యత. మీరు పోస్ట్ రాసిన ఒకటి, రెండు రోజుల లోపల మీ పోస్టుకి వచ్చిన అన్ని కామెంట్లకూ రిప్లైలు ఇవ్వడం మంచిది. తాను రాసిన కామెంట్‌కి బ్లాగ్ ఓనర్ నుండి స్పందన వచ్చినందుకు కామెంట్ రాసిన వారు చాలా హ్యాపీ ఫీల్ అవుతారు. అలాగే మీకు కొద్దిపాటి ఫ్రీటైమ్ దొరికితే koodali.org, jalleda.com వంటి బ్లాగ్ సమూహాలకు వెళ్లి ఇతరులు రాసిన పోస్టులు చదివి మీ అభిప్రాయాలనూ కామెంట్ రూపంలో వ్యక్తపరచడం అలవాటు చేసుకోండి. ఇతరుల బ్లాగు పోస్టులకు కామెంట్లు రాసేటప్పుడు వారు రాసిన విషయాలను అర్థం చేసుకుని మీ ఆలోచనతో వాటిని విశ్లేషించి తగిన విధంగా కామెంట్ రాస్తే అవతలి వారు సంతోషిస్తారు. అలా కాకుండా కొంతమంది 'బాగుంది..' 'చాలా బాగుంది'.. ఇలా చాలా రంగూ రుచీ వాసనా లేని ప్లెయిన్ కామెంట్లని రాస్తుంటారు. దీనివల్ల మన రాసిన కామెంట్ తగిన విధంగా ఆ పోస్ట్ రాసిన వారిని హత్తుకోలేదు. మంచైనా, చెడైనా వివరంగా కామెంట్ రాయండి.

## పోస్టులు అర్థం కాకపోతే మౌనం మేలు

కొందరు బ్లాగర్లు రాసిన పోస్టులు ఓ పట్టాన అర్థం కావు. దానికి కారణం వారు ఏదో లోతైన భావనకు, క్లిష్టతరమైన అంశానికి అక్షరరూపం ఇవ్వడానికి ప్రయత్నించి ఉంటారు. వారు ఏ డెప్త్‌లో రాశారో ఆ డెప్త్‌లోకి, ఆ పరిస్థితిలోకి మనం ట్యూన్ అయి ఆలోచించగల మానసిక వికాసం, ఓపికా, తీరికా లేకపోవచ్చు. అలాంటప్పుడు ఆయా పోస్టులను పైపైన చదివేసి 'ఇలా ఎందుకు రాశారు.. ఇది తప్పు' అంటూ మన ఇష్టానుసారం కామెంట్లు రాయడం సరైనది కాదు. లోతైన భావాలకూ అందరికీ సులువుగా అర్థమయ్యేలా అక్షరరూపం ఇవ్వడం సులువైన వ్యవహారం కాదు. అదీగాక ఒక పోస్ట్ రాసిన వ్యక్తి యొక్క అంతరంగం స్థాయిలోకి వెళ్లి ఆలోచిస్తేనే ఆ పోస్టులో అతను పలికించదలుచుకున్న భావం అర్థమవుతుంది. అదేదీ ఆలోచించక ఇష్టానుసారం మనం కామెంట్ రాశామంటే బ్లాగర్ స్ఫూర్తిని దెబ్బతీసినట్లే అవుతుంది. ఇకపోతే కొన్ని పోస్టులు మనకు నచ్చవు. నిజంగా అలాంటి విషయాల పట్ల మనం నియంత్రించుకోలేనంత అసంతృప్తి ఉన్నట్లయితే వాటిని కామెంట్ రాయాలి తప్ప.. వీలైనంత వరకూ అలాంటి నచ్చని విషయాల జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఒక బ్లాగర్‌కి అంతకుముందు ఇతరులు ఇచ్చిన కామెంట్లు, వాటిని అతను తన రిప్లైల ద్వారా ఎలా ప్రతిస్పందించారన్న దాన్ని బట్టి మనం రాసే వాటికి ఎటువంటి స్పందన వస్తుందన్నదీ కొంతవరకు అంచనా వేయవచ్చు. నచ్చని విషయాలను మనం మంచిగా ఖండించడానికి కామెంట్ రాశామనుకోండి.. అవతలి వ్యక్తి వాదించడం మొదలెడితే మన టైమూ, ఆలోచనలు వృథా అవడం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు.

## ఊహాజనిత ప్రపంచం మాత్రమే

ఎందరో బ్లాగుల్లో చాలా చక్కగా రాస్తున్నంత మాత్రాన అందరూ నిజజీవితంలో అలాంటి ఉదాత్త ఆలోచనలు కలిగిన వారు అని గుడ్డిగా నమ్మలేం. ఒక మనిషి జీవితంలో మనం తెలుసుకోలేని ఎన్నో అజ్ఞాత కోణాలుంటాయి. అందుకే బ్లాగు రాసే ఒక బ్లాగర్‌గా తోటి బ్లాగర్లతో పరిచయాలు కేవలం బ్లాగుల్లో ఆలోచనలు పంచుకునే వరకూ మాత్రమే ఉంటే మంచిది. ఇక్కడొక విషయం ప్రస్తావిస్తాను. గత రెండేళ్లుగా బ్లాగు రాస్తున్న ఒక బ్లాగర్‌గా నాకూ తెలుగు బ్లాగులోకంలో కొందరు సహ బ్లాగర్లతో పరిచయాలు ఉన్నాయి.

### బ్లాగుల్లో ఏం రాసుకోవచ్చు?

అన్ని వయస్సుల వారూ ఇంతకుముందు మనం చెప్పుకున్నట్లు పెద్దగా సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా బ్లాగు ప్రారంభించుకుని రాయవచ్చు. బ్లాగుల్లో వ్యాసాలు, కథలు, కవితలు, హాస్యం, ఆధ్యాత్మిక విషయాలు, రాజకీయాలు, సాహిత్యం, వంటలు, కుటుంబ సంబంధ విషయాలు, మానవ సంబంధాలు, మానసిక విశ్లేషణలు.. ఇలా చెప్పుకుంటూ పోతే బ్లాగుల్లో ఏమైనా రాసుకోవచ్చు. బ్లాగుల్లో తమ పెయింటింగ్‌లు, ముగ్గులు, తాము కలెక్ట్ చేసిన స్టాంపుల వివరాలు వంటి అన్ని రకాల హాబీలను పొందుపరిచేవారున్నారు. అలాగే తాము తిరిగిన ప్రదేశాల గురించి యాత్రా విశేషాలు, పక్షుల గురించి, రైతుల సమస్యల గురించి.. ఇలా ఒకటేమిటి దేని గురించైనా ఎంచక్కా రాసుకోవడానికి బ్లాగులు సరైన వేదిక. మన మానసిక ఆలజడుల నుండి మనసుకి కొద్దిపాటి ఊరటని అందించే చక్కని మాధ్యమం బ్లాగింగ్. పరిమితులు ఎరిగి దాన్ని చక్కగా సాగించవచ్చు.

### ఆన్‌లైన్ వీడియో ఛాట్ సదుపాయం

మీ ఫ్రెండ్స్‌తో, బంధువులతో వీడియో ఛాట్ చెయ్యాలంటే Yahoo Messenger, Skype, Google Talk వంటి ఛాట్ క్లయింట్లని ఇన్‌స్టాల్ చేసుకోలసి ఉంటుంది కదా! ఒకవేళ మీరు అర్జెంటుగా ఊరెళ్లారనుకుందాం. అక్కడ ఉన్న కంప్యూటర్లో నెట్ ఒక్కటి ఉండి ఈ ప్రోగ్రాములేవీ లేవనుకుందాం. అలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఉపయోగపడే ఆన్‌లైన్ వీడియో ఛాట్ సర్వీసే www.tokbox.com అనేది. ఇందులో అకౌంట్ క్రియేట్ చేసుకుని ఎలాంటి క్లయింట్ డౌన్‌లోడ్ చేసుకోవలసిన పనిలేకుండా ఏ సిస్టమ్ నుండైనా వెబ్‌కామ్ ద్వారా మీ ఫ్రెండ్స్‌తో వీడియో ఛాట్ చేసుకోవచ్చు.

### పోర్టబుల్ CCleaner తీసుకెళ్లొచ్చు — TIP

కంప్యూటర్లో వృథాగా ఉండే టెంపరరీ ఫైళ్లని, ఇంటర్నెట్ హిస్టరీని, రిజిస్ట్రీలో వృథా ఎంట్రీలను, రీసెంట్ ప్రోగ్రాముల హిస్టరీని.. ఇతర అనేక అంశాలను తొలగించే శక్తివంతమైన ఉచిత క్లీనింగ్ ప్రోగ్రామ్ అయిన CCleaner యొక్క పోర్టబుల్ వెర్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో లభిస్తోంది. http://computerera.co.in/short/porccleaner/ అనే లింకు నుండి దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని మీ పెన్‌డ్రైవ్‌లో కాపీ చేసుకుని ఎక్కడికైనా తీసుకువెళ్లవచ్చు.

Windows 7 ఆపరేటింగ్ సిస్టమ్‌తో పాటు Windows Media Player 12 వెర్షన్ సాఫ్ట్‌వేర్ అందించబడుతోంది.

మేమందరం కలిసి ఇంటర్నెట్‌లో తెలుగు భాష వాడకాన్ని విస్తృతం చెయ్యడం కోసం కొన్ని కార్యక్రమాలూ చేసి ఉన్నాం. అయితే ఇలా నేరుగా పరిచయాలు సృష్టించుకోవడానికి, తోటి బ్లాగర్ల వ్యక్తిత్వంపై ఎంతో కొంత అవగాహన కలగడానికి దాదాపు అందరం చాలా సమయం తీసుకున్నాం. అప్పుడు మాత్రమే కలిసి పనిచేస్తున్నాం. ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. తోటి బ్లాగర్‌తో పరిచయం పెంచుకునేటప్పుడు ఏదో ఆశించి పరిచయాలు పెంచుకోకండి. దానివల్ల ఇద్దరూ ఇబ్బందిపడతారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకూ ఈ ఊహాజనిత ప్రపంచంలో కొన్ని పరిమితులకు లోబడి ప్రవర్తిస్తే మంచిది. మనం మెచ్యూర్డ్‌గా ఉంటే ఏది ఎంతవరకూ సమ్మతమో ఆ సందర్భానికి తగ్గట్లు మనకే స్ఫురిస్తుంది.

## వ్యక్తిగతమైన దాడుల విషయంలో..

మిగతా అన్ని రంగాల్లో మాదిరిగానే బ్లాగు ప్రపంచంలో కూడా మన రాతల్ని, ఎదుగుదలని ఓర్వలేని వారు ఉంటారు. ఒక్కోసారి మీరు రాసిన బ్లాగ్ పోస్ట్‌లోని అంశం నచ్చకపోతే దాన్ని ఆధారంగా చేసుకుని నిందిస్తూ, ద్వేషం పెంచుకునే వారుంటారు. ఒకరు ఆవేశపూరితంగా మనల్ని స్థాయికి మించి మన బ్లాగ్ పోస్ట్‌కి విమర్శిస్తూ కామెంట్లు రాస్తుంటే comment moderation ఎనేబుల్ చేసుకుని అలాంటి కామెంట్లని తొలగించడం ఉత్తమం. ఇతరులను విమర్శించడానికే కొందరు బ్లాగులు ప్రారంభించే వారుంటారు. అలాంటి వారిని వారి ఖర్మానికి వదిలేయడం తప్ప ఏమీ చెయ్యలేం. తమని తాము ప్రక్షాళించుకోలేక ఇతరులని విమర్శించడానికే ఎంత విలువైన కాలాన్నీ, బుర్రనీ వృధా చేస్తున్నారో వారు అర్థం చేసుకునే లోపల వారెందుకూ పనికిరాని వారుగా తయారవుతారు. ముఖ్యంగా మనం ఓ మంచి బ్లాగ్ నిర్వహిస్తున్నామంటే, మనం చేస్తున్నది, మనం రాసేది నూటికి నూరుశాతం కరెక్ట్ అని మన మనఃసాక్షికి అనిపిస్తే ఇతరుల గురించి ఆలోచించవలసిన అవసరం లేదు.

## బ్లాగింగ్ వ్యసనంలో చిక్కుకోకుండా..

ఎంత మంచి అభిరుచి అయినా ఒక పరిమితి దాటితే వ్యసనమై కూర్చుంటుంది. అలా వ్యసనమైనది మన విలువైన సమయాన్ని హరిస్తుంటుంది. బ్లాగింగ్‌కి వ్యసనం అయ్యే లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఎప్పుడూ ఏదో ఒకటి రాస్తూ మన ఉనికిని చాటాలనుకోవడం, ఇతరులు ఏం రాస్తున్నారో పొల్లుపోకుండా పరిశీలిస్తూ వారిని పొగుడుతూ, తెగుడుతూ కామెంట్లు రాయడం, బ్లాగు ప్రపంచంలో ఎలాగైనా గొప్ప స్థాయికి ఎదగాలని ఆరాటపడడం.. ఇలా మనసావాచాకర్మణా అధికసమయం బ్లాగుల గురించి ఆలోచిస్తుండడం వల్ల సామాజిక జీవితానికి దూరంగా వెళ్లిపోతాం. రోజువారీ జీవితంలో ఓ అరగంటో, గంటో, లేదా ఖాళీగా ఉన్నప్పుడో కాసేపు అలా తొంగి చూడవలసిన స్థాయి అభిరుచిగానే బ్లాగింగ్‌కి పరిమితం అవండి తప్ప బ్లాగింగే ప్రపంచం అన్నట్లు అందులో పూర్తిగా మునిగిపోవడం శ్రేయస్కరం కాదు. శ్రుతిమించితే ఛాట్‌రూమ్‌లు ఎంత నష్టం కలిగిస్తాయో సమయం విషయంలో బ్లాగింగ్ కూడా అంతే స్థాయిలో సమయాన్ని వృధా చేస్తుంది.



## మహిళా బ్లాగర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు

బ్లాగింగ్‌ని ఒక చక్కని వ్యాపకంగా, అభిరుచిగా ఎంచుకునే మహిళలు కూడా కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. తమ బ్లాగు పోస్ట్‌లలో, ప్రొఫైళ్లలో తమ ఫొటోలు పెట్టడం, ఇ-మెయిల్ అడ్రస్‌లు బ్లాగ్ ద్వారా ఇతరులకు తెలియజేయడం, బాగా వ్యక్తిగతమైన సమాచారం బ్లాగు పోస్ట్‌ల ద్వారా పంచుకోవడం వంటి అంశాలకు దూరంగా ఉండడం మంచిది. అలాగే కామెంట్ మోడరేషన్‌ని ఎప్పుడూ ఎనేబుల్ చేసి పెట్టుకోండి. మీకు ఏ విధంగానైనా అక్షేపణీయమైన కామెంట్లు వస్తున్నట్లయితే తెలుగు బ్లాగు గూగుల్ గుంపు ద్వారా ఇతర బ్లాగర్ల దృష్టికి ఆ సమస్యని వీలున్నంత మేర తీసుకువచ్చి అలాంటి వ్యక్తుల ఆటకట్టించడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా ఇతర బ్లాగర్ల మాదిరిగానే మహిళా బ్లాగర్లు కూడా వివాదాస్పదమైన అంశాల జోలికి వెళ్లకపోవడం శ్రేయస్కరం. టెక్నాలజీ చాలా ప్రయోజనకరమైనది. నిజంగా బ్లాగులు అనే సాంకేతిక మాధ్యమం ద్వారా ఎందరో తమ అంతరంగాలను ఆవిష్కరించి తమ రచనాపాటవాన్ని ప్రదర్శించడానికి అవకాశం కలుగుతోంది. అయితే అదే టెక్నాలజీ మనం కొద్దిగా ఏమరుపాటుగా ఉంటే దుర్వినియోగం చెయ్యబడే, మనసులను గాయపడేలా చేసే అవకాశమూ ఉంది.

## చివరిగా..

బ్లాగులను పబ్లిక్ డైరీలుగా వ్యవహరిస్తుంటారు. అంతమాత్రాన డైరీలో రాసుకోవడానికి అర్హత పొందిన ప్రతీ అనుభూతీ బ్లాగులో ప్రచురించడానికి యోగ్యమైనది కాదు. కొన్ని భావాలను మనసులోనే పదిలపట్టుకుని జ్ఞాపకాల అరల్లో భద్రం చేసుకుంటే బాగుంటుంది. ఏదేమైనా బ్లాగింగ్ అనేది ఇప్పటి తరం వత్తిడులను కొంతవరకూ దూరం చేసే చక్కని వ్యాపకం!!

## ఐకాన్ల పొజిషన్‌ని సేవ్/రిస్టోర్ చేయడానికి

మన కంప్యూటర్లో desktopపై అనేక ప్రోగ్రాములు, డాక్యుమెంట్ల ఐకాన్లని పొందికగా అమర్చుకున్నామనుకోండి. వాటిని ఎవరైనా చిందరవందరగా మూవ్ చేస్తే తిరిగి మనకు నచ్చిన ప్రదేశాల్లో ఆ ఐకాన్లని రిస్టోర్ చేసుకోవడానికి http://www.snapfiles.com/get/iconrestore.html అనే లింకులో లభించే Icon Restore అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేశాక ఈ ఆప్షన్లు వస్తాయి.




## Sony Ericsson ఫోన్ల థీమ్‌లు తయారీకి.. TIP

మీవద్ద Sony Ericsson W705, W902, C905, Z780, G900, W760,, Z555, W350, P990, T650, T250 వంటి వివిధ మోడళ్లకు చెందిన ఏదో ఒక ఫోన్ ఉన్నట్లయితే మీ ఫోన్‌లో మీకు నచ్చిన విధంగా థీమ్‌ని రూపొందించుకోవడానికి వీలుగా **Sony Ericsson Theme Creator** అనే ప్రోగ్రామ్ ఒకటి లభిస్తోంది. దీన్ని http://computerera.co.in/short/sonytheme/ అనే లింక్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ఫోన్ మోడల్ ఎంచుకుని కావలసిన ఫొటోలతో నచ్చినట్లు థీమ్‌ని రూపొందించుకోవచ్చు.




ఫొటోషాప్‌లో తక్కువ సైజ్ ఉన్న ఇమేజ్‌ని రిజల్యూషన్ పెంచడానికి ప్రయత్నిస్తే పిక్సెళ్ల మధ్య ఎక్కువ గ్యాప్ వచ్చి, పాడవుతుంది.



FOR SURE SUCCESS READ
విజేతకాంపిటీషన్స్
DSC SGT BOOKS
D.S.C S.G.T Secondary Grade Teachers Language Pandits & P.E.T ENGLISH Upto 10th Class Standard
Rs.139/-
D.S.C S.G.T Secondary Grade Teachers ALL IN ONE
Rs.299/-
D.S.C-SGT విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం EDUCATIONAL PSYCHOLOGY
Rs.119/-
DSC - SGT (D.Ed SYLLABUS ఆధారంగా) మెథడాలజీ Made Easy
Rs.129/-
DSC-SGT కంటెంట్
Rs.129/-
DSC-SGT TOP 16 MODEL PAPERS NEW PATTERN
Rs.69/-
EVER LATEST కరెంట్ అఫైర్స్ 2009 APPSC GROUP-I, II & IV, DAO, DSC, ASO, Jr.Lecturers, SBI Clerks, Po's, SI, Constables, SSC, RRB EXAMS
Rs.69/-
EVER LATEST జనరల్ నాలెడ్జ్ Special Book for D.S.C SGT, SCHOOL ASSISTANTS, TELUGU PANDITS HINDI PANDITS
Rs.149/-
DSC-SGT TOP 34 MODEL PAPERS 2006 2004 2002 2001 2000 1998 1996 1995 1994
Rs.99/-
విజేతకాంపిటీషన్స్ పోటీ పరీక్షల్లో నెంబర్ 1 పత్రిక రూ. 20
ప్రతి సంచికతో స్పెషల్ బుక్‌లెట్ మరియు ఎంప్లాయ్‌మెంట్ టుడే ఉచితం
విజేతకాంపిటీషన్స్
పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.
2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399


M. Ruthvik




## మీ డౌట్స్ పంపించవలసిన అడ్రస్

**ANY DOUBTS PLEASE**

303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyd.

సమయాభావం వల్ల ఫోన్/మెయిల్ ద్వారా డౌట్స్ చెప్పబడవు, సహకరించండి.

## ఉచిత ఇంగ్లీషు డిక్షనరీ సాఫ్ట్‌వేర్ ఏదైనా ఉందా?

◆ ఆఫ్‌లైన్ డిక్షనరీ సాఫ్ట్‌వేర్ల కోసం వెదుకుంటే పలు సాఫ్ట్‌వేర్లు కన్పించాయి కానీ అన్నీ పెయిడ్ వెర్షన్లు. ఏదైనా ఉచిత సాఫ్ట్‌వేర్ ఉంటే తెలుపుతారా?

*- రవీంద్రనాథ్, విశాఖపట్నం*

- http://www.sequencepublishing.com/thesage.html అనే లింకులో **TheSage** పేరిట ఉచిత డిక్షనరీ, thesaurus సాఫ్ట్‌వేర్ లభిస్తోంది. కమర్షియల్ వెర్షన్లకు ధీటుగా ఇందులో 1,45,000 రిఫరెన్స్‌లు, రెండు లక్షలకు పైగా నిర్వచనాలు పొందుపరచబడి ఉన్నాయి. synonyms, antonyms, hyponyms, metonyms తదితర అంశాలు లభిస్తున్నాయి. ఈ సాఫ్ట్‌వేర్




టాబ్డ్ స్వరూపాన్ని కలిగి ఉండడం వల్ల ఒకేసారి పలు టాబ్‌లలో అనేక డెఫినిషన్లని వెదికి పట్టుకోవచ్చు. Vista వరకూ అన్ని విండోస్‌లపై పనిచేస్తుంది.

## ఒకేసారి పలు అప్లికేషన్లు లోడ్ చేయవచ్చా?

◆ కంప్యూటర్‌ని ఆన్ చేసిన తర్వాత నేను రెగ్యులర్‌గా వాడే నాలుగైదు అప్లికేషన్లని అవన్నీ ఒకే క్లిక్‌తో ఒకదాని తర్వాత ఒకటి ఓపెన్ చెయ్యబడేలా రన్ చేసే మార్గం ఏదైనా ఉందా?

*- ఆర్. కౌశిక్, వరంగల్*

- మీరు చెప్పిన పనిని బ్యాచ్ ఫైళ్లని రన్ చెయ్యడం ద్వారా ఎలా చేయవచ్చో ఇటీవలి 'కంప్యూటర్ ఎరా' సంచికల్లో వివరించడం జరిగింది. ఓసారి తిరగేయండి. అలాగే ఇదే పనిని చేసిపెట్టడానికి http://tinyurl.com/utilityLauncher అనే లింకులో లభించే **Utility Launcher** అనే ఉచిత ప్రోగ్రామ్ కూడా ఉపయోగపడుతుంది. దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత unzip చేసి ఆ ప్రోగ్రామ్‌ని రన్ చేసి Menuలో Add a Utility to List అనే ఆప్షన్‌ని ఉపయోగించి ఒకదాని తర్వాత ఒకటి మీరు ఏయే ప్రోగ్రాములను వరుసగా రన్ చెయ్యదలు




చుకున్నారో వాటిని ఎంచుకుంటూ ఉండాలి. చివరిగా Save Current Utility List అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి.. ఇకపై అన్నీ ఒకేసారి రన్ చేయవచ్చు.

## ఇన్‌స్టాల్ అయిన వాటి వివరాలు తెలుసుకోవడం

◆ నా కంప్యూటర్లో ఏయే సాఫ్ట్‌వేర్లు ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నాయో వాటి వెర్షన్ నెంబర్లతో సహా ఆటోమేటిక్‌గా ఒక notepad ఫైల్‌లో సేవ్ చేసుకునే మార్గం ఏదైనా ఉంటే తెలుపగలరు.

*- ఎం. శ్రీనివాసరావు, మధిర*

- Start>Run కమాండ్‌బాక్స్‌లో cmd అని టైప్ చేసి కమాండ్ ప్రాంప్ట్ వద్దకు వెళ్లండి. అక్కడ **wmic** అనే కమాండ్‌ని టైప్‌చేసి ఎంటర్ చేసిన తర్వాత




## 3Dలో ఆకర్షణీయంగా ఇమేజ్ సెర్చ్ చేయడం

సహజంగా మనకు కావలసిన ఇమేజ్‌లు, వీడియోల కోసం Google Images, Youtube వంటి సైట్లపై ఆధారపడుతూ ఉంటాం కదా! ఒకవేళ మీరు firefox బ్రౌజర్‌ని వాడుతున్నట్లయితే www.coolaris.com అనే సైట్‌కి వెళ్లి Coolaris 1.9 అనే చిన్న addonని ఇన్‌స్టాల్ చేసి firefoxని రీస్టార్ట్ చేశాక Launch Cooliris అనే ఆప్షన్ ఒకటి firefox toolbarలోకి వచ్చి చేరుతుంది. అది క్లిక్ చేసి search బార్‌లో మనకు కావలసిన ఇమేజ్‌లు, వీడియోల కీవర్డ్‌లు ఎంటర్ చేస్తే మౌస్‌తో డ్రాగ్ చేసుకుంటూ వెళ్లే కొద్దీ 3D రూపంలో మూవ్ అవుతూ ఇమేజ్‌లు, వీడియోలు చూపించబడతాయి.

## ఇన్‌స్టాల్ అయిన గేమ్‌ల కీలను తెలుసుకోవడం TIP

మీ కంప్యూటర్లో ఇప్పటికే ఇన్‌స్టాల్ అయిన గేమ్‌ల యొక్క సీరియల్ నెంబర్లు రాసిపెట్టుకోవడం మర్చిపోయి ఉన్నారా? అయితే ఆయా ఇప్పటికే ఇన్‌స్టాల్ అయి ఉన్న గేమ్‌ల యొక్క కీలను తెలుసుకోవడానికి Game Key Revealer అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. సీరియస్‌గా గేమ్‌లు ఆడేవారికి సుపరిచితమైన వందలకు పైగా పలు రకాల గేమ్‌ల యొక్క సీరియల్ నెంబర్లని, అవి ఇప్పటికే మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ అయి ఉంటే ఈ సాఫ్ట్‌వేర్ రిట్రీవ్ చెయ్యగలుగుతుంది. http://www.technobuzz.net/serial-key-of-games/ అనే లింకు నుండి దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

Start మెనూలో Network Connections ఆప్షన్ కన్పించకుండా gpedit.msc ద్వారా గ్రూప్ పాలసీలో సెట్టింగులు చేయవచ్చు.

path ఆటోమేటిక్‌గా wmic:root\cli> అనే మాదిరిగా మారుతుంది. ఇలా పాత్ మారిన తర్వాత /output:C:\install.txt product get name,version అనే కమాండ్‌ని టైప్‌చేయండి. కొద్ది క్షణాలకు ఆ కమాండ్ ఎగ్జిక్యూట్ చెయ్యబడి తిరిగి పాత్ వస్తుంది. ఇప్పుడు C డ్రైవ్‌లోకి వెళ్లి install.txt అనే ఫైల్‌ని డబుల్‌క్లిక్ చేసి ఓపెన్ చేస్తే మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ అయిన సాఫ్ట్‌వేర్ల పేర్లు, వాటి వెర్షన్ నెంబర్లు ఒక జాబితాగా కన్పిస్తుంటాయి.

## MSI ప్యాకేజీలను వెలికి తీయవచ్చా?

◆నేను నెట్ నుండి కొన్ని సాఫ్ట్‌వేర్లని డౌన్‌లోడ్ చేసుకున్నప్పుడు అవి .MSI ఎక్స్‌టెన్షన్ నేమ్‌తో ఉంటున్నాయి. నేరుగా డబుల్‌క్లిక్ చేస్తే ఇన్‌స్టాల్ అవుతున్నాయి. అయితే కొన్ని msi ఫైళ్లు ఎన్నిసార్లు డౌన్‌లోడ్ చేసినా installation package corrupted అనే మెసేజ్ చూపిస్తున్నాయి. అలాంటి msi ఫైళ్లని un pack చేసుకోవడం ఎలాగో చెప్పగలరు!

**- చక్రవర్తి, రావులపాలెం**

- **Less MSIerables** అనే చిన్న టూల్ మీకు ఉపయోగపడుతుంది. http://tinyurl.com/msiextractor అనే లింకు నుండి దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేశాక రన్ చేసి మీకు ఏ .msi ఫైల్ అయితే సమస్యాత్మకంగా ఉందో దాన్ని బ్రౌజ్ చేస్తే క్రింది చిత్రంలోని విధంగా ఆ .msi ఫైల్‌లో అంతర్గ




తంగా ప్యాక్ చెయ్యబడి ఉన్న ఇతర ఫైళ్ల జాబితా చూపించబడుతుంది. వాటిలో ఒక్కొకటి ఎంపిక చేసుకుని క్రింద కన్పించే Extract అనే బటన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది. ఈ పద్ధతిని అనుసరించి MSI ప్యాకేజీలో డామేజ్ అయిన ఫైల్ ఏదో గుర్తించి దాన్ని మినహాయించి ఇతర ఫైళ్లని పొందవచ్చు.

## పనిచేయని లింకులను తొలగించుకోవాలి..

◆నేను firefox బ్రౌజర్‌ని వాడుతున్నాను. Bookmarks ఫోల్డర్ ద్వారా నాకు నచ్చిన అనేక సైట్లని బుక్‌మార్క్ చేసుకున్నాను. అయితే వాటిలో ఏయే లింకులు ప్రస్తుతం పనిచేస్తున్నాయో తెలియట్లేదు. కొన్ని సైట్లు డూప్లికేట్ బుక్‌మార్క్‌లు అయి ఉన్నాయి. వాటిని తొలగించడం ఎలా?

**- వినోద్‌వర్మ, మచిలీపట్నం**

- Firefox, Internet Explorer, Opera, Netscape వంటి వివిధ బ్రౌజర్లలో మనం సేవ్ చేసుకున్న బుక్‌మార్క్‌లను విశ్లేషించి వాటిలో ఏయే లింకులు




పనిచేస్తున్నాయో టెస్ట్ చెయ్యడానికి **AM-Deadlink** అనే చిన్న సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. దీన్ని http://tinyurl.com/amdeadlink అనే లింకు నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మీరు ఏ బ్రౌజర్‌ని వాడుతున్నారో ఆ పేరుని ఎంచుకుని bookmarks.htm ఫైల్ యొక్క లొకేషన్‌ని చూపిస్తే సరిపోతుంది. దాంతో ఆ బ్రౌజర్‌లో స్టోర్ అయిన బుక్‌మార్క్‌ల జాబితా వస్తుంది. ఇప్పుడు పైన గ్రీన్ కలర్‌లో ఉండే రైట్ (right) బటన్‌ని క్లిక్ చేస్తే ఆయా లింకులను పనిచేస్తున్నాయో లేదో విశ్లేషించబడతాయి. అలాగే ఈ టూల్ సాయంతో డూప్లికేట్ బుక్‌మార్క్‌లను కూడా గుర్తించి వాటిని తొలగించుకోవచ్చు.

## Thumbnail previewని డిసేబుల్ చేసుకోవడం

◆ మా కంప్యూటర్లో ఇమేజ్‌లకు, మూవీలకు My Computerలో థంబ్‌నెయిల్ ప్రివ్యూ చూపించబడకుండా డిసేబుల్ చేసుకోవచ్చా?

**- నిరుపమ, చిత్తూరు**

- మూవీలు, మీడియా ఫైళ్ల యొక్క thumbnail previews చూపించబడకుండా ఉండాలంటే Start>Run కమాండ్‌బాక్స్‌లో **regsvr32 /u shmedia.dll** అనే కమాండ్‌ని ఉపయోగించండి. అలాగే ఇమేజ్‌ల యొక్క థంబ్‌నెయిల్ ప్రివ్యూలు వద్దనుకుంటే అదే కమాండ్‌బాక్స్‌లో **regsvr32 /u shimgvw.dll** అనే కమాండ్‌ని ఉపయోగించండి. దీంతో ప్రివ్యూలు డిసేబుల్ చెయ్యబడతాయి. ఒకవేళ అవి మళ్లీ కావాలంటే అవే కమాండ్లని /u అనే పారామీటర్‌ని తొలగించి start>run బాక్స్‌లో ఉపయోగిస్తే సరిపోతుంది. ●




## డీఫ్రాగ్‌మెంటర్ ఇన్‌స్టాల్ అవలేదని మెసేజ్..

XP ఆపరేటింగ్ సిస్టమ్ ఉన్న కంప్యూటర్లో ఏవైనా డ్రైవ్‌లను defragment చెయ్యడానికి ప్రయత్నిస్తుంటే The Disk defragmenter is not installed on your computer అనే ఎర్రర్ మెసేజ్ కొంతమందికి వచ్చే అవకాశముంది. అలాంటప్పుడు Start>Runలో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\explorer\MyComputer\DefragPath అనే స్ట్రింగ్ వేల్యూని డబుల్‌క్లిక్ చేసి **C:\Windows\system32\dfrg.msc %c:** అనే పాత్‌ని సెట్ చేసి OK ప్రెస్ చేసి సిస్టమ్‌ని రీస్టార్ట్ చేసి ప్రయత్నించండి.

## మెనూలతో డివిడిలు క్రియేట్ చేసుకోవడం TIP

మీవద్ద డివిడి రైటర్ ఉండి AVI, MPEG, DivX, XVid, VOB వంటి వివిధ ఫార్మేట్లకు చెందిన వీడియో ఫైళ్లు ఉన్నట్లయితే వాటిని ఆకర్షణీయమైన మెనూలతో కూడిన డివిడి డిస్క్‌లుగా రైట్ చేసుకోవడానికి http://computerera.co.in/short/dvd/ అనే లింకులో లభించే DVDStyler అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. వేర్వేరు ఆడియో/వీడియో ఫార్మేట్లకు చెందిన ఫైళ్లని ఒకే డివిడిలో రైట్ చేసుకోవడానికి కూడా ఇది వీలుకల్పిస్తుంది. అలాగే మెనూలోని బటన్ల యొక్క ఫాంట్, కలర్ మొ.లైనవి మార్చుకోవచ్చు.

EXE ఫైళ్లని నేరుగా గానీ, జిప్ చేసి గానీ Gmail అటాచ్‌మెంట్లుగా పంపించడానికి వీలుపడదు. ఫైల్ షేరింగ్ సైట్లని ఆశ్రయించాలి.



# అడోబ్ ఫోటోషాప్

**ఇంతవరకూ...**

ఆకర్షణీయమైన మల్టీమీడియా ప్రజంటేషన్ల రూపకల్పనలో ఉపయోగించే వివిధ ఆడియో, వీడియో, ఇమేజ్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ల గురించి, ప్రసిద్ధిగాంచిన ఇమేజ్ ఫైల్ ఫార్మేట్ల గురించి, మల్టీమీడియా ప్రజంటేషన్ల రూపకల్పనలో కీలకభూమిక పోషించే విభిన్న అంశాల గురించి, Adobe Photoshop ఇంటర్‌ఫేస్, టూల్‌బార్, Options Bar, Palettes, Preferences గురించి కొత్త ఇమేజ్ సైజ్, ఫొటోషాప్ టూల్స్ గురించి, ఫ్లోటింగ్ ప్యాలెట్లు, నేవిగేషన్ టూల్స్, సైజ్, లేయర్లు, కలర్ ఛానెళ్ల గురించి చెప్పుకున్నాం.

## Layerపై ఎరేజర్ టూల్‌ని ఉపయోగించడం

పలు లేయర్లు కలిగి ఉన్న ఇమేజ్‌ని ఎడిట్ చేసే సమయంలో మీరు బ్యాక్‌గ్రౌండ్ లేయర్‌పై పనిచేస్తున్నట్లయితే eraser టూల్ ప్రస్తుతం బ్యాక్‌గ్రౌండ్ కలర్‌గా ఏ రంగు ఎంపిక చెయ్యబడి ఉందో ఆ రంగుతో బ్యాక్‌గ్రౌండ్ లేయర్‌పై పెయింట్ చేస్తుంది. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఒక లేయర్‌ని ట్రాన్స్‌పరెన్సీ కోసం, ఇమేజ్ పిక్సెళ్ల కోసం layers palette నుండి lockని తొలగించినట్లయితే.. eraser టూల్ తాను చేసిన పెయింట్‌ని తొలగించి ఆ పెయింట్ క్రింద ఒరిజినల్‌గా ఉన్న ఇమేజ్ భాగాన్ని చూపిస్తుంది.

## Eraserని కొద్దిమొత్తంలో అప్లై చేయాలంటే..

ఒక ఇమేజ్‌పై eraser టూల్‌ని ఉపయోగిస్తున్నప్పుడు ఒక్కసారి ఫొటోషాప్‌లో పైన కన్పించే options barని పరిశీలనగా చూస్తే డీఫాల్ట్‌గా దాని విలువ 100% సెట్ చెయ్యబడి కన్పిస్తుంది. ఒకవేళ ఇమేజ్ కూడా ఛాయామాత్రంగా



చూపించబడుతూ eraser టూల్‌ని ఉపయోగించాలంటే options barలోకి వెళ్లి eraser టూల్ యొక్క opacityని మార్చుకోవాలి. ఇక్కడ ఉదా.కు.. 90% విలువను సెట్ చేశామనుకుందాం.. ఎరేజర్ టూల్‌తో మనం ఇమేజ్‌పై ఏ ప్రదేశంలో అయితే పెయింట్ చేస్తున్నామో అక్కడ 90% వరకూ ఇమేజ్ ప్రాంతం చెరిపివేయబడి 10% మాత్రమే ఇమేజ్ కన్పిస్తుంటుంది. పై చిత్రంలో 66% opacityని ఉపయోగించడం జరిగింది. అంటే 34% మాత్రమే ఇమేజ్ యొక్క భాగం మిగల్చబడి 66% వరకూ చెరిపివేయబడిందన్నమాట. అందుకే eraser ఉపయోగించినా కళ్లు స్పష్టంగా కన్పిస్తున్నాయి చూడండి.

## Eraserకీ లేయర్ మాస్క్‌లకూ వ్యత్యాసం

ఫొటోషాప్‌లో layer maskలను ఉపయోగించి కూడా ఒక లేయర్‌లోని అవసరం లేని భాగాన్ని చెరిపివేయవచ్చు. అయితే eraser టూల్ పనిచేసినంత సమర్థవంతంగా ఈ పద్ధతి ఫలితాన్ని ఇవ్వదు. అదీగాక layer mask పద్ధతిని అనుసరించడం వల్ల ఇమేజ్ యొక్క పరిమాణం కూడా పెరుగుతుంది. అదే eraser టూల్‌ని ఉపయోగిస్తే ఇమేజ్ సైజ్ ఏమాత్రం పెరగదు.

## Pencil టూల్‌ని ఉపయోగించి ఎరేజ్ చేయడం

ఫొటోషాప్‌లోని pencil టూల్‌ని సెలెక్ట్ చేసుకుని ఆ సమయంలో options barలో కన్పించే auto erase అనే ఆప్షన్‌ని టిక్ చేసి కూడా ఎరేజ్ చేసుకోవచ్చు. ఒక ప్లెయిన్ బ్యాక్‌గ్రౌండ్‌పై లైన్‌ని గీయవలసి వచ్చినప్పుడు ఈ టెక్నిక్ ఉపయోగపడుతుంది. ఇలా లైన్‌ని గీసేటప్పుడు లైన్‌కి ఏ కలర్ అయితే కావాలనుకుంటారో ఆ కలర్‌ని foreground కలర్‌గా సెట్ చేయండి.



అలాగే ప్లెయిన్ ఇమేజ్ యొక్క కలర్ ఏదైతే ఉందో సరిగ్గా అదే కలర్‌ని బ్యాక్‌గ్రౌండ్ కలర్‌గా సెట్ చేయండి. ఇప్పుడు పెన్సిల్ టూల్‌ని ఉపయోగించి మీకు కావలసిన విధంగా వచ్చేవరకూ draw, erase చేసుకుంటూ వెళ్లడమే. స్క్రీన్‌షాట్లు వంటివి ప్రిపేర్ చేసేటప్పుడు ఈ టెక్నిక్ ఎక్కువ ఉపయోగపడుతుంది.

## Magic Eraser టూల్ వల్ల ప్రయోజనం

ఫొటోషాప్ టూల్‌బార్‌లో eraser టూల్ ఉన్న గ్రూప్‌లోనే magic eraser అనే మరో టూల్ లభిస్తుంది. ఈ టూల్ ఇమేజ్‌లోని బ్యాక్‌గ్రౌండ్ పిక్సెళ్లని తుడిచివేస్తుంది. ఈ టూల్‌ని చాలా జాగ్రత్తగా ఉపయోగించాలి. ఇష్టమొచ్చిన

### Symbian S60 ఫోన్ల కోసం ఉచిత ఏంటీవైరస్

Symbian S60 మొదటి, రెండవ తరం ఆపరేటింగ్ సిస్టమ్‌ని కలిగిన అనేక మోడళ్ల Nokia ఫోన్ల కోసం **ExoVirusStop** అనే శక్తివంతమైన ఏంటీవైరస్ ప్రోగ్రామ్ ఒకటి ఉచితంగా లభిస్తోంది. Nokia E50, Nokia N72, Nokia N70, Nokia N90, Nokia 6682, Nokia 6681, Nokia 6680, Nokia 3230, Nokia 6670, Nokia 6630, Nokia 6260, Nokia N-Gage QD, Nokia 7610, Nokia 6620, Nokia 3660, Nokia 3620, Nokia 6600, Nokia 3600, Nokia N-Gage, Nokia 3650, Nokia 7650 తదితర మోడళ్లపై పనిచేసే దీన్ని exovirusstop.com సైట్ నుండి పొందవచ్చు.

### PDF, DOC వంటివి Google Docsలో.. TIP

మన Gmail అకౌంట్‌కి అటాచ్‌మెంట్లుగా వచ్చిన doc, pdf, xls తదితర డాక్యుమెంట్లని Google Docs ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఓపెన్ చెయ్యమంటారా అని ఆప్షన్ ఒకటి చూపించబడుతూ ఉంటుంది కదా! ఇలా కేవలం జీమెయిల్‌కి వచ్చిన ఫైళ్లనే కాకుండా నెట్ బ్రౌజ్ చేస్తుండగా ఇతర సైట్లలో మనకు తారసపడే ఆయా ఫార్మేట్లకు చెందిన ఫైళ్లని డీఫాల్ట్‌గా Google Docsలో ఓపెన్ చేసుకునేలా అవకాశం కల్పించే firefox addon ఒకటుంది. దాన్ని http://addons.mozilla.org/en-US/firefox/addon/10474లో పొందొచ్చు.

**DRM (Digital Rights Management) అనే పద్ధతి ద్వారా WMV ఫైళ్లు అందరికీ ప్లే అవకుండా ప్రొటెక్ట్ చెయ్యబడతాయి.**

ట్లు ఉపయోగిస్తే ఆ టూల్‌కి తగిలిన ఇమేజ్‌లోని పిక్సెళ్లన్నీ నిర్దాక్షిణ్యంగా క్రింది చిత్రంలోని విధంగా చెరిపివేయబడతాయి. ఇమేజ్‌లోని భాగాలను



సెలెక్ట్ చెయ్యడానికి Magic wand టూల్ ఎలాగైతే ఉపయోగపడుతుందో ఇమేజ్‌లోని భాగాలను గుత్తంగా చెరిపివేయడానికి ఈ magic eraser టూల్ అలా ఉపయోగపడుతుంది. Magic eraser టూల్‌ని ఉపయోగించి ఇమేజ్‌లోని ఏ పిక్సెల్‌పై అయినా క్లిక్ చేసిన వెంటనే ఫొటోషాప్ ఆ పిక్సెల్‌కి సమీపంలో దాదాపు అదే రంగు పిక్సెళ్లు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని ఎంపిక చేసి ఆ యా పిక్సెళ్లని చెరిపివేస్తుంది. ఒకటి కన్నా ఎక్కువ లేయర్లు ఉన్నప్పుడు (క్రింది చిత్రంలో అనుష్క, భూమిక రెండు వేర్వేరు లేయర్లుగా ఎలా ఉన్నాయో అలా) పైన ఉన్న లేయర్‌పై అవసరం లేని భాగాలను తొలగించడానికి magic



eraser టూల్‌ని ఉపయోగిస్తే అంతవరకూ చెరిపివేయబడి ఆ క్రింది లేయర్ లోని ఇమేజ్ మిగులుతుంది. అదే ఒకే ఒక లేయర్ ఉన్న ఇమేజ్‌లపై ఈ టూల్‌ని ఉపయోగిస్తే మాత్రం పైన మొదటి చిత్రంలోని విధంగా ఇమేజ్‌లోని పిక్సెళ్లు తుడిచివేయబడి white, grey బాక్సులు ప్రత్యక్షమవుతాయి. దాదాపు ఒకే రకమైన పిక్సెళ్లతో కూడిన ప్రదేశాలను చెరిపివేయడానికి మాత్రమే ఈ టూల్‌ని ఉపయోగించండి. ఎక్కువ variation ఉన్న పిక్సెళ్లపై ఈ టూల్‌ని ఉపయోగిస్తే సరైన ఫలితాలు లభించవు.

## Magic Eraser టూల్ వాడేటప్పుడు ఆప్షన్లు

Magic eraser టూల్‌ని ఎంచుకున్నప్పుడు options barలో కన్పించే వివిధ




controlsని ఉపయోగించి మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు. అందులో **opacity** ఒకటి ముఖ్యమైనది. ఇంతకుముందు చిత్రంలోని విధంగా రెండు లేయర్లు ఉన్నప్పుడు magic eraser టూల్‌ని ఉపయోగిస్తుంటే ఎంత మేరకు పై లేయర్‌లోని పిక్సెళ్లు చెరిపివేయాలన్నది ఈ opacity అనే సెట్టింగ్ ద్వారా ఎంచుకోవచ్చు. 100% opacity ఉపయోగిస్తే పై లేయర్‌లోని పిక్సెళ్లనీ తొలగించబడి ఆ ప్రదేశంలో క్రింది లేయర్‌లోని భాగం కన్పిస్తుంది. అదే opacityని తగ్గించుకుంటూ పోతే క్రింది లేయర్‌తో పాటు, మనం కోరుకున్న మేరకు పై లేయర్‌లో కూడా కొన్ని పిక్సెళ్లు ఉంచబడతాయి. ఉదా.కు.. పై చిత్రంలో 61% opacityని వాడి magic eraser టూల్‌ని ఉపయోగించగా పైన భూమిక hairలోని కొంత భాగం ఛాయామాత్రంగా కన్పిస్తూ ఆ క్రిందనే అనుష్క ముక్కు, కనుబొమ్మలు కన్పిస్తున్నాయి చూడండి. ఇలాంటి ఫలితం వస్తుంది.

## User All layers ఆప్షన్

Magic eraser టూల్‌ని సెలెక్ట్ చేసినప్పుడు options barలో ఈ ఆప్షన్ కూడా లభిస్తుంటుంది. డీఫాల్ట్‌గా ఇది ఆఫ్ చెయ్యబడి ఉంటుంది. ఈ టూల్‌ని ఆన్ చేసినట్లయితే ప్రస్తుతం మనం magic eraser టూల్‌ని ఇమేజ్‌లోని ఏ భాగంలో వాడుతున్నామో ఆ ప్రదేశంలో అన్ని లేయర్లలో ఉన్న పిక్సెళ్లు పరిగణనలోకి తీసుకోబడి erasing జరుపబడుతుంది. అంటే magic eraser చెరిపివేసేది పై పిక్సెళ్లని మాత్రమే. కానీ ఆ క్రింద లేయర్లలో ఉన్న కలర్ పిక్సెళ్లు కూడా ఎంత మేరకు erasing జరపాలన్నది నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. ప్రత్యేకంగా ఏదైనా అవసరం ఉంటే దీన్ని వాడండి. ఇకపోతే options barలో Anti-aliased అనే మరో ఆప్షన్ లభిస్తుంది. Magic eraser టూల్‌ని ఉపయోగించి ఇమేజ్‌లోని కొంత భాగాన్ని erase చేసే సమయంలో ఎరేజ్ చెయ్యబడే భాగం అంచుల వద్ద స్మూత్ అంచులు వచ్చేలా ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. డీఫాల్ట్‌గా ఈ ఆప్షన్ ఎనేబుల్ చెయ్యబడే



**Anti-aliased లేకుండా** **Anti-aliasedతో**

కన్పిస్తుంది. ఒకవేళ మీకు ప్రత్యేకించి erase చెయ్యబడిన భాగం చుట్టూ పై చిత్రంలోని ఎడమచేతి వైపు భాగంలో మాదిరిగా రఫ్ అంచులు కావాలనుకుంటే ఈ anti-aliased ఆప్షన్‌ని డిసేబుల్ చేసుకోవలసి ఉంటుంది.

**Contiguous:** ఒకే రంగుతో కూడి ఒక దానికి మరొకటి అనుకుని ఉన్న కలర్ పిక్సెళ్లని మాత్రమే magic eraser టూల్ ద్వారా చెరిపివేయాలంటే ఆ టూల్‌ని ఉపయోగించే సమయంలో ఫొటోషాప్ options barలో ఈ contiguous అనే ఆప్షన్‌ని ఎంపిక చేసుకోవాలి. ఒకవేళ ఇమేజ్‌లో ఎక్కడ ఉన్నవైనా ఒకే రంగుతో ఉన్న పిక్సెళ్లన్నీ చెరిపివేయబడాలంటే magic eraser టూల్‌ని ఉపయోగించేటప్పుడు ఈ contiguous అనే ఆప్షన్‌ని డిసేబుల్ చేయవలసి ఉంటుంది. డీఫాల్ట్‌గా ఇది ఎనేబుల్ అయి ఉంటుంది. మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం. ●

### హార్డ్‌డిస్క్ కామ్‌కోడర్లు పిసికి కనెక్ట్ చేసినప్పుడు..

ఇటీవలి కాలంలో mini tape, DVD కామ్‌కోడర్ల స్థానంలో హార్డ్‌డిస్క్ కామ్‌కోడర్లు మార్కెట్లో ఎక్కువగా లభిస్తున్నాయి. వాటిని పిసికి కనెక్ట్ చెయ్యడానికి వీలుగా usb కేబుల్ అందించబడుతుంది. ఆ కేబుల్ ద్వారా camcorderని పిసికి కనెక్ట్ చేసినప్పుడు removable driveగా అది My Computerలో కన్పిస్తుంది. డిస్‌కనెక్ట్ చేసేటప్పుడు Safely remove hardware ఆప్షన్ ద్వారా Stop చేసిన తర్వాత మాత్రమే వాటిని పిసి నుండి తొలగించాలి.

Tracking Cookies ఆధారంగా అడ్వర్‌టైజింగ్ సైట్లు మనం ఎటువంటి సైట్లని ఓపెన్ చేస్తున్నామన్నది తెలుసుకుంటూ ఉంటాయి.


FOR SURE SUCCESS READ
విజేతకాంపిటీషన్స్
DSC HINDI
SCHOOL ASSISTANTS&LANGUAGE PANDITS BOOKS
విజేతకాంపిటీషన్స్
D.S.C
हिन्दी
SCHOOL ASSISTANTS
&
LANGUAGE PANDITS
Also Read
D.S.C Hindi
Model Papers
Study Material
Practice Bits
Box Items
Previous
Question Papers
Rs.249/-
D.S.C
విజేతకాంపిటీషన్స్
SCHOOL ASSISTANTS
&
LANGUAGE PANDITS
हिन्दी
18 MODEL PAPERS
LATEST PATTERN
Rs.99/-
విజేతకాంపిటీషన్స్
EVER LATEST
జనరల్ నాలెడ్జ్
Special Book for D.S.C
SGT, SCHOOL ASSISTANTS, TELUGU PANDITS HINDI PANDITS
Rs.149/-
విజేతకాంపిటీషన్స్
D.S.C
S.G.T Secondary Grade Teachers
Language Pandits & P.E.T
ENGLISH
Upto 10th Class Standard
Rs.139/-
విజేతకాంపిటీషన్స్
పోటీ పరీక్షల్లో నెంబర్ 1
పక్షపత్రిక
రూ. 20
DSC 2008
ప్రతి సంచికతో స్పెషల్ బుక్‌లెట్ మరియు ఎంప్లాయిమెంట్ బుడే ఉచితం
విజేతకాంపిటీషన్స్
పోస్టులో పొందగోరువారు పుస్తకం వెలతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.
2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta,
...500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399

# FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్













**Rs.399/-** **Rs.329/-** **Rs.189/-** **Rs.139/-**

# APPSC GROUP-IV BOOKS













**Two Books Package Rs. 349/-** **Rs.89/-** **Rs.69/-**

# BANK CLERKS & P.O BOOKS













**Rs.249/-** **Rs.119/-** **Rs.299/-** **Rs.89/-**

**విజేతకాంపిటీషన్స్**

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399

# తెలుగు వెలుగులు

పర్ణశాల




## ఘాటైన ఆలోచనలకు నెలవు.. పర్ణశాల

**http://parnashaala.blogspot.com**

తెలుగు బ్లాగ్లోకంలో ఒక సంచలనం సృష్టిస్తున్న బ్లాగరి కత్తి మహేష్‌కుమార్. సినిమాల మీద చిన్నప్పటి నుండీ ఉన్న మోజుతో నవతరంగంలో సినిమాలకు సంబంధించిన వ్యాసాలు రాస్తూ అనుకోకుండా బ్లాగ్లోకంలోకి వచ్చి ఆరునెలలు మాత్రమే ఐనా, అతని బ్లాగు పర్ణశాల ఐనా, అది ఎప్పుడూ వాడిగా, వేడిగా ఉంటుంది అని ఎంతోమంది ఒప్పుకుంటారు. తన ప్రతి టపాతో చిన్నపాటి సునామీలు సృష్టించడం పరిపాటి అయిందని చెప్పవచ్చు. మహేష్ హైదరాబాద్‌లో ఐఓ కమ్యూనికేషన్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు.

మహేష్ తన కాలేజీ కబుర్లతో బ్లాగు రాయడం మొదలెట్టారు. "నా కాలేజీ జీవితం ఒక ఆదర్శ కాలేజీ జీవితం లాంటిదే. చదువూ, అల్లరి వేషాలూ, యవ్వనప్రేమలు, గొడవలూ, అలవర్చుకోదగిన(గ)ని అలవాట్లూ అన్నీ ఉన్నాయి. జీవితాన్ని అర్థం చేసుకునే అన్ని తప్పుల్నీ సావకాశంగా చేసి, అనుభవించి, నేర్చుకున్న జీవితం నా కాలేజీ జీవితం" అంటారు మహేష్. కాలేజీ కబుర్లు-కలహాలు-కన్నీళ్ల గురించి చెప్తూ కాలం గడిచేకొద్దీ ఇంగ్లీషుకి భయపడి కాలేజీ నుండి పారిపోయే ఆలోచనలకు పాతరపెట్టేశాం. మా సీనియరన్నట్లు 'తెలుగోడికి ఇరవై ఆరు అక్షరాలే ఉన్న ఆంగ్లం ఒక లెక్కలోకి రాకూడదు మరి. అక్షరమాల సంఖ్య పరంగా కాకపోయినా, చుట్టుపక్కల మాట్లాడేవాళ్లు మనం మాట్లాడితే తప్పుపట్టనివాళ్లు ఉన్నంతకాలం ఇదో పెద్ద కష్టం కాదనుకుంటా. ఈ స్నేహాలూ, ప్రేమకాని ప్రేమలూ ఇలా సాగుతుండగానే, మన జీవితాన్ని మరింత రంగులమయం చెయ్యడానికి మరిన్ని అనుభవాలు కాచుక్కూర్చున్నాయి. అవే కొన్ని కలహాలూ మరిన్ని కన్నీళ్లు.. అంటూ ఎందరి అనుభూతులనో తట్టి లేపారు.

'పర్ణశాల'లో టపాలు ఎక్కువగా ఆలోచింపజేస్తూ, ఒక్కోసారి విభేదింపజేస్తూ ఎన్నో చర్చలకు దారితీస్తాయి. I think in తెలుగు అంటూ ఇలా అంటారు మహేష్. 'నా మట్టుకూ నాకు తెలుగు మీడియం చదువులకూ, తెలుగు భాషా ప్రగతికీ అస్సలు సంబంధం లేదు. ఇంగ్లీషు మీడియం చదువుల వల్ల మన భాషకు వచ్చే తీవ్రనష్టమూ లేదు. రావాల్సిన నష్టం ఇప్పటికే మన భాషా బోధన, పిల్లలను తెలుగులో కథలు కూడా చదవమని ప్రోత్సహించలేని మన మారుతున్న సామాజిక రచనల వల్ల జరిగిపోయాయ్. అందుకే, భావవికాసం రాకున్నా, ఉద్యోగ వైకల్యం రాకుండా కాపాడే ఇంగ్లీషు చదువులే మిన్న. ఇక తెలుగుని రక్షించాలంటే దాన్ని, మనకు పాఠాలు చెప్పినట్లు చేదు మాత్రలు మింగించినట్లు కాక ప్రేమగా ఉపయోగించే విధానాలు పిల్లలకు నేర్పిద్దాం.. ఇది ఎంత అక్షర సత్యం కదా.

ఎవరి భావాలు వారివి, కాని అప్పుడప్పుడు నా మనోభావాలు దెబ్బతిన్నాయి అనే మాట వింటుంటాము. ముఖ్యంగా రాజకీయాలు, కులమతాలకు సంబంధించి ఎందరికో మనోభావాలు దెబ్బతిన్నాయి అని మొత్తుకుంటారు. అసలు మనోభావాల గోలేంటో నిజంగా దేవుళ్లు, మతాలూ, కులాలూ గత ఐదు సంవత్సరాల్లో ఇంత సున్నితంగా తయారయ్యారా..? నేను హిందువుని, నేను ముస్లింని, దళితుడ్ని, నేను క్రైస్తవుణ్ణి జరిగిన వాటికన్నా, ఈ మనోభావాలు దెబ్బతినే నాటకాల్ని చూసి, నా మనోభావాలు దెబ్బతిన్నాయ్.. నేనేం చెయ్యాలి అంటారు మహేష్.

దైనందిన జీవితంలో ఎదురయ్యే ఎన్నో సంఘటనలు, సమస్యల గురించి పర్ణశాలలో సవివరంగా చర్చించబడ్డాయి. అసలు పెళ్లి ఎందుకు అంటూ 'పెళ్లి' అనే ఒక వ్యవస్థ మానవమనుగడకు చాలా అవసరం అనేది అందరూ అంగీకరించే నిజం. ఇక్కడ సమస్య పెళ్లి అవసరమా? కాదా? అన్నది కాదు. ప్రశ్న కేవలం ఈ విధానంలో అంగీకరింపబడే పెళ్లిళ్లు అవసరమా? అన్నది మాత్రమే. సాంప్రదాయాలూ, కట్టుబాట్లు, ఆచారాల పేర్లతో కొన్ని పరిధులు అప్పటి కాలానికి అనుగుణంగా ఏర్పరుచుకుని వాటినే గుడ్డిగా ఇప్పటికీ ఆచరిస్తూ, అన్యాయమని అనిపించినా, ఆదరించడం అవసరమా అన్నదే మూల సమస్య.. అని ప్రశ్నిస్తారు మహేష్.

'పర్ణశాల' బ్లాగులో అందరికీ నచ్చని రాతలు, తరచూ జరిగే వాడివేడి చర్చలు, ఇతర బ్లాగులలో కనిపించే నిరసన స్వరాలు చూసి బ్లాగరి ఒక భీకరస్వరూపుడు అని ముద్రపడిపోయింది. 'నా విభేధాలు సిద్ధాంతాలతో, ఆలోచనలతో, అభిప్రాయాలతో కానీ వ్యక్తులతో కాదు నాకు అర్థరహితం అనిపించిన సిద్ధాంతాలను నిరసిస్తాను. అలవికాని ఆలోచనలు అనిపించిన వాటిని నిలదీస్తాను. స్వార్థాశయం గల అభిప్రాయాలను తెగనాడతాను. అంత మాత్రాన నాకు వ్యక్తులతో విభేధాలుండవు. కోపాన్ని కూడా ఒక కరుకుపదం కూడా వాడకుండా తెలియజెప్పాలనే నా ప్రయత్నం. కసిని కూడా కసుక్కుమనే పదరహితంగా వెళ్లగక్కాలనే నా ఆశయం. అది ఉద్దేశపూర్వకమే గానీ అవి వ్యక్తుల్ని ప్రశ్నించడానికి కాకుండా వ్యవస్థలోని నాకు తెలిసిన లోపాల్ని వ్యక్తపరచడానికి మాత్రమే. వ్యక్తి స్వతంత్ర్యాన్ని నేను ప్రబోధిస్తే అది నా అనుభవాల సారమే గానీ, దాని ఆధారంగా అదే సత్యమని ఉద్బోధించే ఉద్దేశం కాదు నాది. రాజకీయ ఉద్దేశాల్నీ, కులమత భేదాల్నీ, దేశభక్తిని సాధికారంగా ప్రశ్నిస్తానే గానీ గుడ్డిగా నమ్మే అలవాటుని ప్రోత్సహించను. అంత మాత్రానా అవంతే గౌరవం లేకకాదు. అందరూ గౌరవించే రీతిలో అవి ఉండాలనే తపనతో తను బ్లాగు రాస్తున్నట్లు చెప్తారు మహేష్‌కుమార్.

ఇంకా.. ఇంకా మరెన్నో కారణాలు కావచ్చు. ఆ కారణాలతోనే నా బ్లాగు చదవాలి. చదవకపోతే చదివించేలా చేసే బాధ్యత నాదే! చదివితే స్పందించాలి. స్పందించకపోతే స్పందించేలా చేసే బాధ్యత నేనే తీసుకుంటాను. నావరకూ 'పర్ణశాల' ప్రశాంతంగానే ఉంటుంది. ఆలోచనలకు నెలవుగానే ఉంటుంది. అందరికీ స్వాగతం. ఆదరించే వారికీ, విమర్శించేవారికీ, విశ్లేషించేవారికీ, విభేధించేవారికీ అందరికీ.. అందరికీ.. స్వాగతం చెప్తున్నారు 'పర్ణశాల' బ్లాగరి.

- <u>సమీక్ష</u>: జ్యోతి వలబోజు

## వైజాగ్ గురించి సమస్తం.. 'వైజాగ్ డైలీ' సైట్‌లో లభ్యం

చారిత్రకంగా, సాంస్కృతిక, సాహితీ రంగాల్లోనూ, జీవనశైలిలోనూ తనదైన ప్రత్యేకముద్ర కలిగిన విశాఖనగరం గురించి సమగ్ర సమాచారాన్నీ ఎప్పటికప్పుడు తాజాగా అందించాలనే తాపత్రయంతో దేవరపల్లి రాజేంద్రకుమార్ అనే ప్రముఖ బ్లాగరి **http://vizagdaily.co.cc/** అనే అడ్రస్‌లో 'వైజాగ్ డైలీ' అనే ఆన్‌లైన్ పత్రికను నిర్వహిస్తున్నారు. విశాఖ నగరంపై తనకున్న మమకారంతో ఆ నగరానికి చెందిన ప్రముఖుల గురించి, సాహిత్య, సాంస్కృతిక విశేషాల గురించి, చారిత్రక అంశాల గురించి, విశాఖలో వివిధ ప్రదేశాల్లో జరిగే నగరవాసులకు ప్రయోజనకరంగా ఉండే ఈవెంట్ల గురించి.. ఇలా చెప్పుకుంటూ పోతే నగరవాసితో ముడిపడి ఉన్న ఎన్నో అంశాలు ఈ సైట్‌లో స్పృశిస్తున్నారు. ఎవరికీ తెలియని ఎన్నో ఆసక్తికరమైన విశేషాలు తెలియజెప్తున్నారు. ఎటువంటి ఆర్థిక ప్రయోజనమూ ఆశించక కృషిచేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు ప్రశంసనీయం.

విండోసిల్లో కమాండ్ లైన్ స్క్రిప్టులను రాయడానికి netsh.exe అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.




## ఫోన్ వనరులను క్లీన్ చెయ్యడానికి..

Symbian S60 3d Editionకి చెందిన Nokia N95, N72 శ్రేణికి చెందిన సెల్‌ఫోన్లలో వివిధ అప్లికేషన్ ప్రోగ్రాములను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు వివిధ భాషల్లో హెల్ప్‌తో కూడిన ఫైళ్లు, పెద్దగా అవసరం లేని ఇతర ఫైళ్లు ఫోన్‌లోకి కాపీ చెయ్యబడి కొంతమేరకు మెమరీ హరిస్తుంటాయి. ఇలాంటి అవసరం లేని resource ఫైళ్లని తొలగించడానికి http://computerera.co.in/short/s60resource/ అనే లింకులో లభించే **S60 Resource Cleanup** అనే




ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీన్ని మీ ఫోన్‌లోని C లేదా E డ్రైవ్‌లోకి కాపీ చేసుకుని మీ ఫోన్‌లోని capabilitiesని డిసేబుల్ చేసి ఈ python షెల్‌ని ఓపెన్ చేసి మెనూ నుండి run script అనే దాన్ని సెలెక్ట్ చేసుకోండి. మెనూలో కన్పించే ఆప్షన్ల ఆధారంగా cleanup చేసుకోవచ్చు.

## ఫోన్ రివ్యూ.. HTC Touch HD

ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ఒకదానికి ఒకటి పోటీగా విడుదల అయిన స్మార్ట్ ఫోన్లు.. HTC Touch HD మరియు Sony Ericsson Xperia X1. రెండు ఫోన్లలోనూ Windows Mobile ఆపరేటింగ్ సిస్టమ్ వాడుబడుతోంది. ఇందులో HTC Touch HD ఫోన్ గురించి వివరంగా తెలుసుకుందాం. సీరియస్ లుక్‌తో ఉండే బిజినెస్ ఫోన్లని రూపొందించే చరిత్ర కలిగిన HTC యూజర్లని ఇట్టే ఆకర్షించేలా ఈ Touch HD ఫోన్‌ని తీర్చిదిద్దింది. అతి పెద్ద VGA స్క్రీన్‌ని కలిగి ఉండడం వల్ల ఫొటోలు, వీడియోలు సౌకర్యవంతంగా చూడవచ్చు. ఈ ఫోన్‌కి 3.5mm హెడ్‌ఫోన్ జాక్ ఇవ్వడం వల్ల మామూలు పిసి హెడ్‌ఫోన్లు కూడా దీనికి తగిలించవచ్చు. Windows Mobile 6.1 Pro ఆపరేటింగ్ సిస్టమ్‌ని కలిగి ఉన్న ఈ ఫోన్‌లో విండోస్ ఇంటర్‌ఫేస్‌కి పైన TouchFLO 3D ఇంటర్‌ఫేస్ కూడా పొందుపరచబడింది. దీని సాయంతో మరింత సులువుగా వేళ్లతో ఫోన్‌ని ఆపరేట్ చెయ్యవచ్చు. Candybar షేప్‌లో ఉండే ఈ ఫోన్ పాలీఫోనిక్, మ్యూజిక్ రింగ్‌టోన్లు, కాలెండర్, అలారమ్ క్లాక్, స్పీకర్‌ఫోన్, వాయిస్ రికార్డింగ్ వంటి ఫోన్ సదుపాయాలను అందిస్తుంది. 480x800 pixels రిజల్యూషన్‌తో స్క్రీన్‌ని కలిగి ఉంటుంది. 5 megapixels కెమెరా లభిస్తోంది. వీడియో రికార్డింగ్, AAC, AAC+, eAAC+, AMR, QCP, MP3, WMA, WAV వీడియో ఫైళ్లని సపోర్ట్ చెయ్యడంతోపాటు ఇందులో పొందుపరచబడిన windows media player వెర్షన్ థర్డ్‌పార్టీ మీడియా కొడెక్‌లను సైతం సపోర్ట్ చేస్తుంది కాబట్టి వాటిని ఇన్‌స్టాల్ చేసుకుని ఇతర మీడియా ఫైళ్లనీ ప్లే చేసుకోవచ్చు. Bluetooth, WiFi, USB, GPS receiver సదుపాయాలు, MicroSD మెమరీకార్డ్ సపోర్ట్ కలిగిన ఈ ఫోన్‌లో లిథియం ఐకాన్ బ్యాటరీ వాడబడుతూ 420 నిముషాల టాక్‌టైమ్, 680 గంటల స్టాండ్‌బై టైమ్ అందిస్తోంది. భారతీయ మార్కెట్లో ఇది రూ. 40,000 ధర పలుకుతోంది. ఇటీవలే విడుదలైన ఈ ఫోన్‌ని ఓ మిత్రుడు కొనుగోలు చేయగా స్టడీ చేయడం జరిగింది. ఫొటోలు, smsలల వంటివి 3D ఎఫెక్టులతో పై నుండి క్రిందికి జాలువారడం, ఫోన్‌ని ఏ దిశకు మారిస్తే ఆ ఓరియంటేషన్‌లోకి మీడియా ఫైళ్లు ఆటోమేటిక్‌గా మారడం వంటి ఎన్నో ఆకర్షణీయమైన అంశాలు ఈ ఫోన్‌లో లభిస్తున్నాయి.







## USB, AA బ్యాటరీలపై పనిచేసే ఛార్జర్

ప్రయాణాలు చేసేవారికి బ్యాటరీ ఛార్జింగ్‌ని జాగ్రత్తగా కాపాడుకోవడం

## సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ల సిడి

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్లు దాదాపు కంప్యూటర్లలా పనిచేయగలుగుతున్నాయి. కంప్యూటర్లో మాదిరిగానే భారీ సంఖ్యలో సాఫ్ట్‌వేర్లని సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడానికి వీలు కలుగుతోంది. అయితే చాలామంది ఖరీదైన సెల్‌ఫోన్లు అయితే కొంటున్నారుకానీ ఇలాంటి సాఫ్ట్‌వేర్ల గురించి తెలియక కేవలం ఫోన్‌గా వాడుతున్నారు తప్ప చిన్నపాటి కంప్యూటర్‌గా ఉపయోగించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో Series 60 కోవకు చెందిన Nokia 6600, 7610, 6620, 3650, NGage, 7650, 3660, 6630, 6260, 6680, 3230, 3250, N91, N70, N90, 6682, 6681, N71, N80, E61, E70, E60, Samsung SGH, Panasonic X800/700 వంటి పలు ఫోన్ మోడళ్లపై పనిచేసే **226** అత్యంత పవర్‌ఫుల్ ప్రోగ్రాములు, 100 కు పైగా గేమ్‌లతో కూడిన సిడిని 'కంప్యూటర్ ఎరా' తాజాగా విడుదల చేసింది. ఈ పవర్‌ఫుల్ సిడిని కేవలం రూ.300/-లకే అందిస్తున్నాం. మీవద్ద పై మోడళ్ల ఫోన్లు ఉంటే ఈ సిడి ఉంటే చాలు.. మీ సెల్‌ఫోన్ కంప్యూటర్‌గా మారిపోతుంది. సిడి కావలసిన వారు రూ.300/-లను M.O ద్వారా N. Sridhar, 303, Sai Pavan Nivas, Daiecrguda, Kukatpalli, Hyderabad చిరునామాకు పంపండి. ఫోన్ నెంబర్ **9000239948**. (మేగజైన్ ప్రిపరేషన్‌లో ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది. గమనించగలరు)

మీవద్ద ఇంక్‌జెట్/లేజర్ జెట్ ప్రింటర్ ఉన్నట్లయితే కనీసం నెలకోసారి అయినా ఒక పేజిని ప్రింట్ చేస్తే ఇంక్ ఫ్రెష్‌గా ఉంటుంది.

అతి పెద్ద సమస్య. ఈ సమస్యని అధిగమించడానికి ఇటీవలి కాలంలో pen cells (AA బ్యాటరీలు) సాయంతో ఫోన్‌ని ఛార్జ్ చేసుకునే కిట్‌లూ లభిస్తున్నా



యి. ఇవి ఇప్పటికే హైదరాబాద్‌లోని జగదీష్ మార్కెట్ వంటి ప్రముఖ మొబైల్ దుకాణాల్లో లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో Uni ROSS అనే సంస్థ మరో కొత్త రకం ఛార్జర్‌ని విడుదల చేసింది. దీని సాయంతో రెండు AA రీఛార్జబుల్ బ్యాటరీల ఆధారంగా Nokia, Sony Ericsson, LG, Samsung వంటి వివిధ మోడళ్లకు చెందిన ఫోన్లని రీఛార్జ్ జేసుకోవడానికి కనెక్టర్లు అందించబడుతున్నాయి. అలాగే ఇదే యూనిట్‌ని పిసి/లాప్‌టాప్ యొక్క USB పోర్ట్‌ని కనెక్ట్ చేసి ఆయా రీఛార్జబుల్ బ్యాటరీలను పిసి నుండి తిరిగి ఛార్జ్ చేసుకోవచ్చు. అంటే పిసి నుండి రీఛార్జబుల్ బ్యాటరీలు ఛార్జ్ అవుతాయి, ఆ బ్యాటరీలను వాడి ఫోన్‌ని ఛార్జ్ చేసుకోవచ్చన్నమాట. మన మార్కెట్లో ఈ ఛార్జర్ 595 రూపాయలకు విక్రయించబడుతోంది.

## ఫోన్ నెంబర్‌ని బట్టి రాష్ట్రాన్ని తెలిపే ప్రోగ్రామ్

ఏదైనా ఫోన్ నెంబర్ యొక్క సిరీస్‌ని చూడగానే ఇది ఫలానా కంపెనీకి చెందిన, ఫలానా స్టేట్ నెంబర్ అని కొంతమంది ఇట్టే చెప్పేస్తుంటారు. ఈ వివరాలపై పెద్దగా అవగాహన లేనివారు http://computerera.co.in/short/numberlocater/ అనే లింకులోకి వెళ్లి మీ ఫోన్ మోడల్‌ని ఎంచుకుని మీ మోడల్‌కి సరిపోయే jar జావా ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని మీ ఫోన్‌లో




ఇన్‌స్టాల్ చేసుకోండి. ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత మీరు ఏ నెంబర్ యొక్క వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నారో ఆ నెంబర్ యొక్క మొదటి 4 సంఖ్యలని ఎంటర్ చేసి fetch అనే బటన్‌ని క్లిక్ చేసినట్లయితే పై చిత్రంలోని విధంగా ఆ ఫోన్ నెంబర్ ఏ రాష్ట్రానికీ, ఏ ఆపరేటర్‌కీ, ఏ ప్రాంతానికి చెందినదన్న వివరాలు చూపించబడతాయి. నా ఫోన్‌పై టెస్ట్ చేసిన స్క్రీన్‌షాట్ అది.

## సెల్‌ఫోన్ బ్రౌజర్‌లో తెలుగు ఎలా వస్తుంది?

గతంలో Airtel వంటివి తెలుగు SMS వంటి సదుపాయం కల్పించాయి. అయితే సెల్‌ఫోన్ ఇంటర్నెట్ బ్రౌజర్‌లో తెలుగు యూనికోడ్ వెబ్‌సైట్లు ఓపెన్ చేస్తే అక్షరాలకు బదులు బాక్సులు వస్తుంటాయి. యూనికోడ్‌ని సపోర్ట్ చేసే ఫోన్లలో కూడా ఇదే సమస్య వస్తుంది. దీనికి కారణాలు అన్వేషిస్తూ 'కంప్యూటర్ ఎరా' కొన్ని ప్రయోగాలను చేయడం జరిగింది. తెలుగు యూనికోడ్ సైట్లు మన కంప్యూటర్లో చూపించబడాలన్నా gautami, pothana వంటి యూనికోడ్ ఫాంట్లు మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేయబడి ఉండాలి. సో.. ఆయా ఫాంట్లని ఫోన్ యొక్క fonts ఫోల్డర్‌లోకి కాపీ చేస్తే ఫలితముంటుందేమో అన్న ఆలోచన




తో అలా కాపీ చేసి ఫోన్‌ని రీస్టార్ట్ చెయ్యగానే పై చిత్రంలోని విధంగా నా Opera 8.5 Symbian బ్రౌజర్‌లో (ఫోన్ మోడల్ Sony Ericsson P990i) తెలుగు వచ్చేసింది. ఎటొచ్చీ ఫాంట్ రెండరింగ్ పరంగా బ్రౌజర్ సంబంధిత సమస్యలు ఉండడం వల్ల అక్షరాలు మాత్రం తలకట్టులు అవి విడిపోయి కన్పిస్తున్నాయి. మొత్తానికి కొంతవరకూ ఫోన్‌లో తెలుగు సైట్లు చూడవచ్చు అన్నది ప్రూవ్ అయింది. మీరూ ఇలాంటి ప్రయోగం చేయాలంటే ముందు మీ ఫోన్‌లో external ఫాంట్లని ఇన్‌స్టాల్ చెయ్యడానికి వీలవుతుందో లేదో నిర్ధారించుకోండి. వీలైతే మీ ఫోన్ మెమరీలో కానీ, మెమరీకార్డ్‌లో కానీ ఏ ప్రదేశంలో fonts స్టోర్ చెయ్యబడి ఉన్నాయో తెలుసుకుని, ఆ ఫోల్డర్‌లోకి డేటా కేబుల్ ద్వారా/బ్లూటూత్ ద్వారా మీ కంప్యూటర్లో windows ఫోల్డర్‌లో ఉండే gautami అనే ఫాంట్‌ని ట్రాన్స్‌ఫర్ చేయండి. కొన్ని ఫోన్ మోడళ్లలో మెమరీకార్డ్‌లో resources అనే ఫోల్డర్‌లో fonts అనే సబ్‌ఫోల్డర్‌ని క్రియేట్‌చేసి అందులోకి ఫాంట్‌ని ట్రాన్స్‌ఫర్ చేసి, ఫోన్‌ని రీస్టార్ట్ చేసినా సరిపోతుంది. బేసిక్ ఫోన్ మోడళ్లపై ఈ టెక్నిక్ పనిచేయదు.

## చందా చెల్లించండి.. కాపీ మిస్ అవకండి

కంప్యూటర్ పత్రికారంగంలోనే మరెవ్వరూ సాటిలేనంత అమూల్యమైన సమాచారాన్ని ప్రతీ నెలా క్రమం తప్పకుండా అందిస్తున్న 'కంప్యూటర్ ఎరా'ని ఒక్కోసారి తాము పొందలేకపోతున్నామంటూ పలువురు పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిలీజైన వెంటనే బుక్‌స్టాల్స్‌లో హాట్‌కేక్స్‌గా అమ్ముడుపోతున్న 'కంప్యూటర్ ఎరా' పత్రికను కొనడానికి కొద్దిగా ఆలస్యం చేసినా ఆ నెల బుక్ మిస్ అయినట్లే! ఈ విషయం చాలామంది పాఠకులకు తెలుసు. ఈ నేపథ్యంలో ఏ ఒక్క సంచికనూ మిస్ అవకుండా కలెక్ట్ చేసుకునే పాఠకులు మార్కెట్లో ప్రతీ నెలా కాపీ కోసం హైరానా పడేకన్నా చందా చెల్లిస్తే నేరుగా మీ ఇంటికే పోస్ట్ ద్వారా పంపిస్తాం కదా! ఎలాంటి కమర్షియల్ ఎలిమెంట్లూ, ఎందుకూ పనికిరాని సబ్‌స్క్రిప్షన్ స్కీములను 'కంప్యూటర్ ఎరా' చందాతో మేం ముడిపెట్టలేం. ఎందుకంటే మేం కంటెంట్ క్వాలిటీని నమ్ముతున్నాం తప్ప స్కీమ్‌ల ద్వారా చందాదారులను ఆకర్షించడం కాదు. కాబట్టి ఒక్క ఇష్యూ కూడా మిస్ అవకూడదనుకున్న జెన్యూన్ రీడర్స్ రూ.175 చందా మొత్తాన్ని క్రింది చిరునామాకు పంపించి చందాదారులుగా చేరండి: Bandla Publications, 2-2-1130/24/1/D/1, 305, Beside Indian Bank, Shivam Road, NewNallakunta, Hyd. Ph: 27673494.

అన్ని అప్లికేషన్లు ఎలా ఓపెన్ చెయ్యబడి ఉన్నాయో అలాగే తిరిగి పొందాలంటే షట్‌డౌన్‌కి బదులు Hibernate ఆప్షన్ వాడండి.

# పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి

## డివిడి రామ్ టెక్నాలజీ



### ఇంతవరకూ..

మదర్‌బోర్డ్‌పై పొందుపరచబడి ఉండే వివిధ పరికరాలు, టెక్నాలజీలు, ఇంటర్‌ఫేస్ స్లాట్లు, RAM స్లాట్లు, Memory/Cache/Local I/O Bus వంటి వివిధ రకాల BUSల గురించీ, CMOS సెటప్, BIOS అప్‌గ్రేడేషన్, ప్రాసెసర్‌లోని పార్టులు, ప్రాసెసర్ ఆర్కిటెక్చర్, మెమరీ, IDE, SCSI ఇంటర్‌ఫేస్‌ల్లోని వైరుధ్యాలు, వివిధ ఇంటర్‌ఫేస్‌ల్లోని అదనపు సదుపాయాల గురించి వివరంగా తెలుసుకున్నాం. రిమూవబుల్ స్టోరేజ్ గురించి చూద్దాం.

## సిడి రికార్డింగ్ స్పీడ్‌లు

గత సంచికలో మనం Orange book ఫార్మేట్ గురించి చెప్పుకున్నాం కదా. ఇందులో CD-R డిస్కులను ఆరెంజ్ బుక్ పార్ట్ -2గా పరిగణిస్తారనీ, CD-RW డిస్కులను ఆరెంజ్ బుక్ పార్ట్-3 కోవకు చెందినవిగా పరిగణిస్తారని చెప్పుకున్నాం. CD-R డిస్కుల గురించి మరికొన్ని వివరాలు తెలుసుకుందాం.




ఈ ఆరెంజ్ బుక్ పార్ట్-2 డిస్కులను (CD-R) డిస్కులను మళ్లీ Volume 1, Volume-2 అని రెండు రకాలుగా విభజిస్తారు. వేల్యూమ్-1కి చెందిన CD-R డిస్కులు గరిష్ఠంగా 1x, 2x, 4xల వరకే రైటింగ్ స్పీడ్‌లను కలిగి ఉండేవి. అదే వేల్యూమ్-2కి చెందిన CD-R డిస్కులు 52x వరకూ రికార్డింగ్ స్పీడ్‌ని కలిగి ఉంటాయి. ఇదే విధంగా ఆరెంజ్‌బుక్ పార్ట్ -3 కోవకు చెందిన రీరైటబుల్ సిడిలు కూడా మూడు వేల్యూమ్‌లుగా అభివృద్ధి చెందాయి. మొదటి వేల్యూమ్‌కి చెందిన రీరైటబుల్ సిడిలు 1x, 2x, 4x స్పీడ్‌లలో మాత్రమే డేటాని రికార్డ్ చెయ్యగలిగేవి. వేల్యూమ్-2కి చెందిన రీరైటబుల్ సిడిలు 4x నుండి 10x వరకూ స్పీడ్‌లను సపోర్ట్ చేసేవి. వేల్యూమ్-3కి చెందిన అల్ట్రాస్పీడ్ రీరైటబుల్ డిస్కులు 8x-32x స్పీడ్‌లో డేటాని రికార్డ్ చెయ్యగలిగేవి. ఇప్పుడు మనం వాడుతున్న డిస్కులు ఇవే.

## మల్టీసెషన్ కథాకమామీషు..

ఒకసారి సిడిలో కొంత సమాచారం రైట్ చేసి ఇంకా ఖాళీ మిగిలి ఉంటే తర్వాత ఎప్పుడైనా అదే సిడిలో మరికొంత సమాచారాన్ని రైట్ చెయ్యడానికి ప్రస్తుతం వీలుకలుగుతోంది కదా! ఈ ప్రక్రియనే multisession అంటారు. Orange book స్పెసిఫికేషన్ రాకముందు సిడిలను ఒకే సెషన్‌లో మాత్రమే రైట్ చెయ్యడానికి వీలుపడేది. అంటే రైట్ చెయ్యవలసిన డేటా మొత్తాన్నీ సిద్ధపరుచుకుని దాన్ని మొత్తాన్నీ ఒక పర్యాయం మాత్రమే రైట్ చెయ్యగలిగేం




వాళ్లం. ఒకవేళ ఒక పూర్తి సిడికి సరిపడా డేటా రెడీగా లేకుండా.. ఒకటి రెండు ఫైళ్లని మాత్రం తప్పనిసరిగా రైట్ చెయ్యవలసి వచ్చినట్లయితే.. ఆ ఒకటి రెండు ఫైళ్లు పోనూ సిడిలో ఖాళీగా ఉన్న మిగిలిన స్పేస్ వృధా అయిపోయేది. సిడిలో మనం రైట్ చేసే ప్రతీ సెషన్ మూడు భాగాలుగా రైట్ చెయ్యబడుతుంది. 1. మొదట lead-in క్రియేట్ చేయబడుతుంది. 2. ఆ తర్వాత డేటా రైట్& చెయ్యబడుతుంది. 3. చివరిగా lead-out క్రియేట్ చెయ్యబడుతుంది. lead-in అనేది సిడిపై 4,500 సెక్టార్లని ఆక్రమించుకుంటుంది. అంటే సరిగ్గా 9.2MB మేరకు స్థలం దీనికి కేటాయించబడుతుందన్నమాట. ఇకపోతే డిస్క్‌లోని మొదటి lead-out (డేటా మొత్తం ఒకేసారి రైట్ చెయ్యబడితే ఎటూ ఒకటే lead-out ఉంటుంది) 6,750 సెక్టార్లని ఆక్రమించుకుంటుంది. అంటే 13.8MB మేరకు స్థలాన్ని ఆక్రమించుకుంటుందన్నమాట. ఒకే సిడిలో పలు సెషన్లని రైట్ చెయ్యడానికి వీలుగా orange book ఫార్మేట్‌లో ప్రధానంగా మూడు పద్ధతులు అవలంభించబడుతూ ఉంటాయి. అవి:

1. Disc-at-Once (DAO)
2. Track-at-Once (TAO)
3. Packet Writing వీటి గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**Disc-at-Once:** రైట్ చెయ్యవలసిన సమాచారం మొత్తాన్నీ అందుబాటులో ఉంచుకుని ఒకేసారి సిడిలోకి డేటాని రైట్ చెయ్యడాన్ని ఈ పేరుతో పిలుస్తారు. అంటే సింగిల్ సెషన్ రైటింగ్ అన్నమాట. సహజంగా మల్టీసెషన్‌లో సిడిని రైట్ చేసే సమయంలో lead-in ప్రదేశంలో సిడి యొక్క తర్వాతి రైటబుల్ అడ్రస్ కూడా పేర్కొనబడుతుంది. ఇక్కడ disc-at-once విషయంలో ఇది సింగిల్ సెషన్ రైటింగ్ కాబట్టి ఇందులోని lead-inలో తర్వాతి రైటబుల్ అడ్రస్ పేర్కొనబడదు. అంటే పరోక్షంగా మొత్తం సమాచారం రాయబడిన తర్వాత ఇంకా అందులో మరికొంత డేటా చేర్చడానికి వీల్లేకుండా ఆ డిస్క్

## నెట్ ఫైల్‌లో కావలసిన భాగాన్నే డౌన్‌లోడింగ్..

ఇంటర్నెట్‌లో వివిధ సైట్లలో పొందుపరచబడి ఉండే ZIP ఫైళ్లలో కేవలం ఏ ఒక్క ఫైల్ మాత్రమే మనం కావలసి ఉన్నా మొత్తం ZIP ప్యాకేజీని డౌన్‌లోడ్ చేసుకోవలసి వస్తుంటుంది కదా! మీ పిసిలో www.loadscout.com అనే సైట్‌లో లభించే LoadScout అనే సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసుకుంటే మనం డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందే ఆ జిప్ ప్యాకేజీలోని అన్ని ఫైళ్ల వివరాలూ చూపించబడి మనం కోరుకున్న వాటిని మాత్రమే పొందడానికి వీలు కలుగుతుంది.




## రికవర్ చెయ్యడానికి వీల్లేకుండా డిలీషన్ TIP

మన హార్డ్‌డిస్క్ నుండి పర్మినెంట్‌గా డిలీట్ చేసిన ఫైళ్లు, ఫోల్డర్లని కూడా వివిధ శక్తివంతమైన డేటా రికవరీ సాఫ్ట్‌వేర్లని ఉపయోగించి తిరిగి పొందడానికి వీలు కలుగుతుంది. ఈ నేపధ్యంలో మన హార్డ్‌డిస్క్‌ని వేరేవారికి ఇస్తున్నప్పుడు అందులో ఉన్న సున్నితమైన సమాచారం వారు డేటా రికవరీ సాఫ్ట్‌వేర్ల ద్వారా తిరిగి పొందడానికి వీల్లేకుండా www.harddriveeraser.org అనే సైట్‌లో లభించే ఉచిత టూల్‌ని ఉపయోగించి శాశ్వతంగా చెరిపివేయవచ్చు.

**MySQL Intrusion వంటివి ఏవైనా మన సిస్టమ్‌పై దాడులు జరిగితే మన సిస్టమ్‌లో SQL డేటాబేస్‌లేమీ లేకపోతే ప్రమాదమేమీ లేదు.**

క్లోజ్ చెయ్యబడిందన్నమాట. ఒక మాస్టర్ సిడి ఆధారంగా వేలకొద్దీ సిడిలను రూపొందించడానికి సిడి డూప్లికేటింగ్ సంస్థలకు మాస్టర్ సిడిలను అందించే ముందు ఇలా disc-at-once పద్ధతిలోనే రైట్ చేసి అందించవలసి ఉంటుంది.

**Track-at-Once:** మల్టీసెషన్ డిస్కులను ఈ track-at-once పద్ధతిలో కానీ లేదా Packet writing అనే మోడ్‌లో కానీ రెండు పద్ధతుల్లో ఎలాగైనా రైట్ చేసుకోవచ్చు. Track-at-once విధానంలో ఒకే సెషన్‌లో సిడి రైటర్‌లోని లేజర్ ఆన్ చెయ్యబడి lead-in, సిడిలో మనం పొందుపరచదలుచుకున్న సమాచారం రైట్ చేసిన తర్వాత లేజర్ ఆఫ్ చెయ్యబడుతుంది. మనం ఒక సిడిపై ఎన్ని సెషన్లు రైట్ చేసినా ఈ ప్రక్రియ మొత్తం జరుగుతుంది. పలు సెషన్లని రైట్ చేసిన తర్వాత ఇంకా సెషన్లని add చెయ్యడానికి వీల్లేనప్పుడు lead-out రాయబడి డిస్క్ క్లోజ్ చెయ్యబడుతుంది. TAO (Track-At-Once) మోడ్‌లో రాయబడిన ట్రాక్‌లు ఒక ట్రాక్‌కీ మరో ట్రాక్‌కీ మధ్య 2 సెకండ్ల గ్యాప్ ఉంచబడి రైట్ చెయ్యబడతాయి. ప్రతీ ట్రాక్ run-in, run-out, pre-gap, linking తదితర సమాచారం భద్రపరచడానికి అదనంగా 150 సెక్టార్లని వాడుకుంటుంది. CD-R/RW డిస్కులు సెషన్ క్లోజ్ చెయ్యకపోయినా ఆయా సిడిలను యాక్సెస్ చెయ్యగలుగుతాయి. అయితే CD-DA, CD-ROM కోవకు చెందిన డిస్కులు మాత్రం సిడిల్లో మనం రైట్ చేసిన సమాచారాన్ని రీడ్ చెయ్యాలంటే రైట్ చెయ్యబడిన సిడిల్లోని సెషన్లని క్లోజ్ చెయ్యవలసి ఉంటుంది. డిస్క్‌లో మరికొన్ని సెషన్లని జతచేసే ఉద్దేశ్యం ఉన్నట్లయితే.. అప్పటికప్పుడు రైట్ చేసిన సెషన్‌ని క్లోజ్ చేయాలి తప్ప పూర్తి డిస్క్‌ని ఫైనలైజ్ చెయ్యకూడదు. Nero Express వంటి ప్రస్తుతం మనం వాడుతున్న అన్ని రకాల సిడి రైటింగ్ సాఫ్ట్‌వేర్లు మనకు ఈ కన్‌ఫ్యూజన్ అంతా ఏమీ లేకుండానే, allow files to be added later అనే ఒక్క ఆప్షన్‌ని టిక్ చేసినట్లయితే ప్రస్తుతం రైట్ చేస్తున్న సెషన్ వరకూ క్లోజ్ చేసి, తర్వాత మరిన్ని సెషన్లని రైట్ చెయ్యడానికి వీలుకల్పిస్తాయి. కేవలం ఈ మల్టీసెషన్ వెనుక దాగున్న లాజిక్‌ని తెలుసుకోవడానికే ఇంత వివరణ ఇస్తున్నాం.




**Packet Writing:** ఒకే ట్రాక్‌లో పలుమార్లు డేటాని రైట్ చెయ్యడానికి వీలుకల్పించే పద్ధతే packet writing. దీనివల్ల ఇంతకుముందు మనం చూసిన Track-at-once పద్ధతిలో మాదిరిగా ఒక ట్రాక్‌కీ, మరో ట్రాక్‌కీ మధ్య ఆయా ట్రాక్‌లకు సంబంధించిన సమాచారం స్టోర్ చెయ్యడానికి స్పేస్ వృథా చేయువలసిన అవసరం లేదు. 'పాకెట్ రైటింగ్' విధానంలో ప్రతీ packet run-in కోసం నాలుగు సెక్టార్లు, run-out కోసం 2 సెక్టార్లు, లింకింగ్ కోసం 1 సెక్టార్ కేటాయించబడుతుంది. అలాగే పాకెట్లు స్థిరంగా కానీ, అవసరాన్ని బట్టి మారుతూ కానీ ఉండే వెసులుబాటు ఉంది. అయితే పలు డ్రైవ్‌లు, వాటితో పాటు అందించబడే Nero InCD వంటి పాకెట్ రైటింగ్ సాఫ్ట్‌వేర్లు fixed lengthని మాత్రమే ఉపయోగిస్తుంటాయి. ఇలా fixed lengthని ఉపయోగించడం వల్ల ఫైల్‌సిస్టమ్ పరంగా ఎలాంటి సమస్యలూ ఉత్పన్నం కావు. పాకెట్ రైటింగ్ సదుపాయం ఉన్న సిడి రైటర్లలో UDF (Universal Disk Format) అనే ఫైల్ సిస్టమ్ ఉపయోగించబడుతుంది. Nero InCD వంటి పాకెట్ రైటింగ్ సాఫ్ట్‌వేర్లని ఉపయోగించేటప్పుడు సిడిరైటర్ డ్రైవ్ UDF ఫైల్ సిస్టమ్‌కి చెందిన మరో డ్రైవ్‌గానే పరిగణించబడి My Computer, Windows explorerలలో చూపించబడుతుంటుంది. మనం కంప్యూటర్లోని C, D, E వంటి వివిధ డ్రైవ్‌లలోకి, ఫ్లాపీ, జిప్ డ్రైవ్‌లలోకి ఫైళ్లని ఎలా నేరుగా కాపీ పేస్ట్ చేస్తామో అదే పద్ధతిలో ఆ సిడి రైటర్ డ్రైవ్‌లోకీ ఫైళ్లని నేరుగా కాపీ చేసుకువచ్చి పడేయవచ్చు.




పాకెట్ రైటింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించే సమయంలో.. సిడి రైటర్‌లో మీరు ఖాళీ CD-Rని అమర్చి ఫైళ్లని కాపీ చేశారనుకుందాం. అలా కాపీ చేసిన ఫైళ్లలో ఏదైనా ఫైళ్ల అవసరం లేదని my computer ద్వారా ఆ డ్రైవ్‌లోకి వెళ్లి ఆ ఫైళ్లని ఎంచుకుని డిలీట్ చేస్తే అప్పటివరకూ అవి ఆక్రమించిన స్పేస్ తిరిగి రాదు. కేవలం ఆ ఫైల్ పేర్లు మాత్రమే తొలగించబడతాయి. CD-R డిస్కులలోకి డేటాని రైట్ చెయ్యగలమే తప్ప దాన్ని మార్చడం, డిలీట్ చెయ్యడం కుదరదని తెలిసిందే కదా. అందుచేతే ఈ ఇబ్బంది. అదే మీరు డ్రైవ్‌లో CD-RW ఖాళీ డిస్క్‌ని ఇన్‌సర్ట్ చేసినట్లయితే.. ఆ డిస్క్‌లోకి ఫైళ్లని కాపీ చేసుకోవచ్చు, పాకెట్ రైటింగ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ డిస్క్‌లో ఇంతకుముందు స్టోర్ చేసిన ఫైళ్లనీ డిలీట్ చేసుకోవచ్చు. అంటే అవసరం అయిన ఫైళ్లని కాపీ చేస్తూ, అవసరం లేని వాటిని తొలగిస్తూ సాధారణ హార్డ్‌డిస్కులు, ఫ్లాపీ డిస్కులు, జిప్ డ్రైవ్‌లు, పెన్ డ్రైవ్‌ల మాదిరిగానే సిడిలనూ వాడుకోవచ్చు.

## పాకెట్ రైటింగ్ కోసం సాఫ్ట్‌వేర్ వాడాలి..

Windows XP వరకూ ఏ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోనూ పాకెట్ రైటింగ్ ప్రక్రియా, UDF ఫైల్ సిస్టమ్ నేరుగా సపోర్ట్ చెయ్యబడట్లేదు. ఈ సదుపాయాలను పొందాలంటే ఇంతకుముందు చెప్పుకున్నట్లుగా Nero InCD, Roxio DirectCD వంటి థర్డ్‌పార్టీ పాకెట్ రైటింగ్ సాఫ్ట్‌వేర్లని ఉపయోగించవలసిందే. అలాగే UDF పాకెట్ రైటింగ్ డిస్కులలోని డేటా రీడ్ చెయ్యడానికి Universal UDF readerని డౌన్‌లోడ్ చేసుకుని వాడొచ్చు. మళ్లీ కలుద్దాం.

## ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ కరప్ట్ అయితే..

మీరు అర్జెంటుగా నెట్‌లో ఏదో పనిచేసుకోవలసి వచ్చిందనుకుందాం. ఏదో వైరస్ సమస్య వల్లనో, ఇంకే కారణం చేతో Internet Explorer ఓపెన్ అవకపోతుంటే firefox వంటి వేరే బ్రౌజర్ వాడదాం అన్నా అదీ లేకపోతే పరిస్థితి ఎలా? ఓ చిన్న టెక్నిక్ ఫాలో అవొచ్చు. Win+Eతో windows explorerని ఓపెన్ చేసి అందులో అడ్రస్‌బార్‌లో mozilla.com అనే అడ్రస్‌ని టైప్ చేయండి. ఇప్పుడు అందులో Download Firefox అనే లింక్‌ని క్లిక్ చేయడం ద్వారా firefox డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని వాడండి.




ఒక సాఫ్ట్‌వేర్‌లోని PID విలువను విశ్లేషించడం ద్వారా అది OEMనా, రిటైల్ వెర్షనా అన్నది గుర్తించవచ్చు.

క్లాస్‌రూమ్

# మైక్రోసాఫ్ట్ విండోస్ ఎక్స్‌పీ

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాథమిక అంశాలను నేర్పే శీర్షిక!

### ఇంతవరకూ

Start, Programs మెనూలలోని వివిధ అంశాలు, విండోస్‌లోని వివిధ డైలాగ్‌బాక్స్ కంట్రోల్ల గురించి, ఫోల్డర్లు, ఫైళ్లు విండోస్‌లో ఎలా పరిగణించబడతాయన్నది, సిస్టమ్ ఫోల్డర్ల గురించి, విండోస్‌లో File Types, ఫైళ్లకి పేర్లు పెట్టడం, Taskbar దాని సదుపాయాలు, దానిపై ప్రోగ్రాములకు లింకులు క్రియేట్ చేసుకోవడం, Taskbarపై టూల్‌బార్లని కోరిన ప్రదేశానికి మార్చడం, My Computer, Recycle Bin, అప్లికేషన్ ప్రోగ్రాములను రన్ చేయడం, ఫైల్‌సేవింగ్, సౌండ్ సెట్టింగుల గురించి తెలుసుకున్నాం.

## Search ఇతర ఆప్షన్లని పొందడం..

మన కంప్యూటర్లో స్టోర్ చెయ్యబడిన ఫైళ్లని, ఫోల్డర్లని వెదికి పెట్టడానికి Start మెనూలో Search అనే ఆప్షన్ చూపించబడాలా లేదా అన్న సెట్టింగ్‌ని Taskbar and Start Menu Properties డైలాగ్‌బాక్స్‌లోని Customize Start Menu అనే బటన్‌ని క్లిక్ చేసి Advanced అనే విభాగంలో Start menu items అనే ప్రదేశం వద్ద టిక్ చేయడం ద్వారా ఎంపిక చేసుకోవచ్చు. డీఫాల్ట్‌గా Start మెనూలో Search ఆప్షన్ పొందుపరచబడి ఉంటుంది. దీన్ని తొలగించాలంటే మాత్రం ఆ ఆప్షన్‌ని టిక్ తీసేసి OK బటన్ ప్రెస్ చేస్తే సరిపోతుంది.




## Program Access and Defaults ఐకాన్

మన కంప్యూటర్లో ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చెయ్యడానికి Internet Explorer, Firefox, Opera, Chrome, Safari వంటి వెబ్ బ్రౌజర్లు, మెయిల్ మెసేజ్‌లు పంపుకోవడానికి Outlook, Thunderbird వంటి ప్రోగ్రాములు, ఆడియో, వీడియో ఫైళ్లని ప్లే చెయ్యడానికి Windows media player, Vlc player వంటి ప్రోగ్రాములూ వాడుతుంటాం కదా! ఇలా ఒకే పనిని చేసిపెట్టేవి పలు రకాల ప్రోగ్రాములు మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేయబడి ఉన్నప్పుడు వెబ్ బ్రౌజర్‌గా, ఇ-మెయిల్ ప్రోగ్రామ్‌గా, మీడియా ప్లేయర్‌గా.. ఇతర అవసరాలకూ ఏయే ప్రోగ్రాములను డీఫాల్ట్ ప్రోగ్రాములుగా ఏర్పాటు చెయ్యాలి అన్నది




Start మెనూలో ఉండే Set Program Access and Defaults అనే ఐకాన్‌ని క్లిక్ చేసి తగిన విధంగా కాన్ఫిగర్ చేయడం ద్వారా ఎంచుకోవచ్చు. ఒకవేళ ఇలా ఎప్పటికప్పుడు డీఫాల్ట్ ప్రోగ్రాములను మార్చుకోవలసిన అవసరం మీకు లేనట్లయితే స్టార్ట్ మెనూలో ఆ ఐకాన్‌ని తొలగించుకోనూ వచ్చు. అదెలాగంటే Customize Start Menu డైలాగ్‌బాక్స్‌లో Advanced అనే విభాగంలో Set Program Access and Defaults అనే ఆప్షన్‌ని టిక్ తీసేస్తే సరిపోతుంది.

## Administrative Tools ఆప్షన్ చూపించబడేలా

Customize Start Menu డైలాగ్‌బాక్స్‌లో Advanced విభాగంలో Start menu items అనే జాబితాలో System Administrative Tools అనే మరో ఆప్షన్ లభిస్తుంటుంది. Start మెనూలో ఈ Administrative Tools అనే ప్రోగ్రామ్ గ్రూప్‌ని చూపించాలా వద్దా అన్నది ఇక్కడ ఎంపిక చేసుకోవచ్చు.




All programs మెనూలో ఆ ఆప్షన్‌ని చూపించాలంటే **Display on the All Programs menu** అనే ఆప్షన్‌ని టిక్ చేయాలి. All programsతో పాటు మెయిన్ స్టార్ట్ మెనూలో కూడా ఈ అడ్మినిస్ట్రేటివ్ టూల్స్ ఐకాన్‌ని చూపించాలంటే రెండవ ఆప్షన్‌ని, ఈ ప్రోగ్రామ్ గ్రూప్ అస్సలు స్టార్ట్‌మెనూలోనే చూపించబడకూడదు అనుకుంటే Don't display this item అనే ఆప్షన్‌ని టిక్ చేయాలి.

### ఒబామా అధ్యక్షపదవిని నిరాకరించాడంటూ..

ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉండడానికి నిరాకరించాడని తప్పుడు సమాచారం కలిగి, పూర్తి సమాచారం కోసం ఈ లింకులు క్లిక్ చేయండి అంటూ ఓ ప్రమాదకరమైన వైరస్ ఇంటర్నెట్‌లో వేలాది కంప్యూటర్లకు ఇన్‌ఫెక్ట్ అయింది. ఆయా లింకులను క్లిక్ చేసి వారి కంప్యూటర్లోకి తర్వాత వచ్చే వెబ్‌పేజీల ద్వారా barack.exe, baracknews.exe అనే రెండు వైరస్ ఫైళ్లు వచ్చి చేరేవి. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ యూజర్లు తాము ఓపెన్ చేసే లింకుల పట్ల కొద్దిపాటి జాగ్రత్త వహించి అవితూచి ఓపెన్ చెయ్యవలసిన అవసరముంది.

### AMD ప్రాసెసర్లపై గేమ్‌లు వేగంగా ఆడేలా — TIP

AMD ప్రాసెసర్లు వాడే వినియోగదారుల కోసం అదీ తమ కంప్యూటర్‌పై గేమ్‌లు ఎక్కువ ఆడే పిసి యూజర్ల కోసం AMD సంస్థ **AMD Fusion for Gaming** అనే సాఫ్ట్‌వేర్‌ని విడుదల చేసింది. ఈ ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఇది ఆపరేటింగ్ సిస్టమ్‌కి సంబంధించిన పెద్దగా అవసరం లేని బ్యాక్‌గ్రౌండ్ ప్రాసెస్‌లను నిలిపివేసి గేమింగ్ అవసరాలకు పూర్తిస్థాయి వనరులు అందుబాటులోకి వచ్చేలా చేస్తుంది. అలాగే ఆపరేటింగ్ సిస్టమ్‌లోని అవసరం లేని సదుపాయాలనూ తాత్కాలికంగా నిలిపేస్తుంది.

హ్యాకింగ్ వంటి అంశాల పట్ల అనవసరమైన ఆసక్తి కనబరుస్తూ కొంతమంది కెరీర్‌ని వృధా పరుచుకుంటున్నారు.

విండోస్ సర్వీసెస్, లోకల్ సెక్యూరిటీ పాలసీ, గ్రూప్ పాలసీ, ఈవెంట్ వ్యూయర్ వంటి నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లకు ఉపయోగపడే కీలకమైన సిస్టమ్ ప్రోగ్రాములు ఈ administrative toolsలో చూపించబడుతుంటాయి.

## Recent documents కావాలా, వద్దా?

మనం కంప్యూటర్లో ఇటీవల ఓపెన్ చేసిన వీడియో, ఇమేజ్, డాక్యుమెంట్ ఫైళ్ల వివరాలు మళ్లీ వాటిని సులభంగా ఓపెన్ చేయడానికి వీలుగా స్టార్ట్‌మెనూలో recent documents అనే ఫోల్డర్‌లో చూపించబడుతూ ఉంటాయి. అవే ఫైళ్లని మరోసారి ఓపెన్ చెయ్యాలంటే అవి హార్డ్‌డిస్క్‌లో ఎక్కడ ఉన్నాయో వెదికి పట్టుకునే శ్రమలేకుండా స్టార్ట్‌మెనూలోనే ఆ recent documents ఫోల్డర్ నుండి క్లిక్ చేసి ఓపెన్ చేసుకోవచ్చు. అయితే కొంతమందికి ఇలా ఇటీవల తాము ఓపెన్ చేసిన ఫైళ్ల వివరాలు ఇతరులకు తెలియడం మనస్కరించదు. అలా ఈ ఆప్షన్ ప్రైవసీకి భంగం అనుకునేవారు Customize Start Menu




అనే డైలాగ్‌బాక్స్‌లో List my most recently opened documents అనే ఆప్షన్ వద్ద టిక్ తీసేసి OK, Apply బటన్లని క్లిక్ చేస్తే ఇకపై recent documents లిస్ట్ చెయ్యబడకుండా ఉంటాయి. ఒకవేళ ఆ ఆప్షన్‌ని అలాగే ఉంచి, ఇప్పటివరకూ ఆ జాబితాలో చూపించబడుతున్న recent documents వివరాలను మాత్రం తొలగించదలుచుకున్నట్లయితే **Clear List** అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఆ జాబితా చెరిపివేయబడుతుంది.

## Classic Start Menuని వాడుతున్నట్లయితే

Windows XP స్టార్ట్ మెనూ అంతకుముందు వాడుకలో ఉన్న Win 98, Me వంటి ప్రోగ్రాముల స్టార్ట్ మెనూలకు భిన్నంగా ఉంటుంది. ఒకవేళ XPకి మారినా ఇప్పటికీ పాత వెర్షన్ల స్టార్ట్‌మెనూ నమూనానే ఇష్టపడేవారు ఉన్నట్లయితే Taskbar and Start Menu Properties డైలాగ్‌బాక్స్‌లో Classic Start Menu అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకోవడం ద్వారా తమకు నచ్చిన పాత స్టార్ట్‌మెనూని వాడుతుంటారు. అలా పాత స్టార్ట్‌మెనూ స్టైల్‌ని వాడేవారు అదే డైలాగ్‌బాక్స్‌లో Classic Start Menu ఆప్షన్‌కి ఎదురుగా కన్పించే Cus




tomize అనే బటన్‌ని క్లిక్ చేయడం ద్వారా తమ స్టార్ట్‌మెనూలో ఏయే అంశాలు చూపించబడాలో ఎంపిక చేసుకోవచ్చు. ఇందులో మొట్టమొదట **Add** అనే ఆప్షన్ లభిస్తుంది. ఇప్పుడు Start menuలో చూపించబడుతున్న ప్రోగ్రాములకు అదనంగా కొత్తగా ఏదైనా ప్రోగ్రామ్ యొక్క లింకుని స్టార్ట్‌మెనూలో చేర్చదలుచుకున్నట్లయితే ఈ బటన్‌ని క్లిక్ చేసి, తద్వారా ప్రత్యక్షమయ్యే Create Shortcut అనే డైలాగ్‌బాక్స్‌లో సంబంధిత ప్రోగ్రామ్ యొక్క exe ఫైల్‌ని ఎంచుకుని Next బటన్ క్లిక్ చేసి ఏ ప్రోగ్రామ్ ఫోల్డర్‌లో ఈ కొత్త ప్రోగ్రామ్ యొక్క షార్ట్‌కట్ పొందుపరచబడాలో ఎంపిక చేసుకుంటే సరిపోతుంది. దీనితో ఆ కొత్త ప్రోగ్రామ్ షార్ట్‌కట్ స్టార్ట్‌మెనూలో మనకు అందుబాటులోకి వస్తుంది. ఇకపోతే ఇప్పటికే Start మెనూలో చూపించబడుతున్న ఏదైనా ప్రోగ్రాముల యొక్క లింకులు తొలగించాలంటే ఆ డైలాగ్‌బాక్స్‌లో కన్పించే Remove అనే బటన్‌ని ప్రెస్ చేసి ఆ వెంటనే చూపించబడే Programs group నుండి అవసరం లేని ప్రోగ్రామ్ యొక్క ఐకాన్‌ని ఎంచుకుని డిలీట్ చేస్తే సరిపోతుంది.

## నేరుగా ఫోల్డర్‌లో కాపీ పేస్ట్ చేయడం

Customize Classic Start Menu డైలాగ్‌బాక్స్‌లో Advanced అనే బటన్‌ని క్లిక్ చేస్తే క్రింది చిత్రంలోని విధంగా Start Menu ఫోల్డర్ ఓపెన్ అవుతుంది.




ఇందులో Programs అనే విభాగంలోకి గానీ, నేరుగా ప్రధానమైన start menuలోకి కానీ మనం కోరుకున్న ప్రోగ్రాముల యొక్క షార్ట్‌కట్‌లు కాపీ పేస్ట్ చేయవచ్చు. మరింత సమాచారంతో మళ్లీ కలుద్దాం.

**డిటిపి స్పెషల్ సిడి మిస్ అవకండి..**

3500 ఆకర్షణీయమైన ఇంగ్లీష్ ఫాంట్లు, 1100 క్లిప్‌ఆర్ట్ ఇమేజ్‌లు, 300 ఫొటోషాప్ ఫిల్టర్లు, 700లకు పైగా స్కాన్ చేయబడిన లోగోలు, స్టన్నింగ్ హై రిజల్యూషన్ బ్యాక్‌గ్రౌండ్‌లు, వందలాది కలర్ ఫొటోలు, ఇతర సాఫ్ట్‌వేర్లలో ఎక్కడా లభ్యం కాని అరుదైన కలెక్షన్‌గా 'కంప్యూటర్ ఎరా' తమ ప్రియపాఠకుల కోసం 'డిటిపి స్పెషల్' సిడిని అందిస్తోంది. ఇప్పటికే ఎంతోమంది ఈ అత్యద్భుతమైన డిటిపి సిడిని పొంది ఉన్నారు. డిటిపి, డిజిటల్ ఫొటోగ్రఫీ రంగాల్లో ఉన్నవారికి 100% సంతృప్తిని కలిగించే ఈ సిడిని గనుక మిస్ అయితే మీ వృత్తి, వ్యాపార రంగాల్లో చాలా మిస్ అయినట్లే! వివిధ ఫీల్డ్‌లలో ఉన్నవారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని డిజైన్ చేసిన ఈ సిడిని పొందగోరువారు వెంటనే రూ. 250/-ని క్రింది అడ్రస్‌కి M.O (మనియార్డర్) ద్వారా పంపించండి. సిడిలను ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా మాత్రమే పంపించడం జరుగుతుంది. అడ్రస్: N. Sridhar, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad. Ph: 9000239948 (మేగజైన్ ప్రిపరేషన్‌లో ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది)

TTF ఫాంట్లని EOT ఫాంట్లుగా మార్చడానికి కొన్ని కన్వర్టర్లు లభిస్తున్నాయి. వెబ్‌పేజీలో ఎంబెడ్ చెయ్యబడేవి EOT ఫాంట్లు.

ప్రాబ్లమ్స్

# పిసి ట్రబుల్‌షూటింగ్

పలువురు పిసి యూజర్లకి తరచుగా ఎదురయ్యే ఇబ్బందులకు పరిష్కార మార్గాలు తెలుసుకుందామా?

## MP3 ప్లేయర్ మెమరీకార్డ్ లాక్ అని వస్తోందా?

పోర్టబుల్ MP3 ప్లేయర్లని USB డేటా కేబుల్ ద్వారా పిసికి కనెక్ట్ చేసి పిసిలోని పాటలను ప్లేయర్‌లోకి ట్రాన్స్‌ఫర్ చెయ్యడానికి ప్రయత్నించినా, లేక ప్లేయర్‌లో ఇప్పటికే ఉన్న పాటలను డిలీట్ చెయ్యడానికి ప్రయత్నించినా Memory Card locked అనే అర్థం ధ్వనించేలా స్క్రీన్‌పై ఎర్రర్ మెసేజ్



ప్రత్యక్షమవుతున్నట్లయితే మీ MP3 ప్లేయర్‌పై పై చిత్రంలోని విధంగా lock అనే స్లైడర్‌బార్ ఉన్నట్లయితే దాన్ని ముందు unlock చెయ్యాలి. కొన్ని MP3 ప్లేయర్లలో ఇలా ప్రత్యేకంగా స్లైడర్ లేకుండా మెనూ బటన్‌నే కొద్దిసేపు ప్రెస్ చేసి పట్టుకుంటే మెమరీకార్డ్ unlock చెయ్యబడుతుంది. అలా అన్‌లాక్ అయ్యాక మీ పిసిలోని పాటలను ప్లేయర్‌లోకి కాపీ చేసుకోవచ్చు.

## డౌన్‌లోడ్ చేసుకున్న AVI ఫైళ్లు కరప్ట్ అయ్యాయా?

రాత్రింబవళ్లు కంప్యూటర్‌ని ఆన్ చేసి ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న AVI వీడియో ఫైళ్లు తీరా ప్లే చెయ్యడానికి ప్రయత్నిస్తే అన్ని ప్లేయర్లూ ఆ ఫైల్ కరప్ట్ అయిందని ప్లే చెయ్యడానికి వీలుపడదని చేతులెత్తేస్తే ఆ




బాధ చెప్పనలవి కానిది. మీరు నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న వీడియో ఫైళ్లు కూడా తరచూ ఇలాంటి సమస్యలు సృష్టిస్తున్నట్లయితే http://computerera.co.in/short/videofix/ అనే లింకు నుండి **DivFix++** అనే చిన్న టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. దీన్ని రన్ చేసిన తర్వాత కరప్ట్ అయిన AVI ఫైళ్లని దానికి ఇన్‌పుట్‌గా ఇస్తే వాటిని fix చేసి అవి సవ్యంగా ప్లే అయ్యేలా సరిచేస్తుంది. ఆయా వీడియో ఫైళ్లు సరిగా ప్లే అవకుండా అడ్డుపడుతున్న bad partsని ఆయా వీడియో ఫైళ్ల నుండి తొలగించి ఇలా సాధిస్తుంది.

## Hibernate ఆప్షన్ అకస్మాత్తుగా మిస్ అయితే..

అప్పటివరకూ మన కంప్యూటర్‌లో Shutdown మెనూలో కన్పించే Hibernate ఆప్షన్ ఒక్కోసారి అకస్మాత్తుగా మాయమవుతుంది. ముఖ్యంగా windows steadystate, .net framework వంటి కొన్ని ముఖ్యమైన మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ఇలా మాయమవడం గమనించవచ్చు. కారణం ఏదైనా మీ కంప్యూటర్లోనూ ఇలా hibernate ఆప్షన్ మాయమైనట్ల




యితే Start>Run కమాండ్ బాక్స్‌లో cmd అని టైప్‌చేసి కమాండ్ ప్రాంప్ట్ వద్దకు వెళ్లి **powercfg /hibernate on** అనే కమాండ్‌ని టైప్ చేసి ఎంటర్ కొట్టండి. ఇప్పుడు కమాండ్ ప్రాంప్ట్ క్లోజ్ చేసి విండోస్‌లోకి వచ్చి చూస్తే ఇంతకుక్రితం మిస్ అయిన hibernate ఆప్షన్ తిరిగి వస్తుంది.

## AVG8 సరిగా అప్‌డేట్ అవడం లేదా?

వైరస్‌ల నుండి రక్షణ పొందడానికి AVG 8 ప్రోగ్రామ్‌ని వాడుతున్న వారికి ఇంటర్నెట్ ద్వారా దాని వైరస్ డెఫినిషన్లని అప్‌డేట్ చేసుకునే సమయంలో General error - not enough free memory, write error, Invalid Update Control CTF File errror, a bin file is missing వంటి అనేక ఎర్రర్ మెసేజ్‌లు వచ్చే అవకాశం ఉంది. మీకు కూడా ఇదే మాదిరి ఎర్రర్లు వస్తున్న

### మెమరీని క్లీన్ చేస్తూ సిస్టమ్‌ని వేగం చేసేలా..

మన కంప్యూటర్లో ఎంత ఎక్కువ RAM ఉన్నా గంటల తరబడి కంప్యూటర్‌పై పనిచేసిన తర్వాత కంప్యూటర్ ఆన్ చేసినప్పటికన్నా సిస్టమ్ స్లో అవడాన్ని గమనించవచ్చు. అలాంటప్పుడు కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేస్తే తిరిగి నార్మల్ కండిషన్‌కి వస్తుంది. అయితే **CleanMem** అనే చిన్న టూల్ మీవద్ద ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉంటే అది ప్రతీ అరగంటకోసారి అనవసరంగా మెమరీలో తిష్ట వేసుకున్న ప్రాసెస్‌లను క్లీన్ చేసి కంప్యూటర్ ఎప్పటికప్పుడు వేగంగా ఉండేలా చూస్తుంది. ఇది అవసరం అయినప్పుడు మాత్రమే దానంతట అదే లోడ్ అవుతుంది. లింకు: http://www.pcwintech.com/node/145

### రిజిస్ట్రీ లోపాలను సరిచెయ్యడానికి TIP

Windows రిజిస్ట్రీలో వృథా ఎంట్రీలను, cross references ఉండడం వల్ల సిస్టమ్ స్లో అవడంతో పాటు ఒక్కోసారి పలు ఎర్రర్ మెసేజ్‌లు చూపించబడుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌కి అతి కీలకమైన రిజిస్ట్రీ విషయంలో తలెత్తే లోపాలను సరిచెయ్యడానికి తద్వారా సిస్టమ్ పనితీరుని మెరుగుపరచడానికి **Vit Registry Fix** అనే టూల్ లభిస్తోంది. లింకు: http://computerera.co.in/short/vitregistry/

ఫొటో ఎడిటింగ్ నిమిత్తం ఫొటోషాప్‌కి ప్రత్యామ్నాయంగా Ulead Photo Impact వంటి అనేక టూల్స్ అందుబాటులో ఉన్నాయి.

ట్లయితే ముందు మీ కంప్యూటర్లో folder options ద్వారా show hidden files and folders అనే ఆప్షన్‌ని ఎనేబుల్ చేసి avginfoavi.ctf మరియు




avginfowin.ctf అనే రెండు ఫైళ్లని వెదికి పట్టుకుని డిలీట్ చేయండి. ఇప్పుడు AVGని అప్‌డేట్ చేస్తే ఏ సమస్యా లేకుండా అప్‌డేట్ అవుతుంది.

## వైరస్ వల్ల shutdown ఆప్షన్ మాయమైతే..

మన సిస్టమ్‌కి ఇన్‌ఫెక్ట్ అయ్యే కొన్ని ప్రమాదకరమైన వైరస్‌ల వల్ల Start మెనూలో shutdown ఆప్షన్ మాయమయ్యే అవకాశముంది. ఒకవేళ మీకూ ఈ సమస్య తలెత్తినట్లయితే రెండు పద్ధతుల ద్వారా ఈ సమస్యని అధిగమించవచ్చు. అందులో ఒకటి.. Start>Run కమాండ్‌బాక్స్‌లో gpedit.msc అని




టైప్ చేసి గ్రూప్‌పాలసీ ఎడిటర్‌ని ఓపెన్ చేయండి. ఇప్పుడు User Configuration\Administrative Templates\Start Menu and Taskbar అనే విభాగంలోకి వెళ్లి Remove and Prevent Access to the shutdown command అనే ఆప్షన్‌ని డబుల్ క్లిక్ చేసి Disabledగా సెట్ చేయండి. ఇది పనిచేయకపోతే రెండవ మార్గం Start>run బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\Explorer అనే విభాగంలోకి, అలాగే HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\Explorer అనే విభాగంలోకి వెళ్లి NoClose పేరిట ఏదైనా DWORD వేల్యూ కన్పిస్తే దాన్ని డిలీట్ చేయండి. సాల్వ్ అవుతుంది.

## రైట్ క్లిక్ New స్లోగా పనిచేస్తోందా?

Desktopపై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి New అనే సబ్ మెనూ ద్వారా కొత్త వర్డ్ ఫైళ్లని, zip వంటి ఇతర అప్లికేషన్లకు చెందిన ఫైళ్లని క్రియేట్ చెయ్యడానికి ప్రయత్నించినప్పుడు New సబ్‌మెనూ ఒక్కోసారి చాలా స్లోగా ఓపెన్ అవుతుంటుంది. దీనికి కారణం మనం సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసిన అనేక అప్లికేషన్లు new context మెనూలో ఎంట్రీలు క్రియేట్ చేసుకుని వాటిని uninstall చేసినప్పుడు మాత్రం ఆయా ఎంట్రీల రిఫరెన్స్‌లు రిజిస్ట్రీ నుండి సరిగా తొలగించబడకపోవడం! ఈ సమస్యని అధిగమించడానికి http://computerera.co.in/




short/tweakUI/ అనే లింకు నుండి TweakUI అనే సాఫ్ట్‌వేర్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ఆ ప్రోగ్రామ్‌లోని My Computer> Templates అనే విభాగంలోకి వెళ్లి Document Templates అనే జాబితాలో మీకు అవసరం లేని right click new context menu ప్రోగ్రాములను ఎంచుకుని వాటిని టిక్ చేసి డిలీట్ చేయండి. దీంతో సమస్య పరిష్కరించబడుతుంది.

## MS32DLL.dll వైరస్‌ని తొలగించడమిలా..

Hacked by Godzilla అనే వైరస్‌తోపాటు మరికొన్ని వైరస్‌లు మన సిస్టమ్‌లోకి MS32DLL.dll.vbs అనే ఫైల్‌ని, wscript.exe అనే ఫైల్‌ని కాపీ చేసి Internet Explorer బ్రౌజర్‌లో టైటిల్‌బార్ వద్ద hacked by godzilla అనే పేరుని ప్రదర్శిస్తుంది. ఈ వైరస్‌ని తొలగించడానికి ముందుగా Ctrl+Alt+Del కీలను ప్రెస్ చేసి Task Managerలోకి వెళ్లి wscript.exe అనే ప్రాసెస్‌ని ముందుగా క్లోజ్ చేయండి. ఆ తర్వాత My Computerలో Tools>Folder Options ద్వారా show hidden files and folders అనే ఆప్షన్‌ని టిక్ చేసి, OK ప్రెస్ చేసి Search బాక్స్ ద్వారా MS32DLL.dll.vbs అనే ఫైల్‌ని వెదికి పట్టుకుని డిలీట్ చేయండి. ఇప్పుడు చివరిగా ఆ ఫైల్‌కి సంబంధించిన రిజిస్ట్రీ ఎంట్రీలు తొలగించాలి. అదెలాగంటే Start>Run కమాండ్‌బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\Run అనే ప్రదేశంలో MS32.DLL.dllకి సంబంధించిన కీ ఏదైనా కన్పిస్తే దాన్ని డిలీట్ చేయండి. అలాగే HKEY_CURRENT_USER\Software\Microsoft\Internet Explorer\Main అనే విభాగంలోకి వెళ్లి WindowTitle అనే ఎంట్రీని తొలగించండి. ఇప్పుడు చివరిగా కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేస్తే ఆ వైరస్ పూర్తిగా తొలగించబడుతుంది.

## Yahoo Messengerలో మైక్ పనిచేయకపోతే

వాయిస్ ఛాటింగ్ నిమిత్తం యాహూ మెసెంజర్ ప్రోగ్రామ్‌ని ఉపయోగించేటప్పుడు mic పనిచెయ్యకపోతే మెసెంజర్ విండోలో actions>call setup ద్వారా మీ మైక్, స్పీకర్లని call setup చేయండి. అప్పటికీ ఫలితం లేకపోతే messenger>preferences>calling&audio అనే విభాగంలో మీరు వాడుతున్న మైక్రోఫోన్, స్పీకర్లని ఎంపిక చేసుకోండి.

## మీ వివరాలు మాకు తెలియజేయండి

ఓ ఉన్నత ఆశయంతో 'కంప్యూటర్ ఎరా' ప్రారంభించిన 'పిసి పవర్' ఉద్యమానికి అనునిత్యం తమ వివరాలు పంపిస్తున్న పాఠకులందరికీ ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌ని కంప్యూటర్ లిటరసీ స్టేట్‌గా తీర్చిదిద్దడంలో 'కంప్యూటర్‌ఎరా' తన వంతు త్రికరణశుద్ధిగా కృషి చేస్తోంది. రాష్ట్రంలోని కంప్యూటర్ యూజర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలు, జరుగుతున్న మోసాలు, ఐటి రంగంలో ఉన్న విద్యార్థుల భవితవ్యం తదితర పలు అంశాలపై వివిధ రంగాల్లో ఉద్యమించబోతున్నాం. మీరూ, మేము, మనమందరం కలిసి ఈ లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో మీ వంతు సహాయ సహకారాలు చాలా కీలకమైనవి. ఈ నేపథ్యంలో కంప్యూటర్ రంగంపై ఆసక్తి ఉన్న ప్రతీ వ్యక్తీ తనపేరు, చిరునామా, ఇ-మెయిల్, ఫోన్ నెంబర్లని క్రింది చిరునామాకు ఓ చిన్న పోస్ట్‌కార్డ్‌పై రాసి పంపించండి. మరింత మెరుగ్గా మీకు సేవలు అందించడానికి, ఎప్పటికప్పుడు పాఠకులతో అభిప్రాయాలు పంచుకోవడానికి మీరు పంపించే వివరాలు సహాయపడతాయి. అలాగే నెట్‌పై http://computerera.co.in/forum అనే ఫోరమ్‌లోనూ రిజిస్టర్ చేసుకుని అక్కడ పాఠకుల వివరాలు అనే విభాగంలో మీ వివరాలు ఇవ్వండి. అడ్రస్: PC Power, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad.

IVT Bluesoleil 6 వెర్షన్‌తో పిసి నుండి బ్లూటూత్ డివైజ్‌కి నేరుగా IE, firefox వంటి బ్రౌజర్ల ద్వారా ఫొటోలు ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు.

పరిజ్ఞానం

# BIOS పదాలు చెప్పే కథలు BYTE

**Roman:** వాలుగా కాకుండా upright ఉండే అక్షరాలను రోమన్ అక్షరాలుగా పరిగణిస్తారు. కంప్యూటర్లో ఉపయోగించే పలు రకాల ఫాంట్లు ఈ కోవకు చెందినవై ఉంటాయి. Times new roman వంటివి ఇలాంటివే.

**ROM Basic: Read-Only Memory Beginner's All-purpose Symbo lic Instruction Code** అనే పదానికి సంక్షిప్త రూపమిది. కంప్యూటర్ యూజర్ కంప్యూటర్‌ని ఆన్ చేసిన వెంటనే ప్రోగ్రామింగ్ దానంతట అదే ప్రారంభమయ్యేలా ROMలో స్టోర్ చెయ్యబడి ఉండే ఇంటర్‌ప్రెటర్ ఇది. క్రితం తరం పిసిల్లో ఎక్కువగా ఈ సదుపాయం ఉండేది.

**ROM BIOS: Read-Only Memory Basic Input/Output System** అనే పదానికి సంక్షిప్తరూపమిది. ROMలో భద్రపరచబడి ఉండే BIOS కోడ్‌ని ఈ పేరుతో కూడా పిలుస్తుంటారు.

**ROM Card: Read-Only Memory Card** అనే పదానికి సంక్షిప్తరూపమిది. ఏవైనా ప్రోగ్రాములు, గేమ్‌లు, ఇతర సమాచారం ROMలోకి ఎక్కించబడి ఒక కార్డ్ ఆకారంలో విడుదల చెయ్యబడే కార్డ్‌లని ఇలా పిలుస్తుంటారు. ఉదా.కు.. మనం టివి వీడియో గేమ్‌లలో ఇన్‌సర్ట్ చెయ్యడానికి ఉపయోగించే గేమ్ క్యాసెట్లు వంటివి ఈ కోవకే చెందుతాయి. గేమ్ ప్రోగ్రామ్‌ని ఆయా కార్డ్‌లలో ROMపై రాసిపెడతారు. అవసరాన్ని, ఉపయోగాన్ని బట్టి ఈ ROM కార్డ్‌లు క్రెడిట్ కార్డ్ సైజ్ నుండి ఎంత సైజ్‌లో అయినా ఉండవచ్చు.

**ROM emulator:** Read-only Memory emulator అనే పదానికి సంక్షిప్త రూపమిది. ఒక కంప్యూటర్లోని ROM చిప్‌లకు బదులుగా RAMని ఆ పిసికి కనెక్ట్ చేసే ప్రత్యేకమైన సర్క్యూట్‌ని ఇలా పిలుస్తారు. మరో కంప్యూటర్ ఆ RAMలోకి సమాచారాన్ని రైట్ చేస్తుంటుంది. ఆ మొదటి కంప్యూటర్ ఆ సమాచారం ROM మెమరీలో ఉంటే ఎలా ఉంటుందో అదే మాదిరిగా ఆ సమాచారాన్ని యాక్సెస్ చేస్తుంటుంది. సహజంగా ROM చిప్‌లలో పొందుపరచబడి ఉండే సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములలోని లోపాలను debug చెయ్యడానికి ఈ పద్ధతిని అనుసరిస్తుంటారు. ఎలాంటి ఖర్చూ లేకుండా పని అయిపోతుంది.

**Root:** ఒక క్రమపద్ధతిలో అమర్చబడిన సమాచార నిర్మాణంలో ప్రారంభ స్థానంలో ఉన్న సమాచారాన్ని root అంటారు.

**Root Account:** Unix, Linux వంటి ఆపరేటింగ్ సిస్టమ్‌లలో కంప్యూటర్ పై పూర్తిస్థాయి నియంత్రణ కలిగిన అకౌంట్లని ఈ పేరుతో పిలుస్తుంటారు. సహజంగా సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్లు సిస్టమ్ మెయింటెనెన్స్ నిమిత్తం ఈ రూట్ అకౌంట్లని నిర్వహిస్తూ ఉంటుంటారు.

**Root Directory:** ఒక డైరెక్టరీ ఉండి అందులో మరికొన్ని సబ్‌డైరెక్టరీలు, ఆయా సబ్‌డైరెక్టరీల్లో మరికొన్ని డైరెక్టరీలు.. ఇలా సమాచారం అంతర్గతంగా విస్తరించబడి ఉన్నప్పుడు మొట్టమొదటి డైరెక్టరీని రూట్ డైరెక్టరీ అని పిలుస్తారు. DOS ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఈ పదాన్ని ఎక్కువగా వాడుతుంటారు. డాస్‌లో మనం ఏ డైరెక్టరీలో ఉన్నా నేరుగా అక్కడి నుండి రూట్ డైరెక్టరీలోకి వెళ్లాలంటే కమాండ్ ప్రాంప్ట్ వద్ద \ అనే కీని ప్రెస్ చేస్తే సరిపోతుంది.

**Rootname:** కంప్యూటర్లో మనం ఉపయోగించే ప్రతీ ఫైల్‌కీ first name, extension అనే రెండు భాగాలుంటాయని తెలిసిందే కదా! First name అనేది ఆ ఫైల్ యొక్క పేరు కాగా extension పేరు ఆధారంగా ఆ ఫైల్ ఏ కోవకు చెందినదో గుర్తించగలుగుతుంటాం. ఈ నేపథ్యంలో ఏదైనా ఫైల్ యొక్క first nameనే rootname అని కూడా వ్యవహరిస్తుంటారు. ఇప్పుడు అందరూ దీన్ని సింపుల్‌గా ఫైల్‌నేమ్ అని సరిపెట్టేస్తున్నారనుకోండి.

For more knowledge and to share your knowledge visit..
**http://computerera.co.in/forum**
http://computerera.co.in/chat

**Root Server:** ఇంటర్నెట్ డొమైన్ నేమ్ సిస్టమ్ నిర్మాణంలో com, org, uk వంటి టాప్ లెవల్ ఇంటర్నెట్ డొమైన్లకు సంబంధించిన సమాచారాన్ని కలిగిన DNS serversని గుర్తించగలిగే కంప్యూటర్‌ని 'రూట్ సర్వర్' అని వ్యవహరిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 13 రూట్ సర్వర్ల వరకూ ఉన్నాయి. ఇవి United Kingdom, US, Sweden, Japan వంటి దేశాల్లో వ్యవస్థాపితమై ఉన్నాయి. వివిధ సైట్ల యాక్సెసింగ్‌లో వీటి పాత్ర అతి కీలకమైనది.

**ROT13 encryption:** సమాచారాన్ని ఎన్‌క్రిప్ట్ చెయ్యడానికి వాడుకలో ఉన్న అతి సులభమైన ఎన్‌క్రిప్షన్ పద్ధతి ఇది. ఈ పద్ధతిలో ఒక అక్షరాన్ని ఇంగ్లీషు అక్షరమాలలో ఆ అక్షరం తర్వాత వచ్చే 13వ అక్షరంతో రీప్లేస్ చెయ్యడం ద్వారా డేటాని ఎన్‌క్రిప్ట్ చేస్తుంటారు. ఉదా.కు.. ఈ పద్ధతిలో A అనే అక్షరాన్ని ఎన్‌క్రిప్ట్ చెయ్యాలంటే Aకి 13 అక్షరాల తర్వాత వచ్చే N అనే అక్షరంతో అది మార్చబడుతుంది. ఆ సమాచారాన్ని డీక్రిప్ట్ చేసేటప్పుడు ఇదే పద్ధతిలో డీకోడ్ చెయ్యబడి సమాచారం రీడ్ చెయ్యబడుతుంది.

## ఫోరం, ఛాట్‌లలో వీరి సేవలు విలువైనవి

కంప్యూటర్ ఎరా ఇటీవల http://computerera.co.in/chat అనే ఛాట్‌రూమ్‌ని, http://computerera.co.in/forum అనే ఫోరమ్‌నీ ప్రారంభించింది. వాస్తవానికి ఓ ఏడాది కాలంగా computerera.tk అనే అడ్రస్‌లో ఫోరం ఉన్నా అది ఉచిత హోస్టింగ్ కావడం వల్ల స్వంత డొమైన్‌కి ఇటీవలే మారిపోయాం. ఈ నేపథ్యంలో ఒకరికొకరు సాంకేతిక విషయాలను వివృత్తి చేసుకోవడానికి, సాంకేతిక సహాయాన్ని పొందడానికి ఉద్దేశించబడిన ఛాట్ రూమ్‌లోనూ, కొత్త ఫోరమ్‌లోనూ చాలామంది సభ్యులు తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. ప్రసాద్, జ్యోతి, జీవి, గిరిచంద్, మహేష్‌రెడ్డి (శ్రీశైలం), ఎస్.వి. స్వామి, ప్రసాద్ (కువైట్), మధు చిత్తూరు, నరేష్, జాకబ్, రాధిక, మానం వంటి అనేకమంది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా కష్టపడుతున్నారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీరైన అందరూ ఇందులో పాల్గొనగలరు.

## Way2sms నుండి ఉచిత మెయిల్ అలర్ట్‌లు

ఇంటర్నెట్‌లో ఉచితంగా SMSలు పంపించుకోవడానికి అనేక సర్వీసులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నప్పటికీ Send బటన్ కొట్టిన క్షణాల్లో మెసేజ్ అవతలి వారికి వెళ్లేటంత సమర్థంగా పనిచేస్తున్న సర్వీస్‌గా way2sms.com పాపులర్ అయింది. ఇదిలా ఉండగా ఈ సైట్ ఇటీవల మరో కొత్త ఉచిత సర్వీస్‌ని ప్రారంభించింది. Yahoo, Gmail వంటి మీ ఇమెయిల్ inboxకి వచ్చే మెయిల్ మెసేజ్‌ల గురించి అలర్ట్‌లను నేరుగా మీ మొబైల్‌కే SMS పంపించే ఉచిత సర్వీసుని ఈ సైట్ మొదలెట్టింది. అంటే కంప్యూటర్‌కి అందుబాటులో లేకపోయినా మీ మెయిల్స్ సమాచారం తెలుస్తుందన్నమాట.

## అప్లికేషన్ల యొక్క ప్రయారిటీని పెంచడం — TIP

మన కంప్యూటర్లో ఒకేసారి పలు రకాల అప్లికేషన్లని ఓపెన్ చేసి పనిచేస్తూ ఉంటాం. అయితే వీటిలో కొన్ని అప్లికేషన్లు అతి ముఖ్యమైనవిగానూ, మరికొన్ని అంత ప్రాధాన్యత లేనివిగానూ ఉంటూ ఉంటాయి. ఆయా అప్లికేషన్ల యొక్క ప్రయారిటీని Task Manager ద్వారా మార్చుకోవచ్చు. అయితే ప్రతిసారీ టాస్క్‌మేనేజర్‌కి వెళ్లి మార్చడం కష్టం అనిపిస్తున్నట్లయితే http://processpriority.wiki.sourceforge.net/ అనే లింకు నుండి Process Manager అనే చిన్న టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వాడి చూడండి. ఇకపై టాస్క్‌బార్ వద్ద నుండే ఆయా అప్లికేషన్ల ప్రయారిటీ మార్చవచ్చు.

Intel Pentium M (మొబైల్) ప్రాసెసర్లకు పోటీగా AMD సంస్థ రూపొందించిన ప్రాసెసర్ల శ్రేణినే Turion ప్రాసెసర్లంటారు.




# .net framework ఎందుకు?

ఏదైనా సాఫ్ట్‌వేర్‌ని మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చెయ్యడానికి ప్రయత్నించి నప్పుడు ఒక్కోసారి **"మీ కంప్యూటర్లో .net framework 3.5 ఇన్‌స్టాల్ చెయ్యబడి లేదు. ఈ ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ అవాలంటే ముందు దాన్ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోండి"** అంటూ ఇన్‌స్టలేషన్ మధ్యలో ఆగిపోతుంటుంది. ఇలాంటి మెసేజ్‌లు చూసిన వారికి ఎప్పుడోసారి అసలు .Net Framework అంటే ఏమిటి? దాని ఉపయోగం ఏమిటి అనే సందేహాలు వచ్చి ఉంటాయి. దీని కథాకమామీషు ఇప్పుడు తెలుసుకుందాం.

## ఫ్రేమ్‌వర్క్‌ల పుట్టుపూర్వోత్తరాలు

ఒక కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ని రూపొందించాలంటే ప్రోగ్రామర్లు ఆ సాఫ్ట్‌వేర్ యొక్క మెనూలు, డైలాగ్‌బాక్స్‌లు, ఓపెనింగ్ స్క్రీన్ వంటి program interface మొదలుకుని, ఆ ప్రోగ్రామ్‌కి సంబంధించి బ్యాక్‌గ్రౌండ్ లాజిక్, యూజర్ ఇన్‌పుట్‌గా ఇచ్చిన సమాచారాన్ని ఎలా ఎగ్జిక్యూట్ చెయ్యాలి తదితర అంశాలన్నీ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌ల ద్వారా కోడ్ రాయవలసి ఉంటుంది. ప్రతీ సాఫ్ట్‌వేర్ లోనూ file మెనూలో దాదాపు ఒకే అంశాలుంటాయి, అలాగే print ఆప్షన్ ఎంచుకున్నప్పుడు వచ్చే Print డైలాగ్‌బాక్సూ ఒకటే ఉంటుంది. ఇలా కామన్‌గా ఉండే అంశాలకు కూడా ప్రతీ సాఫ్ట్‌వేర్ కంపెనీ తమ ప్రోగ్రామింగ్ నిపుణులచే ప్రత్యేకంగా కోడ్ రాయించవలసి వచ్చేది. ఈ నేపధ్యంలో పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులను రూపొందించాలంటే తలకు మించిన భారమయ్యేది.

తర్వాతి కాలంలో అభివృద్ధిపరచబడిన ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు రెడీమేడ్ లైబ్రరీలను కలిగి ఉండేలా అందుబాటులోకి వచ్చాయి. ఈ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లను వాడి సాఫ్ట్‌వేర్లని అభివృద్ధిపరిచే ప్రోగ్రామర్లు రొటీన్‌గా చేసే మోనిటర్‌పై డేటాని డిస్‌ప్లే చేయడం, లైన్లని గీయడం.. వంటి taskలను సింపుల్‌గా ఆయా లైబ్రరీలలోని functionsని తాము రాసే ప్రోగ్రామ్‌లో అవసరం అయిన చోట వాడడం ద్వారా సులభంగా నిర్వర్తించేవారు. అంటే ఆయా రొటీన్ పనులకు ప్రత్యేకంగా మళ్లీ కోడ్ రాయవలసిన శ్రమ తగ్గిందన్న మాట. దీంతో ప్రోగ్రామర్లు కామన్‌గా అవసరం అయ్యే అన్ని taskలకు స్వంతంగా కోడ్‌ని రాసుకుని దాన్ని librariesగా సేవ్ చేసుకుని.. ఆ లైబ్రరీలను అనేక ప్రాజెక్టులకు వాడుకోవడం ఆరంభించారు. కొంతమంది ప్రోగ్రామర్లు తాము రాసిన కోడ్ లైబ్రరీలను వేరే ప్రోగ్రామర్లకూ విక్రయించేవారు. C++ వంటి higer level ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లలో ఇలా రెడీమేడ్ లైబ్రరీల ఆధారంగా కంప్యూటర్ యొక్క input devicesని హ్యాండిల్ చేయడం, క్లిష్టమైన interfaceలను డిజైన్ చేయడం వంటి పనులు సులభంగా చేయబడేవి. ఎప్పుడైతే Windows ఆపరేటింగ్ సిస్టమ్ వాడకం బాగా పెరిగిందో, దాంతో మైక్రోసాఫ్ట్ Microsoft Foundation Classes (MFC) పేరిట రెడీమేడ్ లైబ్రరీలను విడుదల చేసింది. ఈ MFCల ఆధారంగా C++ ప్రోగ్రామర్లు విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచెయ్యగలిగేలా సాఫ్ట్‌వేర్లని చాలా సులభంగా డిజైన్ చెయ్యడానికి వీలుకలిగింది. ముఖ్యంగా ప్రోగ్రామింగ్ కోడ్‌ని రాసేటప్పుడు సందర్భానుసారం అవసరం అయిన functionని call చెయ్యడం ద్వారా అనేక interface elementsని ప్రోగ్రామ్‌లో సులభంగా పొందుపరచగలిగేవారు. ఈ MFC Framework కొన్ని సంవత్సరాల పాటు బాగా వాడబడింది.

## .Net Framework ఆవిర్భావం

MFC రాకముందు వాడుకలో ఉన్న లైబ్రరీలు, MFC ఫ్రేమ్‌వర్క్‌లో కొన్ని లోపాల వల్ల అనేక సమస్యలు సృష్టించేవి. దాంతో ప్రోగ్రామర్లు కొంతవరకూ వాటిని ద్వేషించడం కూడా ప్రారంభించారు. ఈ దశలో Sun Microsystems సంస్థ Javaని విడుదల చేసింది. ప్రోగ్రామింగ్ వర్గాల నుండి దానికి విశేష స్పందన లభించింది. అది అనేక సమస్యలను పరిష్కరించడమే దీనికి కారణం. Javaతో లభించిన ప్రధానమైన ప్రయోజనం 'పోర్టబులిటీ'. ఏ సిస్టమ్‌లో అయినా Java ఆధారిత ప్రోగ్రాములు సులభంగా రన్ అవుతాయి. దీంతో అకస్మాత్తుగా Java ప్రోగ్రామర్లకు భారీగా గిరాకీ పెరిగింది. Java Framework పరిమాణం భారీగా ఉండడం వల్ల దాదాపు అన్ని రకాల రొటీన్ taskలకు ప్రోగ్రామర్లు మళ్లీ మళ్లీ కోడ్ రాయవలసిన అవసరం లేకుండా సులభంగా సాఫ్ట్‌వేర్లని డెవలప్ చెయ్యడం సాధ్యపడుతుంది. Java Frameworkకి అంత భారీ స్థాయిలో స్పందన లభించడంతో తన ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు మైక్రోసాఫ్ట్ సంస్థ .Net Framework రూపకల్పనకు శ్రీకారం చుట్టి విడుదల చేసింది. పలు రెడీమేడ్ ప్రోగ్రామింగ్ ఫంక్షన్ల సముదాయమే .Net framework. ప్రోగ్రామర్లు తాము డెవలప్ చేసే అన్ని సాఫ్ట్‌వేర్లలోనూ పొందుపరచదలుచుకున్న కీలకమైన functions ఈ ఫ్రేమ్‌వర్క్‌లో రెడీమేడ్‌గా లభిస్తుంటాయి. .Net Frameworkని ఉపయోగించి కేవలం విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై రన్ అయ్యే సాఫ్ట్‌వేర్లని అభివృద్ధి చెయ్యడమే కాకుండా (WinForms ద్వారా), .Net Frameworkలో భాగమైన ASP.Net సహాయంతో వెబ్‌సైట్లని, వెబ్ అప్లికేషన్లని డెవలప్ చెయ్యడానికి కూడా వీలుపడుతుంది.

## ఎప్పటికప్పుడు సరికొత్త ఫంక్షన్లు

.Net Framework పరిమాణంలో చాలా పెద్దది. ఎప్పటికప్పుడు అందులో సరికొత్త functions పొందుపరుస్తూ దాని పరిధిని మైక్రోసాఫ్ట్ సంస్థ విస్తరిస్తూ పోతోంది. C++ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లో లైబ్రరీ సెట్‌లు ఎలాగుంటాయో అదే విధంగా .Net Frameworkని గ్రూప్‌లుగా విభజిస్తారు. ఈ గ్రూప్‌లనే Namespaces అని వ్యవహరిస్తుంటారు. ఒకే కోవకు చెందిన functions, classes అన్నీ ఒకే namespaceలో పొందుపరచబడి ఉంటాయి. మనం ఏదైనా ప్రోగ్రామ్‌ని డెవలప్ చేసేటప్పుడు మన ప్రాజెక్ట్‌లో ఒక namespaceని ఉపయోగిస్తున్నామంటే ఆ namespaceలో అంతర్గతంగా ఉండే అన్ని ఫంక్షన్లు, క్లాస్‌లను యధేచ్ఛగా మన సాఫ్ట్‌వేర్‌లో వాడుకోవచ్చు. ఇకపోతే .Net Framework ఒక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌కి పరిమితమైనది కాదు. C#, VB.Net వంటి అనేక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు .Net Framworkని సపోర్ట్ చెయ్యడంతో పాటు అందులోని functionsని తమ ప్రోగ్రామింగ్ కోడ్‌లో call చెయ్యగలుగుతాయి. Non-windows ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు ఈ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించడం ఇంకా మొదలెట్టలేదు. ఇప్పటివరకూ Microsoft Windows ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేసే సాఫ్ట్‌వేర్ల రూపకల్పన విషయంలోనే .Net Framework ఉపయోగపడుతూ వచ్చింది. ఇతర ఆపరేటింగ్ సిస్టమ్‌ల లోకి ఈ ఫ్రేమ్‌వర్క్‌ని port చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇకపోతే .Net Framework ఆధారంగా ASP.Net, ASP.Net, C#, VB.Netలను ఉపయోగించి ఆకర్షణీయమైన వెబ్ అప్లికేషన్లని రూపొందించవచ్చు. ఉదా.కు.. Orkut సోషల్ కమ్యూనిటీ సైట్ ఈ విధంగా రూపొందించబడిందే. ఇదన్నమాట సంగతి. అందుకే .Net ఆధారంగా డెవలప్ చెయ్యబడిన సాఫ్ట్‌వేర్లని మన సిస్టమ్‌లో వాడాలంటే ఆ ఫ్రేమ్‌వర్క్ యొక్క తాజా వెర్షన్‌ని మన కంప్యూటర్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలి.

**Vistaలో ఏదైనా పాత వెర్షన్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు కంపాటబుల్ అవకపోవచ్చు అని మెసేజ్ వస్తే ఇన్‌స్టలేషన్ ఆపేయండి.**

Edited, Printed, Published&Owned by Badla Lavanya, Bandla Publicatons, H.No.2-2-1133/7/1, New Nallakunta, Hyderabad-44 and Printed at Kala Jyothi Process Ltd., Near Saptagiri Theatre, RTC 'X' Roads, Hyderabad-20.

విజేత కాంపిటీషన్స్

# మీ కెరీర్
# సూపర్ సక్సెస్‌కి విజేత
# Spoken English
## Series




Rs.99




Rs.99




Rs.59




Rs.59




Rs.49




Rs.69




Rs.99




Rs.69




Rs.69




Rs.79




Rs.79




Rs.89




Rs.99

పోస్టులో పొందగోరేవారు పుస్తకం రేటుతో అదనంగా రూ.15 ఎం.ఓ చేయండి.

Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta, Hyderabad-44.

Ph: 27673494,
Cell: 9963293399

Computer Era - Monthly No. R&D/RNP/HSE-793(2006-2008) RNI NO: AP Tel/2001/7726

